
ఆంధ్రపత్రిక

ANDHRA PATRIKA
ILLUSTRATED WEEKLY

Regd No. M4479

సచిత్ర వార పత్రిక



4 అణాలు

29-8-51

శ్రీమదాంధ్ర

మహాభారతము

ఉద్యోగ పర్వము

వెల ఒకరూపాయ

కాపీలకు:

ఆంధ్ర గ్రంథమాల,

నెం. 7 తంబుచెట్టివీధి, మద్రాసు 1.



ఆంధ్ర, సీడెడ్, నైజాంలలో
విజయవంతముగ
ప్రదర్శింపబడుచున్నది
VETAPALEM
(GUNTUR DT)
వినోదా వారి..
స్త్రీ సాహసము
...దర్శకత్వం...
వేదాంతం రాఘవయ్య
రచన..పర్యవేక్షణ...సముద్రాల.... సంగీతం...సుబ్బరామన్
ఛాయ...బి.యస్.రంగా... కళ...వాలి..గోడగాంకర్
పూర్ణా రిలీజ్
MATA

విషయానుక్రమణిక

29 ఆగస్టు 1951

రచయితలకు మనవి

ఆంధ్రపత్రిక సచిత్రవారపత్రికలో ప్రచురించే నిమిత్తమై వందలాది రచయితలు ప్రతినెలం వెయ్యికిపైగా వ్యాసాలు పంపుతున్నారు. దీనివల్ల ప్రచురించని వ్యాసాలు దాచిఉంచటంలోనూ, ప్రచురణకుగాను స్వీకరించిన వ్యాసాలు వెంటనే ప్రచురించటంలోనూ ఇబ్బంది కలుగుతున్నది అందరి సౌకర్యార్థమూ ఈ క్రింది నియమాలను రచయితలు పాటించవలెనని ప్రార్థించుచున్నాము.

(1) తాము పంపే వ్యాసాలు ప్రచురించని పక్షంలో తిప్పిపంపటానికీ, ప్రచురించే పక్షంలో తెలియజేయటానికీ వీలుగా స్టాంపులు జతచేర్చి పంపేది లేదా రచనల కాపీలు తమవద్ద ఉంచుకొనేది పోస్టుబిళ్లలు జతపరచని రచనలు తిప్పిపంపబడవు

(2) దయచేసి వ్యాసాలు (Essays) గాని అనువాదాలుగాని పంపవద్దు.

(3) "బొమ్మరిల్లు" శీర్షికకు పంపే రచనలపై "బొమ్మరిల్లు" అని వ్రాసేది.

—సంపాదకుడు.

ఆంధ్రపత్రిక

సంవత్సరచందా రు 12-0-0 విడిపత్రిక 4 అణాలు	ప్రతి బుధవారము ప్రకటింపబడును	సంపుటము 43 సంచిక 50 29-8-51

Founder K NAGESWARA RAO

ఖర సంవత్సర శ్రావణ బహుళ ద్వాదశి బుధవారము

వారం

ఆదివారం, ఆగస్టు 19 :

—తిరుపతిలో ఆగస్టు 15 నుంచీ ప్రాయోపవేశ దీక్ష నవలంబించిన స్వామి సీతారాంగారికి, పండిట్ నెహ్రూ వ్రాసిన లేఖ ఒకటి అందించబడింది

—జపాన్‌తో శాంతిసంధి గురించి అమెరికన్ ప్రభుత్వం కొద్ది మార్పులతో తయారుచేసిన కొత్తఒడంబడిక ముసాయిదా ప్రకటించబడింది

సోమవారం, ఆగస్టు 20 :

—మద్రాసు శాసనసభ తుదిసమావేశం ప్రారంభమయింది గవర్నరుగారు తమ ఉపన్యాసంలో మూడురకాల కొత్త పన్నులు విధించబడతాయని సూచించారు

మంగళవారం, ఆగస్టు 21 :

—కేంద్రకాంగ్రెస్ కార్యవర్గ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చిన కారణాలను పండిట్ నెహ్రూ పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ సమావేశంలో వివరించారు

—భారతదేశంలో వస్తువుల ధర లింకా పెరుగుతూనే ఉన్నాయని రిజర్వ్‌బాంక్ నివేదించింది

—పర్షియాలో ఆయిల్ రాయబారాల సందర్భంలో బ్రిటిషు ప్రతినిధి రిచర్డ్ స్టోక్స్ కొత్తసూచనలు పర్షియన్ ప్రభుత్వానికి అందచేశారు

—చీనా రష్యాలకు సమ్మతం కాని జపాన్ శాంతిసంధికి జపాన్ అంగీకరించినట్లయితే, చీనా రష్యాలపై యుద్ధప్రకటనగా పరిగణించగలరని చీనాప్రభుత్వం జపాన్ ప్రభుత్వాన్ని హెచ్చరించింది

బుధవారం, ఆగస్టు 22.

—సన్నిహిత భాషా ప్రాంతాలవారి మధ్య స్థూలంగా ఒప్పందం కుదిరిన తరవాత గాని భాషా రాష్ట్రాల నిర్మాణం గురించి పట్టుపెట్టబోరని పండిట్ నెహ్రూ పార్లమెంట్‌లో ప్రకటించారు

—కాంగ్రెస్ ఆదేశాలను ప్రధానమంత్రి అయినా సరే మీరకూడదని కాంగ్రెస్ అధ్యక్షులు టండన్‌గారు కొల్హాపూర్‌లో అన్నారు

—పర్షియాతో ఆయిల్ రాయబారులను బ్రిటిష్‌ప్రభుత్వం విరమించుకుంది

—తెన్నేటి విశ్వనాథం, కరంత్ మొదలైన 16 మంది మద్రాసు శాసనసభ్యులు శాసనసభలో యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ అనే పార్టీని స్థాపించారు

—ఇరిగేషన్ ప్రాజెక్టులవల్ల లబ్ధిపొందుతున్న భూములపైనా, ముందు లబ్ధిపొందగల భూములపైనా అభివృద్ధి సుంకాన్ని విధించే శాసనం ముసాయిదాను మద్రాసు ప్రభుత్వం ప్రచురించింది

గురువారం, ఆగస్టు 23:

—బెంగాల్-బీహార్ సరిహద్దులను మార్చడానికి ఇది సమయం కాదని రాజాజీ పార్లమెంట్‌లో ప్రకటించారు

—ఆంగ్లో-ఈజిప్షియన్ ఒడంబడిక (1936) ఇంక నిరర్థకమైనదనీ, అది రద్దు పరచబడుతుందనీ ఈజిప్ట్ ప్రధాని నహాస్ పాషా ప్రకటించాడు

—జపాన్ శాంతి సంధికోసం ఏర్పాటయిన శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశానికి బర్మా హాజరు కాదని రంగూన్‌లో ప్రకటించబడింది

—ఆంగ్లో-పర్షియన్ ఆయిల్ సమాలోచనలలో సహాయపడిన అమెరికన్ ప్రెసిడెంట్ ప్రతినిధి హారిమన్ పర్షియా నుంచి వాషింగ్టన్ తిరిగి వెళ్ళిపోతున్నట్లు ప్రకటించబడింది

—కైసాంగ్ తటస్థప్రాంతంలో అమెరికన్లు నాపాం బాంబులు వేసినందువల్ల కైసాంగ్ సమాలోచనలు ప్రస్తుతానికి విరమించుకుంటున్నట్లు కైసాంగ్‌లోని కమ్యూనిస్టు రాయబారులు ప్రకటించారు

శుక్రవారం, ఆగస్టు 24 :

—కేంద్రకాంగ్రెస్ కార్యవర్గాన్ని పునర్నిర్మాణం చెయ్యడానికి బదులు అధ్యక్షపదవికి రాజీనామా ఇవ్వగలరని కాంగ్రెస్ అధ్యక్షులు టండన్‌గారు ప్రకటించారు

—మద్రాసు రాష్ట్రంలో ఎన్నికలు జనవరి 2 మొదలు 25 వరకూ జరుగుతాయని మంత్రి గోపాలరెడ్డిగారు మద్రాసు శాసనసభలో ప్రకటించారు

—కృష్ణానదిపైన పులిచింతల ప్రాజక్టును నిర్మించడం ఇప్పుడు సాధ్యపడదని మద్రాసు ప్రభుత్వం ప్రకటించింది

—జపాన్ శాంతి సమావేశానికి (శాన్‌ఫ్రాన్సిస్కో) హాజరు కావడానికి యుగోస్లావియా నిరాకరించింది

(7-వ పేజీ చూడండి)


నెహ్రూ రాజీనామా:

★ [సీతారామ్] ★

కాంగ్రెస్ నిబంధనల సవరణ అవసరం

పండిట్ నెహ్రూ కేంద్ర కాంగ్రెస్ కార్యవర్గ సభ్యత్వానికిచ్చిన రాజీనామా సమస్య త్వరలో ఢిల్లీలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీలో చర్చకు వస్తుంది. టండన్ గారు గ్వాలియర్‌లో శుక్రవారంనాడు చేసిన ప్రకటన వల్ల ఒకటి స్పష్టపడుతున్నది. నెహ్రూ రాజీనామాను అంగీకరించడమో లేక టండన్ గారి అధ్యక్షపదవికి రాజీనామాకు సిద్ధపడమో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ నిర్ణయించవలసి వస్తుంది. ఈలోగా కొందరు కాంగ్రెస్ నాయకులు నెహ్రూ టండన్ గార్ల మధ్య రాజీ కుదర్చాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ఇవంతవరకూ ఫలించగలవో ఇప్పటికి సందేహంగానే ఉంది.

కాంగ్రెస్ కేంద్ర కార్యవర్గంనుంచి సభ్యత్వానికి రాజీనామా ఇవ్వడానికి గల కారణాలను పండిట్ నెహ్రూ గత మంగళవారంనాడు పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ సమావేశంలో వివరించారు. పండిట్ నెహ్రూ దీర్ఘోపన్యాసంలో ఏ ఒక్క కాంగ్రెస్‌వాదిపైనా నిందారోపణ లేకపోవడం గమనించదగిన విషయం. స్వాతంత్ర్య సమరకాలంలో త్యాగపరులైన కాంగ్రెస్ వాదులలో ఈనాడు ఆ [illegible] లోపించడం సహజమేనని వారన్నారు. అయితే ఈనాడు దేశంపట్ల కాంగ్రెస్ సంస్థ నిర్వర్తించవలసిన కర్తవ్యాన్ని స్పష్టంగా నిర్దేశించి ఆ కర్తవ్య నిర్వహణకు తగినబలాన్ని కాంగ్రెస్ తిరిగి పొందడానికీ, కాంగ్రెస్‌వాదులు ఆ కర్తవ్యాన్ని గుర్తించి నిస్వార్థంగా సేవ చెయ్యగలగడానికీ కాంగ్రెస్‌నాయకుల సేవా నిరతిపట్లనూ కాంగ్రెస్‌సంస్థ సమర్థతపట్లనూ ప్రజలలో విశ్వాసం పురిగొల్పడానికీ కాంగ్రెస్‌లో ఐక్యతను సాధించడం అవసరమని నెహ్రూ అభిప్రాయం. కాంగ్రెస్‌లో ఐక్యతను సాధించడానికి అహమ్మదాబాదు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశం ఒక తీర్మానం చేసినప్పటికీ, ఆచరణలో కాంగ్రెస్ నాయకులు తద్విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారనీ అందువల్లనే తామీనాడు కేంద్రకార్యవర్గంనుంచి రాజీనామా నివ్వవలసివచ్చిందనీ నెహ్రూ వివరించారు. అహమ్మదాబాదు తీర్మానానికి విరుద్ధంగా సంచరిస్తున్నారనే దోషాన్ని ప్రస్తుత నాయకవర్గంపైన నెహ్రూ ఆరోపిస్తున్నారు. అయితే నేటి కార్యవర్గ సభ్యులలో ఫలానివారుండాలని కాని ఫలానివారుండకూడదని కాని వ్యక్తులపట్ల నెహ్రూ ఆక్షేపణ తెలపడంలేదు. వాస్తవంగా ఉన్న అభిప్రాయభేదాలనూ వైషమ్యాలనూ కప్పిపుచ్చుకోడం వల్ల లాభంలేదనీ కాంగ్రెస్ సంస్థలో ఐక్యతా సాధనావసరాన్ని



పండిట్ నెహ్రూ

గుర్తించి అందరూ చిత్తశుద్ధితో ఆ ఐక్యత కోసం కృషిచెయ్యాలనీ ఆ దృష్టితోనే కాంగ్రెస్ కేంద్రవర్గాన్ని పునర్నిర్మించాలనీ నెహ్రూ కోరుతున్నారు. కాంగ్రెస్‌లో ఐక్యతకోసం అహమ్మదాబాదులో చెయ్యబడిన తీర్మానం కాని, దేశీయ సమస్యల పరిష్కారంకోసమై నాసిక్ మహాసభ సమావేశం తీర్మానాలు కాని సక్రమంగా అమలు జరగడంలేదన్నారు. నానాటికీ అనుకున్న కార్యాలు నెరవేరలేకపోవడం నిస్సహాయత పరాజయ భావం అనుభవమౌతున్నాయని నెహ్రూ చెప్పారు.

పండిట్ నెహ్రూ రాజీనామావల్లనూ, ప్రసంగంవల్లనూ రెండు ముఖ్యప్రశ్నలుత్పన్నమైనాయి.

1 కేంద్రకాంగ్రెస్ కార్యవర్గాన్ని పునర్నిర్మాణం చెయ్యాలని పండిట్ నెహ్రూ కోరడం ఉచితమా? ఇప్పుడు నెహ్రూ కోరుతున్నదానికి కాంగ్రెస్ అధ్యక్షులు టండన్ శిరసావహించినా లేక కాంగ్రెస్ అధ్యక్షపదవికి టండన్ రాజీనామా నిచ్చి నెహ్రూ స్వీకరించినా అది నెహ్రూ నియంతృత్వానికి దారితీస్తుందా?

2 కేంద్ర కాంగ్రెస్ కార్యవర్గాన్ని పునర్నిర్మించినంత మాత్రాన్ని నెహ్రూ కోరుతున్నట్లు ఐక్యత సాధ్యమౌతుందా? కాంగ్రెస్ సంస్థ బలపడుతుందా, లేక బలహీనపడుతుందా? ఐక్యతసాధించడానికి కాంగ్రెసును బలపరచడానికీ కాంగ్రెస్ నిబంధనలను సవరణచేసి కాంగ్రెస్ ప్రభుత్వాలకీ కాంగ్రెస్ సంఘాలకీ మధ్య వ్యవహార బాంధవ్యాలలో మార్పు తేవాలా?

మొదటిప్రశ్న పరంగా కాంగ్రెస్ అధ్యక్షులు టండన్ గారూ మధ్యప్రదేశ్ మంత్రి డి. పి. మిశ్రాగారూ నెహ్రూ వైఖరిని విమర్శించారు. కార్యవర్గాన్ని నిర్మించే అధికారం అధ్యక్షునిదేననీ కార్యవర్గాన్ని ఇప్పుడే పునర్నిర్మిస్తూ నెహ్రూ కోరికను శిరసావహించే బదులు తను అధ్యక్షపదవికే రాజీనామా నివ్వగలరనీ టండన్ గారు ప్రకటించారు. నెహ్రూ నియంతకాగోరుతున్నారనీ ఇప్పుడు నెహ్రూ నియంతృత్వ సంభవించే ఎడల కాంగ్రెస్ సంస్థయొక్క ప్రజాస్వామ్య వ్యవస్థ భగ్నమైపోగలదనీ భారతదేశంలో ప్రజాస్వామ్యం అంతమొందుతుందనీ, మిశ్రాగారు విమర్శించారు.

ఏ ఐ సి సి

ప్రస్తుత కాంగ్రెస్ నిబంధనల ప్రకారం కార్యవర్గాన్ని నిర్మించే అధికారం పూర్తిగా అధ్యక్షునిదే అయినప్పటికీ అధ్యక్షుని ఎన్నిక అనంతరం సర్వవర్గాలకూ సమ్మతమైన కార్యవర్గం, ఎన్నికలసంఘాల నిర్మాణంకోసం టండన్, నెహ్రూ వర్గాలమధ్య చాల రోజులు రాయబారాలు సమాలోచనలు జరిగినమాట అందరికీ తెలిసినదే. ఈ రాయబారాలకు అధ్యక్షులు మొదట సమ్మతించడంలో కాంగ్రెస్ సంస్థలో ఐక్యత సాధించాలనే అవసరం గుర్తించబడింది. కాని అది సాధ్యపడనందువల్ల అధ్యక్షులు తమ హక్కు ననుసరించి స్వయంగా కార్యవర్గాన్ని నిర్మించుకున్నారు. ఐక్యత సాధించటం ఇప్పటికీ

అవసరమని అన్ని వర్గాలవారూ గుర్తిస్తున్నట్లయితే, ప్రస్తుతానికి అధ్యక్షునిమాట్కా మాటను ఆ ఎత్తకుండా కార్యవర్గాన్ని పునర్నిర్మాణం చెయ్యడం అవసరమేనని ఒప్పుకోవలసి ఉంటుంది. అలా కాక కాంగ్రెస్ నిబంధనలకు విరుద్ధంగా నెహ్రూ కోరికను మన్నిస్తే కాంగ్రెస్ అధ్యక్ష పదవి పరపతి సన్నగిల్లి, కాంగ్రెస్ సంస్థ బలహీనపడుతుందని ఊహించినట్లయితే, నెహ్రూ రాజీనామాను అంగీకరించి, టండన్ గారు స్వయంగా కార్యవర్గ వ్యవహారాల్ని నెరవుకోడం ఉచితమే అవుతుంది. టండన్ గారు ఈ సమస్యని ఆలిండియా కాంగ్రెస్ కమిటీ నిర్ణయానికి వదిలిపెడుతున్నారు.

ఐక్యతకోసం అధ్యక్షుని హక్కులను ప్రస్తుతానికి నిర్లక్ష్యపరచడమా లేక కాంగ్రెస్ సంస్థ నియమాల దృష్ట్యా నెహ్రూ, టండన్ గార్లలో ఎవరినో ఒకరిని రాజీనామా చెయ్యనివ్వడమా అనే విషయాన్ని ఢిల్లీ సమావేశం నిర్ణయించవలసి ఉంటుంది.

నియంతృత్వమా?

టండన్ గారు కార్యవర్గపునర్నిర్మాణానికి అంగీకరించబోరనీ అవసరమైతే అధ్యక్ష పదవికి రాజీనామా ఇస్తాననీ అన్నారు. ఇదివరలోనే కాంగ్రెస్ అధ్యక్షపదవిని కూడా నెహ్రూగారిని స్వీకరించాలని తాము సూచించినట్లు టండన్ గారు ప్రకటించారు. నెహ్రూ కాంగ్రెస్ అధ్యక్ష పదవినికూడా స్వీకరించినట్లయితే నియంతృత్వం ఏర్పడుతుందనీ, దీనితో భారత దేశంలో ప్రజాస్వామ్యం అంతరిస్తుందనీ మధ్యప్రదేశ్ మంత్రి డి పి మిశ్రా గారు విమర్శించారు. కాని పార్టీ "నియంతృత్వానికీ," దేశపరిపాలనలో నియంతృత్వానికీ చాలా వ్యత్యాసముందని గమనించాలి. కాంగ్రెస్ సంస్థ నెహ్రూ సర్వాధీనమైనంత మాత్రాన్ని దేశంలో నియంతృత్వం ఏర్పడదు. ప్రజా ప్రాతినిధ్య పరిపాలనావ్యవస్థలో రాజకీయపక్షా లెప్పుడూ బలీయమైన కేంద్రవర్గాల ఒద్దిలో ఉండాలనేది సర్వజనామోదమైన సూత్రం. అలా కానిపక్షంలో ఆ పార్టీలు ప్రకటించే ఎన్నికల నివేదికలను, పరిపాలనా విధానాలను దీక్షతో అమలు జరుపగలవనే విశ్వాసం వోటర్లయిన ప్రజలకు కలగదు. బ్రిటన్‌లో లేబర్ పార్టీ, కన్సర్వేటివ్ పార్టీల కేంద్ర వర్గాలకే పార్టీలపై సర్వాధికారాలూ ఉంటాయి. ఈ పద్ధతికి రష్యాలో కమ్యూనిస్టు పార్టీ పద్ధతికీ చాలా వ్యత్యాసం ఉంది. రష్యాలో కమ్యూనిస్టు పార్టీ ఇతర రాజకీయ పార్టీలను నిర్మూలించివేసింది. జర్మనీలో హిట్లర్ ప్రభుత్వమూ, ఇటలీలో ముసోలినీప్రభుత్వమూ ఇతర రాజకీయపక్షాలను దౌర్జన్యంతో అణిచివేశాయి. కాని భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ కాని నెహ్రూ కాని ఇతర రాజకీయ పక్షాలను అణిచివెయ్యాలని కాని నిర్మూలించాలని కాని ప్రయత్నించడం లేదు. నెహ్రూ కాంగ్రెస్ పార్టీకి "నియంత" అయితే, దానికి పరిపాలనలో నియంతృత్వానికీ పోలికైనా ఉండదు. పార్టీలో అంతఃకలహాలు వచ్చినా, లేక విభిన్న విధానాలనుగురించి వివాదాలు సంభవించినా పార్టీ నిర్వహించవలసిన పరిపాలనా వ్యవహారాలు స్తంభించిపోతాయి. అందువల్ల పరిపాలనా విధానాల విషయంలో కాని, పార్టీ నిర్మాణవిషయంలో కాని ఏకోన్ముఖమైన కృషి జరగాలి. ఇట్టి ఏకోన్ముఖ కార్యవిధానాన్ని నియంతృత్వం అనరు, పార్టీ సక్రమశిక్షణ విధానమంటారు.



శ్రీ పురుషోత్తమదాస్ టండన్

నిబంధనల సవరణ

అయితే నేడు నెహ్రూ ప్రధానిగా ఉన్నందువల్ల వారిలో విశ్వాసం ఉంచి పార్టీ అధ్యక్ష పదవిని కూడా కట్టబెట్టడం క్షేమంకాదు. నెహ్రూ తరవాత మరొకరు రావలసినప్పుడు నేటి అధికారాలతో కాంగ్రెస్ అధ్యక్ష పదవి, పరిపాలనా నాయకత్వమూ ఒక్కరి అధీనం కావడం పార్టీకి మంచిదికాదు. ఇటు ఆలిండియా కాంగ్రెస్‌కమిటీకి అటు పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీకి బాధ్యత వహించవలసినది ఒక్కరే అయినప్పటికీ, పరిపాలనా వ్యవహారాలను నిర్వహించవలసినవారే కాంగ్రెస్ సంఘాలనూ నిర్వహించాలంటే సాగదు. పార్లమెంటరీ పార్టీలకూ ప్రజలకూ మధ్య అనుబంధ మేర్పరచడం పార్టీ కమిటీల కర్తవ్యమని రాజకీయశాస్త్రజ్ఞులు నిర్వచించారు. ఈ అనుబంధ మేర్పరచవలసినది కాంగ్రెస్‌లో ఆలిండియా కాంగ్రెస్ కమిటీ. ఈ కమిటీ నిర్మాణాది వ్యవహారాల బాధ్యత పరిపాలక నాయకునిపై ఉండడంవల్ల పైన నిర్వచించబడిన కర్తవ్యం తృప్తిగా కొనసాగదు.

అందువల్ల ఈనాడు నెహ్రూకి కాంగ్రెస్ అధ్యక్ష పదవిని కూడా ఒప్పగించినంత మాత్రాన్ని, ఈ సమస్య పరిష్కారం కాదు. ఈనాడు నెహ్రూ రాజీనామా కాని, నెహ్రూ, టండన్ గార్ల మధ్య తగాదా కాని రాక పోయినప్పటికీ, పార్టీ నిర్మాణంలో ఈ సమస్యని ఎలాగైనా ఎప్పుడో ఒకప్పుడు పరిష్కరించక తప్పదు.

అంటే కాంగ్రెస్‌వారు ఒక సత్యాన్ని ఇప్పుడు గుర్తించక తప్పదు. పూర్వంవలె జాతీయోద్యమాలను, ఆర్థిక సామాజిక సంస్కరణోద్యమాలను, నడిపినట్లు ఇకనుంచి పార్టీ కార్యక్రమాలను నడపడానికి వీలుండదు. గాంధీజీ నిర్మాణకార్యక్రమం సర్వజనులూ అనుష్ఠించవలసిన కర్తవ్యాన్ని నిర్దేశిస్తున్నదే కాని, ప్రభుత్వ కార్యకలాపాలను పార్టీ ప్రణాళికలను నిర్వచించడం లేదు. గాంధీజీ నిర్మాణకార్యక్రమాన్ని కొనసాగించడం కాంగ్రెస్ ప్రథమ కర్తవ్యమైతే, ఆ కర్తవ్యాన్ని పార్టీ పార్లమెంటరీ కార్యకలాపాలనుంచి విడదియ్యాలి. ఏది ఏమైనప్పటికీ ఈనాడు ఆలిండియా కాంగ్రెస్ కమిటీ, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీలు రాజకీయపార్టీలుగానే వ్యవహరిస్తున్నాయనే సత్యాన్ని గుర్తించాలి. అలా గుర్తించినప్పుడు కాంగ్రెస్ నిబంధనల్ని సవరణచెయ్యక తప్పదు. ఆలిండియా కాంగ్రెస్‌కమిటీ కార్యాలను నిర్వహించడానికి కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నుకోడానికి బదులు ఇకనుంచి కార్యవర్గాన్ని ఎన్నుకోవలసి ఉంటుంది. అంటే ఆలిండియా కాంగ్రెస్ కమిటీలోని అన్ని వర్గాలవారికీ కార్యవర్గంలో ప్రాతినిధ్యం లభిస్తుంది. కార్యవర్గం ఒక చైర్మన్ అధ్యక్షతకింద కాంగ్రెస్ కమిటీల కార్యకలాపాలను పర్యవేక్షించి, స్థూలంగా కాంగ్రెస్ పార్టీ కర్తవ్యాలను నిర్దేశిస్తుంది.

ఈ రీతిగా కాంగ్రెస్ నిబంధనలను సవరణ చెయ్యవలసిన అవసరాన్నే నేటి

నైతే దేశవిభజన జరగడం అసంభవమని గ్రహించిన ముస్లింలీగ్ వారు, స్వాతంత్ర్యం ఇప్పుడు రాకపోయినా ఫరవాలేదన్నట్లు భీష్మించుకుని కూచున్నారు అందువల్ల దేశవిభజనకి ఒప్పుకుని అప్పుడు స్వాతంత్ర్య దానం స్వీకరించవలసి వచ్చింది

అదేవిధంగా ఇప్పుడు రాష్ట్రవిభజన అక్కర్లేదని తమిళనాయకులు గొంతెమ్మ కోరికలు కోరినా, కావలసిన ఆంధ్రులు ఆ తమిళులతో ఒప్పందం తెచ్చుకోవాలంటే అర్థం ఏమిటి ? వారి గొంతెమ్మ కోరికలకు తలొగ్గి, వారిచ్చే భిక్షకు చోపి లొగ్గమని ఆంధ్రులకు నెహ్రూ ఆదేశమిస్తున్నారన్న మాట ఆ భిక్షేమనకు చాలునని చెప్తూ, పైగా తమిళులు కోరేదంతా న్యాయమేనని గోపాలరెడ్డి కళా ప్రభృతులు ఆంధ్రదేశానికి వచ్చి చెప్ప మూశారు ఆంధ్రులకు కావల సింది తమిళుల భిక్షా కాగు, కేంద్రప్రభుత్వం వారి దానమూ కాదు సర్వప్రజాస్వామ్య సూత్రాలకూ అనుగుణమైనదీ, ప్రజా స్వామ్యానికి ప్రాతిపదికైనదీ మాతృ భాషలో పరిపాలనా హక్కు ఆంధ్రులకు ఉన్నదని గుర్తించాలి

సరిహద్దు నిర్ణయ సంఘాన్ని నియమిస్తే సన్నిహిత భాషా ప్రాంతాలవారి మధ్య అంగీకారం కుదరకేదనే కారణంపైన భాషారాష్ట్ర నిర్మాణాన్ని శాశ్వతంగా వాయిదా వెయ్యవచ్చునని నెహ్రూ అన్నారు కాని ఇది అక్రమం సన్నిహిత భాషా ప్రాంతాలవారి మధ్య ఒప్పందం కుదిరితే, సరిహద్దు నిర్ణాయక సంఘం అవస రమే లేదు ఆస్తి పంపకాల లెక్కల్ని కోమటి గుమాస్తాలు తేల్చగలరు భాషా రాష్ట్రనిర్మాణం అవసరమా అనవసరమా అనే ప్రశ్నకు సరైన సమాధానాన్ని కేంద్ర నాయకులు ఇవ్వడంలేదు ఈ సమస్యకు సంబంధించినంతవరకూ అవును, కాదు అని తప్ప వేరే సమాధానం ఉండడానికి తావులేదు కాని మన ప్రభుత్వాలతో ఇవన్నీ చిత్రంగా పరిణమిస్తాయి రాజాజీ ఇవాళ అవునంటే కాదని అర్థ మేమో, రేపు ఇవాళే అవునన్నారు కాని అది రేపటికి కాదని అర్థం తెచ్చుకుంటుం దేమో అని అనుమానించవలసి వస్తోంది

రెండుమార్లు ఎన్నికల నివేదికలలో భాషారాష్ట్రాలను నిర్మిస్తారని వాగ్దాన మిచ్చి ఎగవేసినవారు మూడోసారి ఎన్ని కలముందు ఏది చెప్పినా నమ్మడానికి వీలు లేదు

కాంగ్రెస్ కార్యవర్గం భాషా రాష్ట్రాల్ని గురించి తీర్మానం చేసిందంటే వారి చిత్తశుద్ధిని ఏ ఆంధ్రుడూ, అసలు ఏ భారతీయుడూ విశ్వసించడం లేదు కాంగ్రెస్ పరపతి ఈ స్థితికి వచ్చిందంటే దీనికి కారకులు ఆ నాయకులే (అయితే మిగతా పార్టీల వారి వాగ్దానాల్ని కూడా నమ్మడానికి వీలు లేకుండా ఉంది వీరి చిత్తశుద్ధిని నమ్మినా, వీరికి రాష్ట్రం సాధించిపెట్టే సమర్థత ఉంటుందని నమ్మలేం)

స్వామీజీ నిరాహార దీక్ష

ఈ పరిస్థితిలో ఆంధ్రరాష్ట్ర సాధన కోసం తపించి తపించి చివరికి నిరాహారదీక్ష పూనిన స్వామి సీతారాం గారినీ, వారి అను చరులనూ దీక్ష విరమించవలసిందని కోరే నైతిక హేతువు నెహ్రూ గారికి కాని మరే నాయకునికి గాని లేదు నిరాహార దీక్షను విరమించమని కోరేవారు, ముందుగా ఆంధ్ర రాష్ట్ర నిర్మాణానికి సమ్మతించాలి సమ్మ తింపచేసే బాధ్యత పార్లమెంటులోనూ మద్రాసు శాసనసభలోనూ ఆంధ్రదేశ ప్రతి నిధులపైన ఉంది ఈ బాధ్యత నెరవేర్చని వారెవరూ దీక్షాపరులను విరమించాలని కోరడం అవినీతి

అయితే నిరాహారదీక్షవల్ల ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించాలనుకుంటే స్వామిజీ భ్రమ పడుతున్నారు కర్తవ్యాన్ని విస్మరించిన శాసనసభ్యులకూ, శాసన సభ్యుల్ని నమ్మి మోసపోయిన ఆంధ్రప్రజా నీకానికీ ఎన్నికలముందు వారివారి కర్తవ్యా లను జ్ఞప్తికి తెచ్చిన స్వామీజీ తమ నిరా హార దీక్ష ఉద్దేశ్యం కొంతైనా నెరవేరిం దని తృప్తిపడి ఇంతటితో చాలించడం మేలు అయితే నిరాహారదీక్షను విరమించే విషయం కేవలం వారి అంతరాత్మకు సంబం ధించినది కాబట్టి, ఆ నిర్ణయాన్ని వారికే విడిచిపెట్టడంమంచిది పెద్దపెద్ద నాయకుల వద్ద నుంచి ఉత్తరాలు పంపితే అది నిరర్థకం ★

డైరి

(3-వ పేజీ తరువాయి)

—పండిట్ నెహ్రూ లేఖపై వ్యాఖ్యాని స్తూ, అక్టోబరు 2 వ తేదీకైనా ఆంధ్ర రాష్ట్రాన్ని నిర్మించగలరనే వాగ్దానం వచ్చేవరకూ ప్రాయోపవేశ దీక్షను విర మించజాలరని స్వామిసీతారాం గుంటూరులో చెప్పారు

—పులిచింతల ప్రాజెక్టును పంచవర్ష ప్రణాళికలో చేర్చవలసిందని మద్రాసు ప్రభుత్వం కోరింది

శనివారం, ఆగష్టు 25 :

—మద్రాసు ప్రభుత్వం కోరుతున్న ప్రకారం అదనంగా బియ్యం పంపడాని భారత ప్రభుత్వం అంగీకరించిందని డిప్యూటీమంత్రి తిరుమలరావుగారు పార్ల మెంట్‌లో ప్రకటించారు

—పత్తి, వేరుసెనగ, పొగాకు మొద లైన వ్యాపారపు పంటల ఆదాయాలపై ప్రత్యేక సుంకాలను విధించే శాసనముసా యిదాలను మద్రాసు ప్రభుత్వం ప్రకటిం చింది

—రు 150 పైగా శిస్తు కట్టుతున్న భాగ్యవంతులకు అదనపు శిస్తును విధించే ప్రతిపాదనను మద్రాసు కాంగ్రెస్ లెజి స్లేచర్ పార్టీ విరమించుకుంది

—శాశ్వతంగా టారిఫ్ కమిషన్‌ను నియమించే శాసనాన్ని పార్లమెంట్ ఆమో దించింది

—జపాన్ శాంతిసమావేశంలో (శాన్ ఫ్రాన్సిస్కో) భారతదేశం పాల్గొనదని ఢిల్లీలో ప్రకటించబడింది

—కైసాంగ్ తటస్థప్రాంతంలో బాంబు లను వెయ్యలేదని జనరల్ రిడ్జ్‌వే ప్రక టించారు ★

గ్రంథస్వీకారము.

హోమియో ఆర్గనన్

రచయిత నోరి నారాయణమూర్తి, వకీలు, నర్సాపురం (కావలసినవారు రచ యిత చిరునామాకు వ్రాయాలి) వెల 4-0-0

ముకుందరావు (నవల) :

రచయిత కాత జనార్దనరావు, వెల 1-8-0, వలయువారు రచయిత పేర 'గుంట పల్లి' వయా తుని, తూ గో జిల్లా అని వ్రాయాలి

కూలీ (నాటకం) :

రచయిత కాత రాధాకృష్ణమూర్తి (జనార్దనరావు), వెల 1-0-0

తారుమారు

శ్రీ మధురాంతకం రాజారాం

1

రాత్రి పదిగంటలకు నెల్లూరు చేరుకొన్న వాల్తేరుప్యాసింజర్‌లోనుంచి దిగాడు గణపతి. అతడింతకు ముందెప్పుడూ నెల్లూరు వచ్చినవాడు కాదు. ఇప్పుడుకూడా అతడు నెల్లూరికి రావలసిన ప్రమేయం లేదు. అతనిలోని 'దేశయాత్రా విజిగీష' అప్పుడప్పుడు ఈలా అతణ్ణి కొత్తకొత్త చోట్లకు లాక్కొనిపోతూవుంటుంది.

స్టేషన్‌నుంచి ఒక ఫర్లాంగు వెళ్లిన తరువాత గణపతికి భోంచేయాలనిపించింది. వెంటనే దగ్గర్లో ఉన్న ఒక హోటల్లోకి దూరి, చేతిలో ఉన్న తన సూట్‌కేసును ఒక మూల పెట్టి ఒక గదిలోకి వెళ్లి భోంచేశాడు. గుడ్డిదీపపు వెల్తురులో కునికిపాట్లు పడుతున్న మేనేజరుకు బిల్లు డబ్బు చెల్లించి అతడు సూట్‌కేసు నెత్తుకొని వీధిలోకివచ్చి నడవడం ప్రారంభించాడు.

రోడ్డు కిరువైపులా వున్న మేడల్ని చూస్తూ ముగ్ధుడై నడుస్తున్న గణపతికి రాను రాను సూట్‌కేసు బరువుగా కనపడ సాగింది. రెండుమూడు పంచగుడ్డలు, ఒకటి రెండు షర్టులు తప్ప ఆ సూట్‌కేసులో మరేమీ లేదని గణపతికి నిశ్చితంగా తెలుసు. అయితే ఇంతవరకూ తేలికగా వుండిన సూట్‌కేసు ఇంత బరువుగా తోస్తున్నదెందుచేత? గణపతి ఒక దీపం వెల్తురులో తన సూట్‌కేసును తెరచి చూచాడు. ఆశ్చర్యం! దాన్లో పంచలూ లేవు షర్టులూ లేవు. వివిధ పరిమాణాలు గలిగిన నల్లరాళ్లు మాత్రం నిండుగా పేర్చబడివున్నాయి. గణపతికి ఏం చేయడానికీ తోచలేదు. పోలీసులకు రిపోర్టు చేద్దామనుకొన్నాడు. కానీ పోలీసువాళ్లతో లేనిపోని చిక్కులు తటస్థించుతాయని ఆ ప్రయత్నం విరమించుకొన్నాడు. ఆ నడివీధిలో రాళ్లతో నిండివున్న సూట్‌కేసును తెరచిపెట్టుకొని వుండడం ఎవరైనా చూస్తే తప్పక అనుమానిస్తారన్న భయంతో గణపతి దాన్ని అలానే మూసి భుజంమీద పెట్టుకొని నడవసాగేడు.

కొంతసేపటికి గణపతికి వున్న సూట్‌కేసు సమస్యతోబాటు లేని ఇంకొక సమస్యకూడా దాపురించింది. ఎక్కడ పండుకొని నిద్రపోవడం? జరుగుతున్నది చలికాలం కాబట్టి గణపతికి ఈసమస్య అతిభీషణంగా కన్పడ సాగింది.

ఒక మూడంతస్తుల మేడలో దీపాలు వెలుగుతున్నాయి. మేడ కెదురుగా వీధిలో ఒక కారు నిలబడివుంది. గణపతి విమాత్రం ముందూవెనకా ఆలోచించకుండా కారులోదూరి సూట్‌కేసును సీట్‌పైన వేసి, తాను వెనుక సీటుక్రింద దూరి చలికి వెచ్చగా ఉండడంచేత హాయిగా నిద్రపోసాగాడు.

(ఎంతటి తెలివిహీనుడైనా పరాయివాళ్ల కారులో దూరి ఈవిధంగా నిద్రపోతాడా? ఇదంతా రచయితయొక్క అభూత కల్పన అని పాఠకులు ఎదురు తిరగవచ్చు. కానీ గణపతి పల్లెటూరివాడు. నిద్రవచ్చింది గాబట్టి అతను తనకు సౌకర్యంగా తోచిన చోట పండుకొని నిద్రపోయాడు. ఇది ఒక అపరాధంగా అతడు పరిగణించడు.)

2

గణపతి ఉలిక్కిపడి లేచాడు. కారు తీరవేగంగా పరుగెగుతున్నది. ముందుసీటులో ఎవరో ఇద్దరు మాట్లాడుకొంటున్నారు. ఆ యిద్దరిలో ఒకడు పాతికేళ్ల యువకుడు. వాడంటున్నాడు 'మంజులా, మనం గూడూరు దగ్గర దగ్గర వచ్చేశాం గదూ.'

ఎక్కడి నెల్లూరు, ఎక్కడి గూడూరు!

సీటుక్రింద ఉక్కిరి బిక్కిరి అవుతున్న గణపతి ఆపుకోలేక ఒక దగ్గు దగ్గేశాడు. వెంటనే కారు నిలచిపోయింది.

'ఎవరు నీవు?' అని గద్దించాడు యువకుడు. గణపతి 'నేను చిత్తూరు జిల్లావాణ్ణండీ! రాత్రే నెల్లూరికి వచ్చాను. వెచ్చగా వుండడంవల్ల కారులో నిద్రపోయాను. కారు నిలపండి. దిగి వెళ్లిపోతాను' అన్నాడు.

'సూట్‌కేసును తెచ్చి దర్జాలుగ సీట్‌పైన వేశావే. అప్పుడుగూడా నీకు మెలకువ రాలేదా మృగమా' అని ఆ యువతి ఘంగారు పడడం ప్రారంభించింది.

'నిజం చెప్పు. నువ్వు పరదేశివా? లేక పోలీసువాడివా?' అని గద్దించాడు యువకుడు.

'అయ్యో! నాకేం తెలియదండి. రాత్రి పదిగంటలకు ముందు నాకు నెల్లూరే తెలియదండి' అని గణపతి సవిచారంగా విన్నవించుకొన్నాడు.

'అయితే, మేమింతవరకూ మాట్లాడిన మాటలు నువ్వు విన్నావుగదూ?' అన్నది యువతి. 'లేదమ్మా. నాకిప్పుడే మెలకువ వచ్చింది' అన్నాడు గణపతి.

అందుమీదట యువకుడన్నాడు 'ఏమో నువ్వు అమాయకుడుగా కన్పడుతున్నావు. నీకొకవేళ మావిషయం తెలిసినా పరవాలేదు. ఇదో నా ప్రక్కన వున్న ఈ

అమ్మాయి ఈకారు నిలచియుండిన యింటి యజమాని కుమార్తె ఈమె నన్ను ప్రేమించింది'

హఠాత్తుగా గణపతి అడ్డువచ్చి 'అయితే మీరీమెను లేవదీసుకు పోతున్నారన్నమాట' అని నోరు నొక్కుకున్నాడు

'అవునవును నువ్వు దిగు అదిగో గూడూరు రైల్వేస్టేషన్ అక్కడికి వెళ్ళి ఏదైనా రైలు వుందేమో కనుక్కొని నెల్లూరు వెళ్లు' అని యువకుడు కారు నిలిపేశాడు.

గణపతి కారులో అక్కడక్కడా తడిమి సూట్ కేసు పెట్టుకొని క్రిందికి దిగాడు అతని మనసు అనేక ఆందోళనలతో నిండివుండడంవల్ల తన సూట్ కేసు మరలా తేలికయిందని గాని, అసలా సూట్ కేసు తనదో, మరెవరిదోనని గాని కనిపెట్టలేక పోయాడు.

3

రాత్రి మూడుగంటలకు గణపతి మరలా నెల్లూరుస్టేషన్‌లో దిగాడు. ముందటి సారి వలే ఈసారి అతనికి నెల్లూరిలో గమ్యస్థానం లేకపోలేదు. అతడు నేరుగా మూడంతస్తుల మేడదగ్గరకు వెళ్ళి తలుపుతట్టాడు. అరవైఏండ్ల పెద్దమనిషి తలుపు తెరుస్తూ 'ఏమండీ! వారు దొరికారా? వారు దొరకారా?' అని ఆతురతతో ప్రశ్నించాడు.

'వాళ్లీసరికి నూరుమైళ్లు వెళ్లిపోయివుంటారండీ' అన్నాడు గణపతి.

'మీ కెట్లా తెలుసు? వాళ్లని మీరు చూచారా? చూచివుంటే తక్షణం ఎందుకు అరెస్టు చెయ్యకూడదు?' అని ప్రశ్నల్ని కురిపింపసాగాడు యింటి యజమాని.


గణపతి తనకుగల లౌకికజ్ఞానాన్నంతా ఉపయోగించి 'అబ్బే! మీరు చాలా తొందరపడుతున్నారండి. మీ కుమార్తె ఏమీ వయసురాంది గాదు. ఎంత చీకటైనా ఆమెకు ఇరవై ఏండ్లుంటాయని గుర్తించాను. కాబట్టి' అని యింకా ఏమో చెప్పబోతున్నాడు. ఇంతలో ఇంటిఖామందు ఆగ్రహోదగ్రుడైపోయి 'ఏమయ్యా! నీకు పిచ్చిగిచ్చేమయినా పట్టిందా? 'మీ కుమార్తె, మీకుమార్తె!' అంటున్నావు నాకు కుమార్తెలే లేరు? అన్నాడు. గణపతి నిశ్చేష్టుడై 'అయితే, నేను యింటిని మరచిపోయివుంటాను!' అని వెనుతిరిగాడు. ఇంటి ఖామందు గణపతి చేయి పట్టుకొని 'అసలు విషయమేమిటయ్యా?' అని అడిగాడు. గణపతి కారులో ఎక్కి పండుకొన్నప్పటి నుంచీ జరిగిందంతా ఏకరువుపెట్టాడు. అంతా విన్న ఇంటి యజమాని రొమ్ము బాదుకుంటూ 'అవివేకశేఖరయ్యా! నాకు టోపీ వేసినట్లే నీకూ వేశారు వాళ్లు నీవు చెప్పిన కథంతా శుద్ధ అబద్ధం సాయంత్రం ఏడు గంటలకు ముందు వాళ్ళెవరో నేనెరుగను జబర్దస్తీగా కారులో వచ్చారు ఏవో లేనిపోని సంబంధాలు చెప్పి యువకుడు నాతో దగ్గరి బంధుత్వం ఏర్పరుచుకొన్నాడు ఇవతల వీడు నాతో బాతాఖానీ చేస్తుండగా, అవతల వానితోగూడా వచ్చిన పిల్ల లోపలికి వెళ్లి నా నగల పెట్టెను తస్కరించింది కాదు కాదు పెట్టె అలా వుండగానే లోపలవున్న నగలు మాత్రం మాయమైనాయి తరువాత పదకొండు గంటలకు వాళ్లు వెళ్లిపోయారు నావలే నువ్వూ ఒక బుద్ధిహీనుడివి అయ్యో! వల్లోపడిన పిటల్ని వదిలేశావే' అంటూ దుఃఖింపసాగేడు

గణపతి ఆ పెద్దమనిషిని ఓదార్చ చూచాడు. 'అంతా తెలిసిన మీబోటివాళ్ళే ఈలా చింతిస్తే నేనేం చెప్పగలనండీ. ఈ ప్రపంచమంతా మోసంతోనే నిండిపోయివుంది నా విషయమే చూడండి ఇదే ఫ్లూర్లో అయిదు నిమిషాల్లో భోంచేసి వచ్చేసరికి నా పెట్టెలో గుడ్డలకు బదులు రాళ్లు నిండివున్నాయి మీరే చూడండి' అంటూ గణపతి తెరచుకోకుండా మారాము చేస్తున్నా విడువకుండా తన బలవంతంమీద సూట్ కేసును తెరిచాడు అద్భుతం! ఆ సూట్ కేసులో రాళ్లు లేవు! అమూల్యములైన ఆభరణాలు నిండివున్నాయి!

'ఇవే నా నగలు! ఇవే నా నగలు!' అని ఇంటి యజమాని ఆనంద సంభ్రమాల్తో కేకలు వేయసాగాడు

4

ఇదే సమయానికి నాయుడుపేటకు దాదాపు మూడుమైళ్లదూరంలో వస్తున్న కారులో 'అయ్యయ్యో! మోసం! ఈ పెట్టెలో నగలు లేవండి! వట్టి నల్లరాళ్లు మాత్రమున్నాయి' అనే చావుకేకలు వెలువడ్డాయి. ★



అమ్మాయి ఈ కారు నిలచియుండిన యింటి యజమాని కుమార్తె ఈమె నన్ను ప్రేమించింది

హఠాత్తుగా గణపతి అడ్డువచ్చి 'అయితే మీరీమెను లేవదీసుకు పోతున్నారన్న మాట' అని నోరు నొక్కుకున్నాడు

'ఆ వునవును నువ్వు దిగు అదిగో గూడూరు రైల్వేస్టేషన్ అక్కడికి వెళ్లి ఏదైనా రైలు వుందేమో కనుక్కొని నెల్లూరు వెళ్లు' అని యువకుడు కారు నిలిపేశాడు

గణపతి కారులో అక్కడక్కడా తడిమి సూట్ కేసు నెత్తుకొని క్రిందికి దిగాడు అతని మనసు అనేక ఆందోళనలతో నిండివుండడంవల్ల తన సూట్ కేసు మరలా తేలికయిందని గాని అసలా సూట్ కేసు తనదో మరెవరిదోనని గాని కనిపెట్టలేక పోయాడు

3

రాత్రి వగాదుగంటలకు గణపతి మరలా నెల్లూరు స్టేషన్లో దిగాడు ముందటి సారి వలే ఈసారి అతనికి నెల్లూరిలో గమ్యస్థానం లేకపోలేదు అతడు నేరుగా మూడంతస్తుల మేడదగ్గరకు వెళ్లి తలుపుతట్టాగు అరవైఏండ్ల పెదమనిషి తలుపు తెరుస్తూ 'ఏమండీ! వారు దొరికారా? వారు దొరికారా?' అని ఆతురతతో ప్రశ్నించాడు

'వాళ్లీసరికి నూరుమైళ్లు వెళ్లిపోయివుంటారండీ' అన్నాడు గణపతి

'మీకెట్లా తెలుసు? వాళ్లని మీరు చూచారా? చూచివుంటే తక్షణ ఎందుకు అరెస్టు చెయ్యకూడదు?' అని ప్రశ్నల్ని సంధింపసాగాడు యింటి యజమాని

గణపతి తనకుగల లౌకికజ్ఞానాన్నంతా ఉపయోగించి 'అబ్బే! మీరు చాలా తొందరపడుతున్నారండి మీ కుమార్తె ఏమీ వయసురాంది గాదు ఎంత చీకటైనా ఆమెకు ఇరవై ఏండ్లుంటాయని గుర్తించాను కాబట్టి' అని యింకా ఏమో చెప్పబోతున్నాడు ఇంతలో ఇంటిఖామందు ఆగ్రహోదగ్రుడైపోయి 'ఏమయ్యా! నీకు పిచ్చిగిచ్చేమయినా పట్టిందా? 'మీ కుమార్తె మీకుమార్తె!' అంటున్నావు నాకు కుమార్తెలేరు?' అన్నాడు గణపతి నిశ్చేష్టుడై 'అయితే, నేను యింటిని మరచిపోయివుంటాను!' అని వెనుతిరిగాడు ఇంటి ఖామందు గణపతి చేయి పట్టుకొని 'అసలు విషయమేమిటయ్యా?' అని అడిగాడు గణపతి కారులో ఎక్కి పండుకొన్నప్పటి నుంచీ జరిగిందంతా ఏకరువుపెట్టాడు అంతా విన్న ఇంటి యజమాని రొమ్ము బాదుకుంటూ 'ఆవెధవ తెలివయ్యా! నాకు టోపీవేసినట్లే నీకూ వేశారు వాళ్లు నీకు చెప్పిన కథంతా శుద్ధ అబద్ధం సాయంత్రం ఏడు గంటలకు ముందు వాళ్ళెవరో నేనెరుగను జబర్దస్తీగా కారులో వచ్చారు ఏవో లేనిపోని సంబంధాలు చెప్పి యువకుడు నాతో దగ్గిరి బంధుత్వం ఏర్పరుచుకొన్నాడు ఇవతల వీడు నాతో బాతాఖానీ చెస్తుండగా అవతల వానితోగూడా వచ్చిన ఎల్ల లోపలికి వెళ్లి నా నగల పెట్టెను తస్కరించింది కాదు కాదు పెట్టె అలా వుండగానే లోపలవున్న నగలు మాత్రం మాయమైనాయి తరువాత పదకొండు గంటలకు వాళ్లు వెళ్లిపోయారు నావలే నువ్వూ ఒక బుద్ధిహీనుడివి అయ్యో! వళ్లోపడిన ఎటల్ని వదిలేశావే' అంటూ దుఃఖింపసాగేడు

గణపతి ఆ పెదమనిషిని ఓదార్చ చూచాడు 'అంతా తెలిసిన మీబోటివాళ్ళే ఈలా చింతిస్తే నేనేం చెప్పగలనండీ ఈ ప్రపంచమంతా మోసంతోనే నిండిపోయివుంది నా విషయమే చూడండి ఇదే ఫూర్లో అయిదు నిమిషాల్లో భోంచేసి వచ్చేసరికి నా పెట్టెలో గుడ్డలకు బదులు రాళ్లు నిండివున్నాయి మీరే చూడండి' అంటూ గణపతి తెరచుకోకుండా మారాము చేస్తున్నా విడువకుండా తన బలవంతంమీద సూట్ కేసును తెరిచాడు అద్భుతం! ఆ సూట్ కేసులో రాళ్లు లేవు! అమూల్యములైన ఆభరణాలు నిండివున్నాయి!

'ఇవే నా నగలు! ఇవే నా నగలు!' అని ఇంటి యజమాని ఆనంద సంభ్రమాల్తో కేకలు వేయసాగాడు

4

ఇదే సమయానికి నాయుడుపేటకు దాదాపు వందమైళ్లదూరంలో వస్తున్న కారులో 'అయ్యయ్యో! మోసం! ఈ పెట్టెలో నగలు లేవండీ! వట్టి నల్లరాళ్లు మాత్రమున్నాయి' అనే చావుకేకలు వెలువడ్డాయి ★



అన్నదమ్ములు

శ్రీ మానూరు రామకృష్ణారావు

(గతసంచిక తరువాయి)

3

వారము రోజుల తర్వాత కమల తన యింటికి వెళ్లిపోయింది క్రమక్రమంగా గోపి మునుపటిలాగా నవ్వుతూ ఆడుకుంటూ వుండసాగాడు తాను పరుడు, ఏకాకి అనే భావనలోని తీవ్రతకూడ చాలమట్టుకు తగ్గిపోయింది కమలయెడల కూడ వెనకటి వలెనే ప్రేమాభిమానాలతో వుండసాగాడు కాని ఒక విషయంమాత్రం కమల మనస్సును ఖేదపరచసాగింది అది గోపి-మధుల మధ్య ఏర్పడిన భేదాభిప్రాయాలు. గోపికి మధుయెడల లోలోపల ద్వేషభావము రోజు రోజుకు దృఢముగా యెక్కువ కాజొచ్చింది తాతగారింట్లో నుంచి తిరిగివచ్చినప్పటినుండి యీ మార్పు అతనిలో స్పష్టముగా గోచరమౌతోంది దానికి కారణము యేమై వుంటుందో కమల సరిగా గ్రహించలేకపోయింది అంతకు క్రితం యెంతో అన్యోన్యంగా వుంటూ వుండిన అన్నదమ్ములు యిప్పుడు ఒకరికొకరు దూరము కాసాగారు గోపి మధును ఒక గడ్డిపోచక్రింద లెక్కకట్టి అతనితో యెప్పుడూ యేదో వంకమీద పోట్లాడుతూ వుండేవాడు మధు చాల సరళస్వభావము కలవాడుఅవటమువల్ల యేమీ చెయ్యక ఎక్కువగా కమలను అంటిపెట్టుకొనివుండేవాడు ఆమె అతనిపక్షం వహించి గోపిని మందలిస్తుండేది అందుచేత గోపికి మధుమీది ద్వేషము నిప్పులో నెయ్యిపోసిన విధంగా యెక్కువ కాసాగింది

పిల్లలు పెరుగుతూవచ్చినకొలది వారి మనస్సులలోని వైషమ్యాలుకూడ తదనుగుణంగానే వృద్ధిఅవుతూవచ్చినయి రోజూ యెందుకో ఒకందుకు ఘర్షణ పడుతుండేవారు ఇది చూచి కమల చాల విచారించేది గోపికి అనేకవిధాలుగా చెప్పిచూసింది మంచి మాటలతో చెప్పింది కోపముతో దబాయించి చెప్పింది కాని అతని ప్రవర్తనలో యెలాంటి పరివర్తన కనపడలేదు అందుచేత యిక చేసేదేమీలేక నిరాశతో వూరుకున్నది

ఒకసారి అన్నదమ్ములిద్దరకు యెందుకో తగవు వచ్చింది గోపి దుడుకుగా వెళ్లి మధును పడవేసి బలముగా కొట్టాడు మధు యేమీ చెయ్యలేక యేడుస్తూ యింట్లోకి వెళ్లాడు కమల చూసి "ఏమిటి మధూ ఏమైంది ఎందుకు యేడుస్తున్నావ"ని అడిగింది

"అమ్మా-చూడు గోపి నాతో పోట్లాడి యెలా కొట్టాడో?" అని మధు ఏడుస్తూ అన్నాడు కమలకు కోపం వచ్చింది బిగ్గరగా గోపితో "ఏమిట్రా గోపి-నీవు పోనుపోను యింత తగవులమారిగా తయారవుతున్నావేం" అని అరచింది

అసలే ద్వేషాగ్నితో మండిపోతున్న గోపి యీ మాట వినగానే అన్నాడు "అవునులే నీవు ఎప్పుడూ అంతే మధునే వెనక వేసుకొని వస్తావు"

"వెనక వేసుకొని రాకపోతే యేం చెయ్యమంటావు? నీకు ఒకక్షణంకూడా వాడంటే సరిపడకవచ్చింది వాణ్ణి అలా కొట్టి చంపుతూంటే చూస్తూ వూరుకోమన్నావా?" అన్నది కమల

"నీకు వాడి తగవులమారితనం అసలు కనపడనే కనపడదు వాడేం చేసినా వాడే మంచివాడు అయినా కూడా నీకు మొదటినుంచి మధుమీదనే ఎక్కువప్రేమ నేనంటే నీకు యిష్టమే లేదు" అని గోపి బిరుసుగా జవాబు చెప్పాడు

"నీకు యెందుకు యీ పిచ్చి అభిప్రాయమో నాకేమీ అరం కావటం లేదు లేనిపోని వేషాలు వెయ్యక బుద్ధిగా వుండు" అని కోపంతో మందలించింది

"నేనేమీ తెలివితక్కువవాణ్ణి కాను నేనే కాదు ఊళ్ళో అందరూ అంటూనే వున్నారు నీకు నామీదకంటె మధుమీదనే ఎక్కువప్రేమ" అని గోపి తన యీర్ష్యను ప్రకటించాడు

"అంటే నీ అల్లరి వాళ్లకు తెలియదన్నమాట అయినా నీ వంత పిచ్చివాడవురా—నీకు యిప్పుడు యేమి చెప్తే యేమి అర్థమౌతుంది" అని కమల అతనిని సమాధానపరచ చూచింది కాని గోపికి యేమీ సమాధానము కాలేదు మధుమీద అతని మనస్సులో యీర్ష్య స్థిరంగా నాటుకొనిపోయింది 'మధు మంచివాడు కాకపోయినా అతనికి తల్లివున్నదికాబట్టి అతనికి అన్నివిధాలా సంరక్షణ వున్నది అతని దుస్స్వభావాన్ని అదే ఒక గొప్ప అండలాగా కప్పిపుచ్చుతున్నది తనకు యెవరూ లేకపోవటమువల్లనే కదా అతను మాటిమాటికి చీవాట్లు తినవలసివస్తున్నది' ఈ అభిప్రాయము కలుగగానే గోపి దుఃఖములో కుంగిపోయేవాడు

ఆ రోజు సాయంకాలము కమల వంటయింట్లో పనిలో నిమగ్నురాలై వున్నది. పిల్లలు ఆడుకొనేందుకు ఎక్కడకో బయటకువెళ్లారు పొద్దుగూక వస్తున్నది ఇంతలో బయటనుంచి యెవరో తనను బిగ్గరగా పిలుస్తున్నట్లు కమలకు కేకలు వినవచ్చినవి

"కమలమ్మగారూ - ఏమండీ మధు అమ్మగారూ—" అని గట్టిగా పిలుపు వినపడ్డది కమల త్వరగా లోనుంచి పరిగెత్తుకొనివచ్చింది ఈలోగా మళ్ళా "ఏమండోయ్ మధుఅమ్మగారూ త్వరగా రాండి - మధును చూడండి" అని యెవరో అరిచారు కమల ఒక్క అంగలో ఆదుర్దాగా బయటకువచ్చింది ఎదురుగుండా యిద్దరు పిల్లలు మధును చెరొక బుజము పట్టుకొని లోపలకు యెత్తుకుని వస్తున్నారు ఆమె యిది చూడగానే వెంటనే "అయ్యయ్యో, ఏమయింది నా మధుకు" అని పరిగెత్తుకొని వెళ్ళి మధును పట్టుకొన్నది మధు యెడమకణతకు కంటిదగ్గరగా ఒక పెద్ద రంధ్రముపడి అందులోనుంచి నెత్తురు ప్రవాహముగా కారిపోతున్నది మధు మెల్లగా మూల్గుతున్నాడు తల్లిని చూడగనే దుఃఖము ఆపుకోలేక యేడ్చాడు కమల వాణ్ణి ఓదారుస్తూ కన్నీరు తుడుస్తూ అడిగింది

"ఎలా తగిలింది మధూ నీకు యింత దెబ్బ?"

"గోపి రాయితీసుకొని కొట్టాడు" అని ఒక కుర్రవాడు భయపడుతూ చెప్పాడు

"నిజమే నమ్మా - గోపి కొట్టాడు" అని మధు ఏడుస్తూనే చెప్పాడు ఆ పిల్లలు కమలతో అసలు విషయమంతా చెప్పారు.

"పిల్లలందరము కొలను ఒడ్డుకు ఆడుకొనేందుకు వెళ్ళాము అక్కడ ఒక పెద్ద మామిడిచెట్టు వున్నది ఆ చెట్టు చిటారు

కాస్తున్న ఒక మంచి మామిడికాయల గుత్తి వేళ్ళాడుతోంది చెట్టు ఎక్కకుండా క్రింద నుంచే రాళ్లతో కొట్టి ఆ కాయలు రాల్చాలని మాలో మేము పందాలు వేసుకొన్నాము ఇద్దరు ముగ్గురు కొట్టి ఓడిన తర్వాత మధుకూడా కొట్టాడు అతని గురి సరిగా పోయి కాయలకు తగిలింది కాని అవి రాలలేదు మాలో ఎవరు ఓడినా మిగతా వాళ్లందరము చప్పట్లు కొట్టూ గేలి చేస్తూ బిగ్గరగా అరచేవాళ్ళము సరే అందరితోపాటు గోపివంతు కూడా వచ్చింది రెండుమాట్లు కొట్టినా అతని గురి తప్పిపోయింది అందరితోపాటు మధు కూడా నవ్వుతూ "గోపికి లేవిడీ - రెండుమాట్లూఓడిపోయాడు" అనిఅరిచాడు

గోపికి బాగా రోషంవచ్చింది ఆఖరి ఛాన్సు అని చెప్పి యింకొకమారు గురి చూసి కొటాడు అదికూడా తప్పిపోయింది దానితో పిల్లలు బిగ్గరగా "లేవిడీ" అంటూ అరిచారు మధుకూడా వాళ్లతోపాటే చప్పట్లు కొట్టూ అరిచాడు ఇక గోపికి అవమానంతో కోపం అణుచుకోలేకపోయాడు "ఇది చూడు - నీమాత్రం గురి తప్పుతుందో" అంటూ ఉక్రోషంతో ఒక రాయి విసురుగా మధువైపు గురిచూసి కొట్టాడు కొద్దిలోతప్పింది కాని కన్ను పోవాల్సిన దెబ్బ కణతకు తగిలి మధు పడిపోయ్యాడు గోపి ఎక్కడికో పరిగెత్తిపోయాడు మేమిద్దరము మధును మెల్లిగా తీసుకొనివచ్చాము

విషయమంతా కమల మౌనంగా విన్నది ఆ పిల్లల్ని యింటికి పొమ్మని చెప్పి మధును డాక్టరు యింటికి తీసుకొని వెళ్లింది అప్పటికి యింకా గోపి యింటికి రాలేదు వీళ్లిద్దరు తిరిగి యింటికి వచ్చేటప్పటికి గోపి ఎప్పుడు వచ్చాడో దొంగలాగా మొహం మీద దుప్పటి కప్పుకొని గప్‌చిప్‌గా పండుకొని వున్నాడు కాని కమల అతనితో ఒక మాటకూడ మాట్లాడలేదు జరిగిన సంగతిని గురించి అసలు ప్రస్తావించనే లేదు ఆ తర్వాత మూడు రోజులవరకు అతనితో సరిగా మాట్లాడటం మానివేసింది నాలుగు కేకలువేసి పది దెబ్బలు కొట్టినవున్నా అతని కంత కష్టము కలిగేది కాదు కాని యీ మూడు రోజులు ఆమె తనయెడ పూనిన మౌనవ్రతమే అతని మనస్సును దహించివేస్తూ పెద్ద భరించరాని శిక్షలాగ తోచింది అతనికి చాల దుఃఖం కలిగింది అంతే కాదు తనమీద తనకే చాలా కోపం వచ్చింది కమలకు తనమీద కంటె మధుమీదనే ఎక్కువ ప్రేమ అని, ఆమె అతని తల్లి కాబట్టి అలా వుండటం ఆమెకు సహజమేనని గోపి ఎన్నిమార్లో అనుకున్నాడు కాని ఆమె మౌనంవల్ల అతనెందుకు యింతగా కలత చెందుతున్నాడో అతనికే అగమ్యగోచరంగా ఉంది తనతప్పు తాను ఎప్పుడో తెలుసుకొని పశ్చాత్తాపపడ్డాడుకూడా అయినా అతనికి అన్నపానాదులు రుచించటము లేదు రాత్రిళ్లు అనేక ఆలోచనలతో నిద్రకూడా రావటంలేదు ఇంతవరకు కమల అతన్ని పల్లెత్తి ఒక మాట కూడ అనక యీ విషయాన్ని పూర్తిగా మరచిపోయినదానిలాగ వ్యవహరిస్తూ వచ్చింది నాలుగో రోజున గోపి మెల్లిగా పిల్లిలాగా తల్లిదగ్గరకు వెళ్ళి తనతప్పు ఒప్పుకొని యికముందు యెన్నడూ మధు వంటిమీద చెయ్యివెయ్యనని వాగ్దానం చేశాడు కాని ఆమెకు అంతటితో తృప్తి కలుగలేదు అన్నదమ్ములిద్దరూ వారిలో వారికముందు ఎప్పుడూ పోట్లాడుకొనకుండా వెనుకటిలాగా కలసి మెలసి అపేక్షగా వుంటామని వారిద్దరిదగ్గరనుంచి కూడా వాగ్దానము తీసుకొన్నది

అతర్వాత అన్నదమ్ములిద్దరూ యెన్నడూ పోట్లాడుకొనలేదు గోపి మధుతో మునుపటికంటె యెక్కువ కలసిమెలసి అభిమానముతో మెలగసాగాడు కాని కమలకు గోపి నడవడిక సహజముగా తోచలేదు కేవలము తనను తృప్తిపరచేందుకే అతను ఆ విధంగా వుంటున్నాడని, మధుయందు తనకు లోలోన ద్వేషము రవంతమాత్రమూ తగ్గలేదని, అది ఎప్పుడో నకప్పుడు ఏదో వకరూపములో పైకి పొంగితీరుతుందని, అతనికి మధుమీదిద్వేషము యెన్నటికీ పూర్తిగా సమసిపోయేదికాదని కమలకు బాగా తెలిసిపోయింది

క్రమక్రమంగా గోపిలో చాల మార్పులు కనపడసాగినయి ఎప్పుడు గడుసుగా చురుకుగా అల్లరిచేసేవాడు పోనుపోను మితభాషి అయ్యాడు పదిమంది మిత్రులతో తిరిగేవాడు యిప్పుడు సదా ఏకాంతంగా ఎక్కడో పొద్దుపుచ్చుకొని యింటికి వచ్చిందిమొదలు పుస్తకాలు ముందర వేసుకొని చదువులో లీనమైపోతుండేవాడు ఈసంవత్సరము మధుపరీక్ష తప్పిపోయాడు అందుచే యిద్దరూ ఒక చోట కలసి చదువుకొనే అవకాశముకూడ లేకపోయింది ఎంతో అవసరముంటేనే తప్ప గోపి యింటిలోపలికి కూడా వచ్చేవాడు కాదు ఆ యింట్లో తనొక పరాయివానిలాగా వ్యవహరించసాగాడు కమలఆదరణ, వాత్సల్యాలు అతన్ని యేమాత్రము మార్చలేకపోయినవి

గోపి తన మనస్సులో ఏదో ఒక విచారముతో బాధపడుతున్నాడని తనతో ఏ విషయముకూడా తెలుపక దాస్తున్నాడని కమల గ్రహించింది అతని యీ మౌనస్థితి ఒక సుప్తజ్వాలాముఖిలాగా అతని హృదయాన్ని దహించుతూ ఎప్పుడో బయటకు పొంగితీరుతుందని అతనిని గురించి ఆమె ఎంతో ఆవేదన పడుతుండేది తుట్టతుదకు యీ పరిస్థితి దుస్సహమై ఒకరోజు రాత్రి గోపి చదువుకొనుచుండగా కమల అతని గదిలోకి వెళ్లింది ఆమె వచ్చినట్లు అతను గమనించలేదు ఆ ప్రశాంత వాతావరణంలో అతని గంభీరముఖముమీద ఏవో విషాదరేఖలు సుస్పష్టంగా కనపడుతూనే వున్నాయి కమల మెల్లిగా అతన్ని సమీపించి బుజముమీద చేతితో నిమురుతూ "గోపీ - నీవు యెందుకో చాలా దిగులుగా వున్నట్లున్నావు కారణము నాతో చెప్పవా?" అని జాలిగా అడిగింది

హఠాత్తుగా వచ్చిన యీ ప్రశ్నకు యేమి జవాబు చెప్పాలో తోచక గోపి నిజంగానే కంగారుపడ్డాడు కాని వెంటనే "నాకు ఏమీ దిగులు లేదే హాయిగా బాగానే వున్నాను పరీక్ష చదువులకోసం యెక్కువ శ్రద్ధ తీసుకుంటున్నాను అంతే" అని నవ్వులాటగా తేల్చి చెప్పాడు. కమలకు యిది కష్టము కలిగించింది

"అంటే అంతమాత్రం నేను గ్రహించలేననుకుంటున్నావన్నమాట నీవు ఎందుకో పరాకుగా వుంటున్నావు! నీ మనస్సు నానుండి దాచాలని చూస్తున్నావు సరే నీ యిష్టం - నేను అడిగినట్టుకు ప్రయోజనమేమి?" అని నిష్టూరంగా అన్నది గోపి ఏమీ మాట్లాడలేదు ఆమె నిరాశతో బయటకు వచ్చేసింది ఇక యెటువంటి పరిస్థితుల్లోకూడ అన్నదమ్ములిద్దరు వెనుకటిలాగా కలసి మెలసి వుండటం అసంభవమని ఆమెకు దృఢముగా తెలిసిపోయింది మళ్లా యెన్నడూ ఆమె యీ విషయము గోపితో ప్రస్తావించలేదు కాని చాలకాలమువరకు యిదే ఆమె మనస్సుకు అశాంతి కలుగజేస్తూ వచ్చింది

ఆ సంవత్సరం గోపి మెట్రిక్ పరీక్షకు కూచున్నాడు పేపర్లు చాలా బాగా వ్రాశాడు ఫలితాలుకూడ తెలిసినయి గోపి స్కూల్లో మొదటివాడుగా ప్యాసయినాడు ఉపాధ్యాయులు, సహాధ్యాయులు అందరు గోపిని అభినందించారు కమల చాల సంతోషించింది మధుమాత్రం తనకు ఏమీ సంబంధములేనివాడిలాగా వ్యవహరించాడు గోపి కాలేజి చదువుకు మరొక

పట్టణానికి వెళ్ళవలసివస్తుంది కాబట్టి తనకు యీ పీడ వదిలిపోతున్నందుకు సంతోషిస్తున్నట్లు కమల గ్రహించకలిగింది క్షమలకు మాత్రం గోపి యికనుండి దూరముగా వుండవలసివస్తుందనే భావన తట్టగనే చాల విచారము కలుగుతుండేది

* * *

గోపి తన భావికార్యక్రమ మేమిటో కమలకు తెలుపలేదు అతని ముఖం మాత్రం ఎప్పుడూ యేదో విచారమగ్నంగా వుంటుండేది పరీక్షఫలితాలు తెలిసి నెలరోజులు దాటిపోయినది ఒక రోజు రాత్రి అందరు పడుకొన్నతర్వాత చాలసేపటినుంచి యేదో శబ్దము వస్తున్నట్లు కమలకు తోచింది రెండు మూడు సార్లు ట్రంకుపెట్టె తెరిచినట్లు మూసినట్లు కూడ ధ్వనివచ్చింది కమలకు యిదేమిటో అర్థము కాలేదు చాలసేపటిదాక మంచముమీదనే పడుకొని శ్రద్ధగా విన్నది ఆ ధ్వని గోపిగదిలోనుంచి వస్తున్నట్లు ఆమెకు అనుమానము కలిగింది చివరకు వుండబట్టలేక లేచి మెల్లిగా గోపి గదిలోకి వెళ్లింది లోపల అడుగుపెట్టి చూసేటప్పటికి ఆమె గుండె ఆశ్చర్యముతో ఆగిపోయేటంత పని అయింది !!

గోపి తన పెట్టె సర్దుకొనటంలో నిమగ్నుడైవున్నాడు ఆ ప్రక్కనే అతని పరుపుచుట్టబడి పెట్టివుండెను అతని యీ సవరణ- యీ రహస్య వ్యవహారము చూడగనే కమలకు దుఃఖము ఆగక ఏడ్పు కూడా వచ్చేసింది

ఒక్క అంగలో గోపిదగ్గరకు పోయి "గోపీ - నీవు యిప్పుడు చేస్తునపన్నిదేమిటి ?" అని దాదాపు ఏడుస్తూనే అడిగింది

"తయారీ" అని గోపి చాల గంభీరంగా జబాబు చెప్పాడు ఒక్కటేమాట అతను మాట్లాడింది అయినా ఆ ఒక్కమాటే కమలహృదయాన్ని ఛేదించేసింది

"ఏ తయారీ ? ఎందుకు ?" గద్గద స్వరంలోనే అడిగింది

"అ - ఏమీ లేదు ఒక వూరికి వెళ్తున్నాను ఉద్యోగంకోసం రెండు మూడు దరఖాస్తులు దాఖలుచేశాను ఇవ్వాళే ఒక చోటనుంచి నాకు వుద్యోగము యిచ్చినట్లు వుత్తరము వచ్చింది నెలకి యాభై రూపాయలు యిస్తారు ఎల్లుండినుండి పనిలో ప్రవేశించాలి" గోపి శాంతంగా నిశ్చలతతో చెప్పాడు

కమల యేమీ మాట్లాడలేదు గోపి కఠోర నిశ్చలత, శాంతగంభీరత ఆమెకు సహించరానిదైంది. ఆమె నేత్రాలలో నీరు నిండింది గోపి అనుకటి నిశ్చలస్వరంలోనే యిలా అన్నాడు

"అమ్మా, నీవు చిన్నప్పటినుండి యింత వరకు అన్నివిధాలా ఆదరించావు పెంచావు పెద్దవాణ్ణి చేశావు చదువు చెప్పించావు అన్నిటికంటె యెక్కువగా- చాలా ఔదార్యంతో - నీ స్వంత కన్నబిడ్డలాగా ప్రేమించావు నీ మేలు నేను యెన్నటికీ మరువలేను యెన్ని జన్మాలెత్తినా తీర్చుకొనలేను " ఇక్కడ గోపి కంఠం వణకసాగింది తన హృదయభారాన్ని అణచుకుంటూ యింకా యిలా అన్నాడు "అమ్మా - నాకు చాల సంవత్సరాలనుండి తెలుసు నీవు నానుండి దాస్తూ వచ్చావు నీవు నా తల్లివి కావనేసంగతి నాకు యెప్పుడో తెలిసిపోయింది మధు నీ కొడుకనీ - నేను కళ్యాణి కొడుకునని "

"గోపీ - చాలించు - ఇక చాలించు——" కమల ఆవేశంతో ఉద్విగ్నయై అరచింది - "యెవరు చెప్పారు నీకు యిది — ఎవరెక్కించారు యీ పిచ్చి - నీ తలలో"

గోపి నిశ్చలంగానే వున్నాడు నిదానంగా చెప్పాడు విదారు సంవత్సరాల సంగతి పూసగ్రుచ్చినట్లు చెప్పి "అమ్మా, నీవు మానుంచి యెంత దాచినా పూరి మొత్తానికి పూర్తిగా తెలిసివున్న సమాచారము మీకు తెలియకపోలేదు" అన్నాడు నిరాశపూరిత దుఃఖముతో

"గోపీ - గోపీ - నీ వెంత తెలివితేటలు కలవాడవు - ఎంత పిచ్చివాడవు - ఈరోజు వరకు నీకు తెలిసిందనుకుంటున్న సంగతంతా పూర్తిగా అబద్ధం——"

"అబద్ధమా? అబద్ధమా? అంటే మే మిద్దరము కూడా నీ బిడ్డలమేనా ?"

"కాదు " అని కమల ఒక క్షణం ఆగింది

"అయితే " గోపికి ఆ ఒక్క క్షణమే ఒక యుగంలాగా తోచింది

"నీవే నా కుమారుడివి మధు కళ్యాణి కొడుకు " కమల అత్యంత సావకాశంగా తెలియజేసింది

"ఏమిటి ? నిజంగానా - అమ్మా ? నేనే నీ కొడుకునా !!!-" ఆశ్చర్య ఆనందాతిరేకాలతో గోపి ఒక్క దూకులో వెళ్లి కమల ఒడిలో వాలిపోయాడు "అమ్మా - అమ్మా ! నేను యివ్వాళ యెంత గొప్ప అపరాధము చేసివుండేవాడిని !! నీకు చెప్పకుండానే యీరోజు రాత్రి బయలుదేరి వెళ్లివుండేవాడిని !! కాని అమ్మా - యింత కాలమునుండి నాకు యీ సంగతి యెందుకు తెలియచేయలేదు ?" గోపి యింకా తన ఆనందాన్ని మరుగుపరచలేక అడిగాడు

"మధుకోసరం" కమల కన్నీరు తుడుచుకుంటూ చెప్పింది

"అంటే" గోపి ఆదుర్దాగా అడిగాడు

"గోపీ నీకు తెలుసుగదా - మధు యెంత సున్నితహృదయము కలవాడో ! అతను నామీద యెంత ఆధారపడి వుంటున్నది నీకు తెలియనిది కాదు నేను అతని తల్లిని కాదని తెలిస్తే అతనికి ఎంత వ్యధ కలుగుతుందోగదా ? పాపం అతి యెక్కడికి వెళ్లగలడు ? లేక యెవరిని ఆశ్రయించి వుండకలడు ? - అంతేకాక నేను కళ్యాణి మృతాత్మకు పవిత్రవాగ్దానము చేశాను గోపీ - నీ యీర్ష్యకలన మధును కష్టపెట్టావు - నీవు చాల బాధపడ్డావు - ఇందువలన నా హృదయములో యెంత ఘోరసంఘర్షణ చెలరేగిందో నీ కేమైనా తెలుసా ?"

కమల యిక మాట్లాడలేకపోయింది. కళ్యాణిపవిత్రమూర్తి తన కంటియెదుర లీలగా గోచరమైనట్లు తోచింది తనపైనుంచిన యీ గురుతర బాధ్యతను సర్వోత్తమంగా పాలించినందుకు ఆమె తనను దీవిస్తున్నట్లు తలచింది కన్నీరు తుడుచుకుంటూవుండగా ఆమె దృష్టి అప్రయత్నంగా యెదురుగా వున్న గుమ్మంపైపు ప్రసరించింది

అక్కడ యెదురుగా మధు గుమ్మము వద్ద నిలబడివున్నాడు !!! - ఆమె నిశ్చేష్ట అయింది !! ఆమె భీతదృష్టితోనే మధు వైపు చూసింది !!

అతని నేత్రాల్లో కృతజ్ఞతాపూరిత అశ్రువులు మెరుస్తున్నయి జాలికొల్పే అతని దీనవదనము చూడగనే ఆమెకు దుఃఖము ఆగలేదు

"మధూ - నీవు మా సంభాషణ అంతా విన్నావా ?" అని కమల దుఃఖములోనే అడిగింది

"ఆ అంతా విన్నాను " మధు మెల్లిగా అన్నాడు

"మధూ " ఈ ఒక్కమాట మాత్రము కమల అతి కష్టముమీద అనగల్గింది

"అమ్మా" అని మధు అస్పష్టంగా అన్నాడు మరుక్షణంలో వచ్చి కమల ఒళ్లో వాలాడు ★

నా స్వాతంత్ర్యం రు. 1116/-

పోస్టుజవాన్ వుత్తరము యిచ్చి వెళ్లాడు. కృష్ణారావుకి ఆవుత్తరము చూచుకొన్న క్షణంనుంచి ఆయన సుకుమార సుందరవదనం యుగ్రగాను రౌద్రాకారంతో కందగడ్డలాగా మారుతుంది ఆయన వదనంలోని ఆగ్రహదేవత చేస్తున్న ప్రళయతాండవంఫలితంగా యింట్లోని, పెద్ద చిన్న భేదం లేకుండా, భార్యా, పిల్లలు, నౌకర్లందరిమీద ఆ దేవత ఫలితాలు కనపడుతున్నాయి కృష్ణారావుయొక్క మనస్సు సంపూర్ణంగా తెలుసుకొన్న ఆయన గృహిణీమణి "కమలమ్మ" మాత్రం అప్పుడాయన కెలాంటి ప్రత్యుత్తర మిచ్చి ఆ ఆగ్రహదేవత వీరవిహారానికి అడ్డువస్తే దానికి కలిగే ఫలితాల సెరిగున్నది గనుక ప్రత్యుత్తరమేమీ లేకుండా ఆ దేవత వీర విహారాన్ని సాగనిచ్చింది అప్పుడు మాత్రం యింటిలోనివారంతా తమ తమ పనులను చాలా జాగ్రత్తగా భయంగా చేస్తున్నారు కృష్ణారావుగారిక్కి కలిగిన కోపానికి జడిచి ఆ కోపాన్నుండి యెవరికివారే తప్పించుకోవాలని కొంతసేపటికి కృష్ణారావుకి కల్గిన కోపం పూనిన ఆవేశం సముద్రపు అలలనుండి, వచ్చే నురుగులాగా ఒక్కసారే చల్లబడ్డది "ఆగ్రహంతో పెద్దపెద్దగా అరుస్తుంటేవారికి అప్పుడెవ్వరు అడ్డుపలక్కుండా వుంటే కోపమంతా తగ్గి మంచుగడ్డలాగా చల్లబడడం మానవసహజమే కదా ?"

ఈజీచైర్లో కూర్చొన్న కృష్ణారావు పదేపదే వుత్తరాన్ని చదువుకొంటూన్నాడు తనలో తనే ఆ వుత్తరంలోని విషయాలేమిటో, అదెక్కడనుండి యెవరు వ్రాశారో తెలియక యింట్లోనివారంతా ఆందోళన పడుతున్నారు కార్డులోని సంగతులేమీ తెలుసుకోకపోయినా కృష్ణారావుగారికి కలిగిన ఆగ్రహానికి మాత్రం ఆ వుత్తరమే కారణమని గ్రహించగలిగిన కమలమ్మ చంటిపిల్లాడిని చంకనెత్తుకొని మెల్లగా భర్తచెంత జేరింది భర్తమాత్రం వుత్తరాన్ని చదువుకొంటూ పూర్తిగా అందులోనే లీనమై పళ్లు పటపటా కొరుకుతూ తసేం చేస్తున్నాడో తెలియలేని స్థితిలో వున్నాడు యీ పరిస్థితులన్నీ గ్రహించి తెలుసుకోగల్గిన కమలమ్మ "యేమండీ కాఫీతాగుతారా" అని భర్తని ప్రశ్నించింది అయనేమీ సమాధానం చెప్పకముందే నౌకర్ని కాఫీతెమ్మని చెప్పటం, నౌకరు కాఫీ తెచ్చియివ్వడం అంతా క్షణంలోనే జరిగిపోయింది

"కాఫీ త్రాగండి ఆరిపోతుంది" అంటూ కాఫీని గ్లాసులో అరబోస్తూ భర్త కందించింది భర్త మారుమాట్లాడకుండా ఒకసారి భార్యవంక, కాఫీవంక చూసి, కాఫీ త్రాగటం పూర్తిచేశాడు. మెల్లిదిగా సమయం కనిపెట్టి కమలమ్మ భర్తతో మెల్లగా ఆ వుత్తరంలోని సంగతులు గ్రహించాలని కొంచెం దగ్గరగా జరిగి యిలా అడిగింది—

రచన

శ్రీ దావర్ల వరదయ్య

"ఆ వుత్తర మెక్కడనుండి వచ్చింది?" అని అడగటంతోనే వుత్తరాన్ని ఆమెమీద గిరాటేశాడు చూసి చదువుకో మన్నట్లుగా ఆ వుత్తరాన్నంతా చదివింది అయితే "యీ వుత్తరం అబ్బాయి మామగారే వ్రాశారంటారా ?

"ఇంకెవరు వ్రాస్తారు, క్రిందసంతకం కూడా యెడ్చాక యింకా వెధవాయె వ్రాశాడో లేదో అని అడుగుతావే వాడి కెంత గర్వం యెంత పొగరు పెళ్లిచేశాక ఆడపిల్లను యింటిదగ్గ రుంచుకొని నలుగుర్లోను తలెత్తుకు తిరగాలనేనా? సిగ్గుండొద్దూ? తనూ ఓ పెద్దమనిషట పెద్దమనిషి కూతుర్ని అత్తగారింటికి పంపలేని వెధవాయి బుద్ధుందేం గా" అంటూ యింకా సాగిస్తున్నాడు ధోరణి దూకుడుగా

"ఈరోజు మన అబ్బాయి రాజేశ్వరరావు కూడా వస్తాడుకదూ ! వాడికే వదిలేస్తాం పోనీండి మీ కెందుకింత కోపం పైగా అల్లుణ్ణికూడా ఒకసారి వచ్చి మాట్లాడి పొమ్మన్నాడు గదా అబ్బాయిమీరు పంపుదాంలెండి వాడే, చూసుకొంటాడు అన్ని వ్యవహారాలూను అంది కమలమ్మ

"ఏమి టీ వాడింటికా పరువూ, మర్యాదా, సిగ్గు, బిడియాలులేని ఆ పనికి మాలినవాడింటికి నా కొడుకుని పంపుతామగా చూస్తాం యేమైనాగాని నేను పంపేదేలేదు యేంచేస్తాడో ఆ వెధవ ? అసలు మావాడికి పెళ్లేకాలేదనుకుంటాను ఇంకొక లక్షణమైన సంబంధంచూసి మావాడికి మళ్లీ పెళ్లిచేసి ఆ వెధవలకు సరిగ్గా బుద్ధొచ్చేటట్లు చేయాలిగాని, వాళ్లింటికి పంపి రాజీలు, రాయబారాలూ నా నేను జరిపేది? జరగదు అట్లా నా గొంతులో వూపిరుండగా మాత్రం జరగదు" అని తన కోపాన్నంతా వెళ్లగక్కుతున్నాడు కృష్ణారావు యిక యిప్పుడు మాట్లాడి ఆయన కోపాన్ని యెక్కువ చేయడమేగాని లాభం లేదనుకొన్న కమలమ్మ "సరేలెండి యెలాగో చూచుకోవచ్చు అంటూ భర్తని భోజనానికి లెమ్మని అప్పటికా ప్రస్తావన విరమించింది

కృష్ణారావుగారిక్కి ముగ్గురు మగపిల్లలు. అందులో పెద్దవాడు. రాజేశ్వరరావు. మద్రాస్‌లో బి యే చదువుతున్నాడు కాలేజీకి శెలవలైనందువ రాజేశ్వరరావు యింటి కొస్తున్నాడు రాజేశ్వరరావుకు సంవత్సరంక్రాతే పెళ్లిచేశాడు తండ్రి కృష్ణారావు వీరి గ్రామానికి కొంచెం దూరంలోనే అప్పటికి మంచి సంబంధమేనని నిర్ణయించుకొని

పెండ్లికి రాజేశ్వరరావుగారి యిష్టంలేకపోయినా కృష్ణారావు బలవంతంమీద పిల్ల తండ్రిదగ్గరనుంచి రు 1116/- కట్నం కూడా తీసుకొన్నారు వివాహం పెండ్లికూతురి యింటిదగ్గరే జరిగింది 'శుభస్య శీఘ్రం' అన్నట్లు పెండ్లిలోనే శోభనం కూడా జరిపించారు పెండ్లినిద్దరలకు పిల్ల తరఫువారు యేవోసాకులు చెప్పి కృష్ణా

రావుగారింటికి రాకుండానే జరిపించేశారు నిదరలకు మనయింటికి రాలేదనే విచారమూ కమలమ్మకు తప్ప యింకెవ్వరూ ఆవిషయాన్ని గూర్చి విచారించుకోవడమే లేదు పిల్ల "స్కూల్ ఫైనల్" వరకూ చదువుకొంది తెలివిగలది రూపసి మురిసిపోయారు ఆ అమ్మాయి సౌందర్య, గుణ, విశేషాలను చూసి కృష్ణారావుగారి తరఫున వారంతా పెండ్లి వైభవోపేతంగా జరిగింది అనుకున్న కట్నం, లాంఛనాలు అన్నీ అనుకున్నట్లుగానే జరిపించాడు పిల్లతండ్రి

పెండ్లికి వెళ్లిన పెద్దలు, గ్రామస్థులు, కృష్ణారావుగారింటికి ఆడపిల్లతరఫువారు పెండ్లి నిద్దర్లకు రాకపోయారే అనే సంశయాలులేకుండా అన్నివిధాల చాలమంచి సంబంధమే దొరికిందని అనేక విధాల కొనియాడారు కృష్ణారావుని వీళ్లపొగడ్తలకి వుప్పొంగిపోయాడు అరోజున కృష్ణారావు తనకొడుక్కి మంచిసంబంధం దొరికిందిగదా అని

వివాహం జరిగి సంవత్సరం అయిపోతుంది సంవత్సరం కావచ్చినా యింతవరకొ అమ్మాయిని కాపరానికి పంపలేదు పోనీ కాపరానికి పంపకపోయినా, యెపుడు తీసుకొచ్చికొని పదిరోజులు వుంచుకొందామన్నా వాళ్లు పంపడంలేదు కృష్ణారావుగారింటికి యీ సంవత్సరంలో అమ్మాయిని పంపకపోవటం చూస్తుంటే పెళ్లినిదరలకు కూడా యెందుకు పంపలేదా! అని యిదంతా అయోమయంగా వున్నట్లు, వాళ్లేదో మోసం చేశారని తలుస్తున్నాడు కృష్ణారావు

కృష్ణారావుకి చెప్పరానంత ఆగ్రహం కల్గింది పిల్లతండ్రిమీద యేంచేయాలి అనే ఆలోచనలతోనే రోజులు సాగిపోతున్నాయి యింతవరకు ఒక నిర్ణయానికి రాలేకపోతున్నాడు .

శెలవలకు కుర్రాడు వస్తున్నాడు గదా . ఒక పదిరోజులు కొడుకు, కోడలూ, యింట్లో చిలకా, గోరువంకల్లాగా వుంటే ముచ్చటగా చూసుకొందామని భార్య వాళ్లకు కబురుచేయమని, లేకుంటే వెళ్లి తీసుకొని రమ్మని భర్తని బలవంతంచేసింది ఒక వారం రోజులు కొడుకూ, కోడలూ ముచ్చటగా వుంటే చూసుకోవాలనే వుంటుం దిగదా యే తలిదండ్రులకైనా భార్య ప్రోత్సాహంమీదగాని, ఆయనలోకల్గిన ఆచూసి ఆనందించాలనే ఆశతో గాని రాజేశ్వరరావు మామగార్కి వుత్తరం వ్రాశాడు తన కోడల్ని పంపించమని యిదివరలో అనేకసార్లు కబుర్లు తనూ, యింకా మనవారు వెళ్లినా పంపలేదనే సందేహంతోనే చూస్తాం యిప్పుడు కూడా అనుకొని.

వీరు వ్రాసిన వుత్తరానికి రాజేశ్వరరావు మామ సమాధానంగా తిరిగీ వుత్తరంమాత్రం వ్రాశాడు పిల్లని పంపించకుండా ఆ వుత్తరములోని సమాధానమేముందోగాని, అది చూసుకొన్నప్పటినుండి మండిపోతున్నాడు అందరిమీద . కన్నకుమారుని అత్తగారు కృష్ణారావుగారింటికి కోడల్ని పంపకపోయినా అన్ని మర్యాదలూ సరిగానే జరుపుతున్నారు యీ సంవత్సరంలో ప్రతి పండక్కి అల్లుణ్ని తీసికెళ్లాలని మామవస్తే అల్లుడు చదువుకొంటున్నాడు గాన యింటిదగ్గర, గ్రామంలో లేనికారణంగా రాజేశ్వరరావు కూడ మామగారింటికి వెళ్లియుండలేదు రాజేశ్వరరావు యింటకివస్తానని చెప్పిన బండివచ్చేవేళ కావస్తుంది స్టేషన్కి బండి పంపింది కమలమ్మ

పట్నంనుంచి అబ్బాయి వస్తున్నాడనే సంతోషముతో పలురకాల పిండివంటలు తయారుచేస్తుంది కన్న తల్లి కమలమ్మ కృష్ణారావుమాత్రం రాజేశ్వరరావు మామగారిపైన తీసుకోవలసిన ప్రతీకారచర్యలనుగురించిన ఆలోచనలలోనే నిమగ్నమై యున్నాడు స్టేషనుకు బండితీసికెళ్లిన బండివానితో రాజేశ్వరరావు రాకకోసం యింట్లోనివారంతా (కృష్ణారావు తప్ప) యెదురుచూస్తున్నారు

పట్నంనుంచి చిత్ర విచిత్రములైన సామానులు నాకు తెస్తాడంటే నాకు తెస్తాడని పసిపిల్లలు తమకు అన్నయ్య తెచ్చే ఆటబొమ్మలను గురించి కజ్జాలాడుతూ వాదప్రతివాదాల్తో ఆ యిల్లంతా ఆనందమయంగా వుంది స్టేషన్కెళ్లిన బండి తిరిగొస్తుంది అదుగో అన్నయ్య అని పిల్లలు అరుస్తూ యింట్లోనుంచి తల్లిని కేకలేస్తూ వాకిట్లో అన్నయ్య రాకకోసం యెదురుచూస్తూ గంతులేస్తున్నారు తిరుగొస్తున్న యెద్దుబండినిచూసి బండి దగ్గరకొస్తుంది బండివాడు వెంకన్న మాత్రం తన చెమటను తుడుస్తూ క్రిందకు దిగాడు 'అన్నయ్య యేడీ? రాలేదు?'

"అమ్మా! కమలమ్మా! అని కేకేశాడు వెంకన్న -

"యేం? వెంకన్నా! అబ్బాయి వచ్చాడా" ఆదుర్దాగా లోనుండి బయటకొస్తూనే అడిగింది అబ్బాయియెక్కడ? అని

"రాలేదమ్మా! బాబుగారు! బండి మన స్టేషనునుంచి వెళ్లాక చాలాసేపు చూసి, చూసి యికచేసేది లేక మళ్లీ బండివస్తుందేమోనని అస్టేషన్లో వున్నవాళ్ల నడిగితే యిక పట్నంనుంచి వచ్చే బళ్లు లేవు రేపేనని చెప్పారమ్మా! యింకేం చేస్తాంలే అని దారిలో బాబుగారు వస్తున్నారేమోనని చూసుకొంటూ ఆశతో వచ్చానమ్మా . నాకంటే ముందే వచ్చారేమో అబ్బాయి గారు రాలేదన్న మాట యింకేం" అన్నాడు తనుబడ్డ శ్రమంతా వృథా అయిందన్న నిరాశతో ఒక్కసారే యిల్లంతా బావురుమంది అంతకు ముందున్న ఆనందోత్సాహాలు తగ్గి యింట్లోనివారంతా రాజేశ్వరరావు యెందుకు రాలేదా అనే తర్కించుకొంటున్నారు వెంకన్న బండిని యింటి దగ్గర వదలివస్తానంటూ వెళ్లిపోయాడు బండిని తోలుకుంటూ .

"యేమండీ! అబ్బాయి రాలేదు చూశారా?" అంది కమలమ్మ

"యిప్పుడు రాకుంటే రేపు వస్తాడులే" అని ముక్తసరిగా సమాధానంతో నిశ్శబ్దంగా వుంది ఆ గృహ వాతావరణం

రాజేశ్వరరావు యెందుకు రాలేదనే ఆలోచనలో నిండిపోయిన కమలమ్మ ఆ రోజు యింటిలో యేపనీ చేయలేకపోయింది నౌఖర్లుకూడా అంతే తప్పదు కనుక అలాగా నిరుత్సాహంతో తమ పనులు చేస్తున్నారు "యీ ప్రాపంచిక విషయాలేమీ పట్టనట్లుగా సూర్యభగవానుడు పశ్చిమాద్రిని కృంగిపోతూ రక్తమును గ్రక్కుతున్నాడా దిశలో పగలెల్లా నిప్పుకణములు చల్లిన తన వాడియైన కిరణములతోనే" ఆ దృశ్యము చూచుటకు హృదయంగమంగా వుంది ప్రొద్దు గ్రుంకింది "చంద్రుడు తన చల్లని వెన్నలతో పగలెల్ల కష్టబడి అలసిపోయిన కష్టజీవులను తన చల్లని వెన్నెల చూపులతో వూరడిస్తున్నాడు" నిండైన పండు వెన్నెలతో చంద్రుడా రోజున ప్రజల నాకర్షించుకొంటున్నా కమలమ్మ మాత్రం కొడుకు రాలేదనే విచారంలోవుంది ఆ రాత్రి కామె భోజనం చేయలేదు కొడుకుమీద గల ప్రేమతో రాలేదన్న నిరాశ కారణంగా

బాలభానుడు తూర్పు దిశను తన తేజోరూపంతో వుదయిస్తున్నాడు గ్రామంలోని యువతులు తూర్పుదిక్కుగానున్న నీలాటి రేవుకు బిందెలు చంకనెత్తుకొని వయ్యారంగా నీళ్లకొరకు వెళ్తున్నారు . హంసగమనంతో ఆ దృశ్యంచూడ కనుల పండుగగ వుంది కమలమ్మకూడా తన గృహకార్య నిర్వహణలో వుంది ఆమెను చూస్తుంటే రాత్రి నిద్రపోలేదని ఆమె

(36-వ పేజీ చూడండి)



కౌలుదారు

శ్రీ రావెళ్ల హనుమంతరా[వు]

పొలం గట్టుమీద నిలబడి ఒక్కసారి చేనంతా కలయజూచాడు సూరయ్య నల్లమూనకు తిరిగి నిగనిగలాడుతూన్న వరిపైరు పిల్లగాలులకు వూగిసలాడుతూ కన్నుల కానందాన్ని గల్గించుతోంది చుట్టుప్రక్కలనున్న పొలాలన్నిటికంటె అందులో రెటింపు పైరుంది

అలా వుండటానికి తగిన కారణం లేకపోలేదు సూరయ్య చూపులకు అమాయకుడులా కనిపించినా వ్యవసాయం పనులు చేయటంలోమాత్రం చాలా గొప్పవాడు నేర్పరితనం గలవాడు. కూడాను ఎండాకాలం - వానాకాలం శీతాకాలం అన్ని కాలాల్లోనూ ఏయే కాలంలో ఏయే పనులు ఎలా చేయాలో ఆలోచించి చక్కగా పని జేసే, సూరయ్య తెలివితేటలను జూసి రైతులోకం ఆశ్చర్యపడుతూండేది ఆ గ్రామంలోనే గాక చుట్టుప్రక్కల గ్రామాల్లోగూడా కష్టపడి పనిజేసే రైతులగురించి చెప్పవలసివచ్చినపుడు ముందు సూరయ్యను చెప్పనతరువాతనే మరొకర్ని చెప్పేవాళ్లు

దుక్కులు దున్నటం నాట్లువేయటం కోతలు కోయటం కుప్పలు వేయటం - నూర్చటం - ధాన్యాన్ని ఇంటికి పట్టుకెళ్ళటం ఇటువంటి పనులున్నప్పుడే గాక మిగతా సమయాల్లోగూడా ఎప్పుడూ పొలంలోనే వుండి ఏదో ఒక పని చేస్తూండేవాడు చేలోనున్న మెరకా - పల్లాలు సరిజేయడం గట్లు బాగుచేయడం కలుపు తీయడం ఎప్పుడు ఏ పని అవసరమో ఆ పని చేస్తూ పొలంలోనే వుండేవాడు

ఇంటికెళ్లి గబగబా నాలు మెతుకులు నోట్లో వేసుకొని వెంటనే పొలం వెళ్లటం అతని కొక సరదా కొంచెం కనుమరగిన తల్లికోసం పసిపిల్ల ఏ విధంగా ఆరాట పడుతుందో, సూరయ్య పొలంకొరకు అదే విధంగా ఆరాటపడేవాడు తల్లి ఒడిలో కూర్చొని ఆడుకునే పసిపాప ఎలాంటి ఆనందాన్ని అనుభవించుతుందో, చేలో నిలబడి పనిజేసే సూరయ్యగూడా అలాంటి అవ్యక్త ఆనందాన్నే అనుభవించుతుండేవాడు

చుట్టుప్రక్కలనున్న పొలాలన్నిటికంటే తనుజేసే పొలంలోని పైరు రెట్టింపు బాగా వుండడాన్ని జూసి సూరయ్య ముసిముసి నవ్వులు నవ్వుకున్నాడు "చేసుకున్నవారికి - చేసుకున్నంత మహాదేవా" సామెత తను గుర్తుకుతెచ్చుకొని పెదలు ఏ సామెత చెప్పినా, ఏ నీతివాక్యం పల్కినా అందుకు తగిన కారణం - ఆలోచన లేకపోదని నిశ్చయించుకున్నాడు కష్టే - ఫలి ఇది పరమ సత్యమనుకున్నాడు

గతసంవత్సరం కంటే యీ సంవత్సరం పంట బాగా పండుతుందని, కాలం సరిగా వుంటే రెండో పైరు గూడా బాగానే పండవచ్చునని అతననుకున్నాడు చేలో పెరుగుతూన్న కలుపుమొక్కల్ని జూసి ముదిరిపోయేవరకు చూస్తూ కూర్చుండక రేపటినుండే నెమ్మదిగా లాగివేయటం మంచిదని నిరారణ జేసుకున్నాడు

(42 వ పేజీ చూడండి)

వెధవ గొడవ

రోజూనే కుదరాలి, ముహూర్తం దానికేని గుమ్మంముందు రిక్షా యెక్కానో లేదో యెదురైంది జేగిస్సా, ఆ, అదేమాటంటలక్క అసలు నాకీ పట్టింపులు లేవు కాని అదంటే చెడ్డవాళ్లు మంట నేనంటే యగతాళి-మరీను దోర దానిమ్మకాయలా డెక్కించుకొచ్చింది కొంప మునిగినట్టు అదీమధ్య గుంటూరులో ఓభోజనహోటలెట్టి, టిక్కట్టుపుస్తకాలమ్మి అర్ధరాత్రే చెక్కేసింది తరువాత బెజవాడ బ్రహ్మానందం గుడ్డలకొట్లో యేజంటుగా పనిచేసింది మెట్టూరుమల్లు, లాంకొతు వగైరా కోటాగుడ్డలు బ్లాకుమార్కెటులో అమ్మి, పోలీసాళ్ల చేతుల్లోంచి తప్పించుకుని చక్కా వచ్చింది మా కొంపలో పప్పులూ, ఉప్పులూ, నెయ్యీ యెత్తుకుపోయి అమ్మడం, వధవ కూతురు వ్యూహం ఒహటే తిప్పుకోడం

"ఛూ క్షిప" అని దిష్టితీసేసుకున్నా

"యేం అబ్బాయ్ పిలని చూడ్డాని కెడుతున్నావా?" దానకెందుకూ నా గొడవ "జానమ్మాయ్" అన్నా గుడ్లెర్రజేస్తా

బెజవాడకు ఒహాయింటరు టిక్కట్టుచ్చుకున్నా పెట్టెక్క బోతోంటే "ఏయ్ పంతులూ! యిది పరుపులు పెట్టె టిక్కెట్టేది" అన్నాడు ఓ పొత్రికా యేనుగు ఆ మీసాలూ వాడూను అడుగున్నర చుట్టో హాటి నోట్లో కుక్కాడు వెధవ దర-పెట్టి నిండా ఉమ్ములే! యేక తిరగేస్తున్నాడు బజ్జీలు కలెక్టర్ను బదిలీ చేయిస్తాట భద్రాచలానికి యింటికి రమ్మని కబురుచేస్తే, మట్లాడ్డానికి, యేదో ఇంగ్లీషులో పేలాట్ట, అందుకని "చంద్రమౌళి నేనేం చెప్తే అదే, ఆ!"

"ఆ పక్కని ఓ 'శ్రీ' తగలడెవయ్యా!" అన్నా మంత్రిగారిమీద గౌరవంకొద్దీని

"యేం, జనపయ్యగారు, యిందాక!" అని ప్రశ్నించాడు నాపక్క న్నాయుడుగారు

"మద్రా సెల్తుండా"

"చచ్చాంపో" అన్నాను (నాకిదో అలవాటు వెధవగొడవ)

"ఆయన ఒక డిస్ట్రిక్టుబోర్డు మెంబరండి" అన్నారు నాయుడుగారు యేమిటో, పెద్ద నావేపే చూస్తున్నాడు మీసాలాయన, తిగ్గమన్నట్టు వెధవచుట్ట తెమ ల్దెంత సేపటికీని, ఆరిపోయినా ఊఁ చీకేస్తున్నాడు పెట్టి కప్పు లెగిరిపోయేట్టు మాట్లాడ్డం ఒహటే తుప్పర కొట్టేసేస్తున్నాడు మొహంమీదని

యేలూరు వచ్చాక మళ్లీ తగులుకున్నాడు జగత్రాయుడు అబ్బ! టింపనం చిరిగపోతూంది అందరికీ వినబడేట్టు "యేరా కోటాయ్ సర్టిఫికెట్లన్నీ తెచ్చావంట్రా!" అన్నాడు మేనల్లుడు కేసి

"ఆ తెచ్చానే మామాయ్"

"యేదో పనిమీ దెడ్తున్నట్లున్నారు" అన్నారు నాయుడుగారు

"ఆ మావోడికి వుద్యోగం యిప్పింతామని, చంద్రమౌళిదగ్గర కెల్తుండా"

నే Died ఐపోయా, "బలె అదేం మాట! వాళ్లో పెట్టుకూర్చున్నారేంటి, యెవడికీ పత్రే వాళ్లకివ్వడానికి?" అన్నా నాయుడుగారితో

"మరేలాండీ పార్టీ build up చేసుకోడం? రేపు ఎలక్షన్లు రాడంలామరి మీవోళ్లో నాలుగోట్లు యిప్పిస్తే మీరూ డిప్యూటీ పంచాయతీ ఆఫీసరే"

"ఐతే అలిండియా కరప్షన్ కాంగ్రెసు సభ్యుడవాలి అసలీ సర్వీను కమిషన్లు M L A లు నల్లమందు మింగేసు కూచున్నారన్నమాట మన కెందుకు వధవ గొడవ" అన్నా చికాకుపుట్టి

బెజవాడ స్టేషనొచ్చిందని నేనూ, నాయుడుగారూ లేచాం

"ఈయన నాలుగేళ్లనుంచీ పర్మిట్లు కొట్టుకొచ్చి బ్లాకులో అమ్ముతున్నాడు మొన్ననే పట్టుబడ్డాడు అందుకని కలెక్టర్ను, D S P ని బదిలీ చేయించడానికి మద్రాసు ఊరాయిస్తున్నాడు చాల అమాంతంగాడండి" అని నాచెవులో ఊదేరు నాయుడుగారు

"చంపేశాడు — ఆ ఫీసర్లను నానా తిప్పలు పెడ్తున్నార్లండి యీ కాంగ్రెసాళ్లు"

"యేవోయ్ కూలీ"

"వోయ్ గీయ్ అనకండి బాబ్మరిదను కున్నారేంటి" వెధవముక్కు మాటలూ వాడూను

"రక్కుతావేంటి! మీద కొచ్చేస్తున్నావు" అని నూటుకేసు, బెడ్డింగు వాడి నెత్తి నెట్టా యీ కొస్త సామానుకి పావలా యిమ్మంటాడు నేను బేడాతప్ప సనేమిరా పింగనన్నా ఆపక్కన ఓబోర్డుదగ్గర కెళ్లి చూశా "కూలీం కట్నములు బగువుకు అణాన్నర మాత్రమేనని" యింకా చాలా బరికేశారు ఊఁ కోతలు వెధవ గొడవ

"యిదుగో! పావలా యివ్వను స్టేషను మాష్టరుదగ్గరకెళ్రా, రిపోర్టు కేస్తా" అని బెదరించా

"'తప్పు, తప్పు, భూపాళం పగిలేను'" అన్నాడు

"తగ్గు తగ్గు కపాలం మోగేను" అని ఆ పావలా వాడి బొందనబెట్టా

బకింగ్ హాం పేటలో కుడిభుజం వారింట్లో అద్దెకుంటున్నాడు మాగుగ్గిలం గాడు, భార్య, కూతురితోని రిక్షావాడికి గుర్తుచెప్పి ఎక్కా అరండేలుపేట సాయిబుగుర్రంలా నడుస్తున్నాడు పూచకొళ్లా వాడూను గుగ్గిలం సాంబశివుడు, నేను చిన్నాట్నుంచి చదువుకున్నాం వాడు కేవలం వాయునందనుడు కాలేజీ నాటకాల్లో హనుమంతుడివేషం తప్పితే మరోహాటి వాడి కిచ్చేవారుకాదు ఒక్కతోక తరువాయి అన్ని లక్షణాలూ వున్నాయి స్నేహితులదగ్గిర నానా కోతిచేష్టలు చేసేవాడు కాని కొత్తాళ్లదగ్గిర, వెధవ ముంగిలా వుంటాడు

పింగళి

సామాను అరుగుమీ దెట్టించి, రిక్షావాడికి ఓ పదిరూపాయల నోటిచ్చా, మార్చుకురమ్మని రిక్షా అక్కడే పెట్టి పొమ్మన్నా లేండి

"వోరేవ్, సుగిలం సాంబశివుడూ' అని కేకేశా యింట్లోకి యింటివారకూర్మ యొచ్చి యిల్లు మారారండీ రెండురోజు లైంది

'చంపేశావు యిప్పుడెలా, నాకు తెలీదే?' అన్నా కోస్సెన మాదుక్కు మొహంపెట్ట 'దగిరేలెండి లక్ష్మీటాకీసు కెసే మాతమ్ముణ్ణిపంపుతా యిల్లు చూపిస్తాడు' అంది మహాతల్లి మండోదరి

అరే! యింకా రాడేం వెధవ, ఉడాయించాడా యేటి త్రాష్ట! పావుగంటైంది, గంటైంది ఐపులేడు కొట్టేశాడు నోటు కొస్తా వాడి సొమ్మేంపోయింది? రిక్షా నాకు తాకట్టెట్టాడు అంట్ల వెధవ — టక్కరి స్వామాక్ — దగా కేసరి — పచ్చి కేడీగా వున్నాడు

కుడిభుజం వారబ్బయి రిక్షాలో యెక్కి కూచున్నాడు వెధవఠోభ! పీక్షకూ చ యెక్కించుకుని ఎల్లా లాగడం? సామాను మళ్లీ రిక్షాలో పడేసి సందు చివరికెళ్లి చూచా కనబడతాడేమోనని టోపీ వేసి చక్కాబోయాడు తెంప బిసెంటురోడ్డు మీదని వెళ్లాలి కామోసు రిక్షాలాక్కుంటూ వెధవగోడవ

పుగోమని వెనక్కొచ్చేసరికి రిక్షా దగిరసా నిలబడాడు ఓ అబ్బి గాంధీటోపీ ఖదరుబటలు వేసి కౌరాగమిలేస్తున్నాడు పొలిటికల్ సఫరర్లాగ వాలకం చూస్తే పీక నలిపేట్టున్నాడు గోపీదాసు

'ఏయ్ మిస్టర్! రిక్షావాడేడీ దీనికోసం వెతుక్కుంటూ వస్తున్నా" అన్నాడు రిక్షా చెత్తో పట్టుకుని ఘురానాగా

చచ్చాంపో యేమిటి సంగతి?"

"అద్దెకట్టకుండగా తప్పించుకు తిరుగుతున్నాడు"

"అయితే యిది మీదేనా?

"మాపటి? యిదుగో చూడు నాపేరు" అని రిక్షాకింది పేరు చూపించాడు

'నాది నేను తీసుకెళతా'

"ఆగవయ్యా నా పదిరూపాయలు కొట్టేశాడు నువ్వేంటిమన్నీ? నీకివ్వను పోలీసు స్టేషన్లో పడేస్తా' అన్నా బెదిరిస్తాను

తగినట్టున్నాడు సౌమ్యంగా స్టేషన్కో పితే యిప్పుడే తేలేపనికాదు నాకు అద్దె నంష్టైపోతుంది

"అయితే నా పదిరూపాయలు యిచ్చేసి తీసుకుపో' అన్నా అక్షెన్స్లో

'వాడెవడో కొట్టేస్తే నన్నిమ్మంటావేమిటయ్యా" అని పెద కేకపెట్టాడు ఇంతలో పదిమంది మూగేరు నానారభస నాడటూ, నేనిమాట్టుకు లాక్కుంటున్నాం రిక్షాని వెధవతీర్పులు మూడు రూపాయలు తీసుకుని వదిలైమంటాడు ఓపక్షి వాడబ్బసొమ్ము దాచేసినట్టు యితలో ఓ కానిస్టేబులొచ్చాడు గుంపులోకి దేముడిమీద భారంపడేసి సంగతంతా చెప్పేశా చెబుతోంటేనే ఆకిల్లీగాడి కొక్కా పట్టుకుని బూటుకాలితో నాలుగూ మోగించేశాడు నాకూ మూడిందనుకున్నా చేతులో గుంజికాయెపట్టుకుని

"యెవడ్రా వాడు చెప్పు వెంకడేనా" అంటూ యింకోతాపుతగిలించేసరికి "ఔను బాబూ అన్నాడు చేతులు ముడుచుకుంటూ

'తియ్యి పదిరూపాయలూ ఆయన కిచ్చేయి' అని నాడబ్బు నాకిప్పించేశాడు థాంక్స్ చెప్పా కరుణాకరుడికి

"అబ్బే! దానికేముందిలేండి? బెజవాడలో యిదో కొత్తవృత్తి నాగూ వీడూ



లాలూచీ పడి తరువాత పంచుకుంటారు మీ రెళ్లండి శిళ్ళ సంగతి నే చూచుకుంటా" పోలీసోడికి ఓ రూపాయిద్దా మనుకున్నా చాల స్ట్రిక్ట్‌మాన్‌లా వున్నాడు యివ్వబోతే నాకు మోసగుతుందని మానేశా

మర్నాడు ప్రొద్దునే తొమ్మిదిగంటలకు పిల్లని చూడ్డాని కొస్తామని గాంధీనగరం కబురు చేశాడు మా గుగ్గిలంగాడు నే వెళ్లిన రోజురాత్రంతా కుంభవర్షం కురిసింది ఎల్లాగో ప్రొద్దున్నకి వెలిసింది

ఆపిల్ల తండ్రిపేరు సంబరాల శేషయ్యగారు కాకినాడ్లో ఓసారి చూచాను, మాయింటి కొచ్చిన్నాడు

నారాత కాకపోతే యే బండో యెక్కి పోకూడదూ! దగ్గిరలాని నడవడం మొదలెట్టాం, బి సెంటురోడ్డునిండా పాడుబురద వేసవకాలు మరి రాటం... ఓనాపసన్యాసి కొరుతోలాడు బురదలోంచి నాకూటంతా బుగదే వెధవకౌరూ వాడూను

"ఒకే సాంబాంప్ జట్కా చేసుకుందాంరా" అన్నా

"ఇక్కడేరా, ఆవొంతెనదాటితే మంఛే రానే వచ్చింది" అన్నాడు నాకర్మం కాలడానికి ఉత్త తోడిమ ఎందుకూ పనికిరాకు

ఏలూరు కాలవ వొంతెన మీదుగా నడుస్తున్నాం చెడ్డ యిరుకు డొక్కల్లో పాడి చేస్తున్నారు మోచేతులెట్టి "వాడి శార్ధంలా వుంది వొంతెని కట్టడం ఇటు వొరుగుతే కాలవ, అటు కొట్లు, బురదాను ఎల్లా దాటడం?" అని గొణుక్కుంటూ పోతున్నా నావెనక్కాలే ఒహో యన అందుకున్నాగు

"యీ పురపాలక సంఘాల్లో వాటాలు పంచుకోడం తప్పితే వేరే చేసేదేమీ కనబడ్డం లేదని"

"మా బాగా అన్నారు! యివి బురద పాలక సంఘాలు, కంట్రాక్టరు, కౌన్సిలర్ల పోషకసంఘాలు అంతా దగా ఎక్కడ చూచినా లంచగొండి గాళ్లే" అని-యింకా యింకా పేలేస్తున్నా వెనకాలనుంచి పెద్ద మునిసిపాలిటీ ఏనుగులదండు వచ్చేస్తోంది నేను తప్పుకుందామంకదాని ఒక్కాలెత్తి అలా వేయబోయేసరికి, పరుగెత్తుకుంటూ వచ్చి, మనిషిపడంగా యెత్తేసింది గాల్లోకి ఓ వరాహాసిబ్బి ఎలా వుందో పందిలాగ ఓ ఊరకుక్క తరుముతోంది దాన్ని

ప్రతీ చవటా నవ్వడం - చెడ్డ సిగ్గేసిపోయింది చీంపట్టి చస్తారు వెధవ పీనిగలు తెచ్చిన ఒక్కసూటు బురదాంకితం ఐపోయింది

ఊః వేళాకోళం యేక నవ్వేస్తున్నాడు నాకేసి గుగ్గిగాడు వాడి సూటు చెక్కు చెదరకుండా వుంది

ఒహో చాకొక్క, పంచి కట్టుకుని బయల్దేరాం బండిమీద మే మొస్తామలాని ఎదురు చూస్తున్నారు సంబరాలవారు శేషయ్యగారు కనపడ్డంలేదు "మా బాబుగారు బంద రెళ్ళారు, కోర్టు వాయిదా వుందని తప్పని సరైంది క్షమించాలి" అన్నాడు యేడుపు మొహం పెట్టి, సంబరాల వారి బామ్మరిది నాలుక మింగేసుక్కూచున్నట్టున్నాడు మా వెధవ ఓ జవాబేడవ డేం! నేను అతిగా మాట్లాడకూడదాయె మరి "ఫరవాలేదులెండి మాకేమైనా లోటు జరిగితేగా అనుకోడానికి" అన్నా పరామర్శ చేస్తూ యేడ్చిపోతాడని

మా క్షామమూర్తి మూంచి జోరులో కానిచ్చేస్తున్నాడు బాదంహల్వా అందరూ వాడికేసి చూడ్డం మొదలెట్టారు యెగతాళిగా వుంది మావాడంటే నేను నోరుజారి ఓ పాట పాడమన్నా పిల్లకు సిగ్గేస్తున్నట్టుంది ఊరుకోకూడదూ? ఊః వధించేస్తున్నారు పాడేదాకాను అయ్యబాబోయ్! హార్మోనియంకూడా తెచ్చి ముందు పడేశారు! చచ్చాంపో మొదలెట్టేస్తోంది

"కల నిజమాయెగా - కోరిక తీరెగా" అని లంకించుకుంది 'సంసారం'లో పాటని నా హృదయంలో వల్లులు పాకేస్తున్నాయి గుండికాయి చేతుల్లోకొచ్చి పడింది బుర్రలో భూగోళం దూరి గిర్రున తిరిగేస్తోంది కళ్లు డిరైలైపోతున్నాయి సూయజు కెనాల్లో ఓడలు ఢీకొట్టేసుకుంటున్నాయి సరిహద్దుల్లో చైనా సేనలు తిష్ఠ వేసుక్కూచున్నాయి లియాఖత్ దీపాలకు టోపీ పెట్టేస్తున్నాడు వరదలొచ్చి పంటల్ని ముంచేస్తున్నాయి మున్షీగారు దూడల్ని పరీక్షిస్తున్నారు ఎటు చూచినా ఆకలి, అసంతృప్తి కాంగ్రెసు పునాదులు లేచిపోతున్నాయి కళాగారిమీద కోడిగుడ్లు రాలేస్తున్నాయి ఎలక్షన్లు దగ్గిరకొచ్చేస్తున్నాయి మంత్రులు టూర్లు కొట్టేస్తున్నారు పేడి వడ్లా అమ్ముడుపోతున్నై పర్మిట్లు - అంతా అరాచకం అన్యాయం కట్టి దేశం పరాపర్ తపారప్ మద్రడ్రై ఐపోతోంది స్పృహ తప్పిపోతోంది మైకం కమ్మింది

మళ్లా రోడ్డు చ్చుకునే దాక తెలివి రాలేదు

"ఒకేడిపో ఎలా వుందిరా అమ్మాయి?"

"పిల్లకేరా పాలకోవాలావుంది, పూతరేకులా చీరి అదీను"

సాయంత్రం మోడరన్ కెఫేలో కాఫీ ఎన్జాయ్ చేస్తున్నాం యింకా ముగ్గురు కాకినాటాళ్ళు కూడ కలిశారు ప్రొద్దుట జరిగిందంతా చెప్పమని ఒహాటే నవ్వడం గుగ్గిలంగాడికి మళ్లీ హనుమంతుడు ఆవహించాడు ఇంతలో ఓ కుర్రాడు పార్సెలు కట్టిస్తోంటే అలా గల్లీ వాణ్ణి పిల్చా

"ఒకే అబ్బీ! యిల్రా కబురు" "ఏమందిరా మీ అక్కాయ్" అని ఓ అణా కాసు వాడి చేతులో పెట్టా

"ఆ కోతిమొహం నా కొద్దందండీ" అని యికిలించాడు కొంటె ఘట "యేడిసిందితే మీ అక్క పూరణపెంకి, సిబ్బి, పప్పుగిన్నె, కొమ్ము చెంబు, నూని డబ్బా, చుచ్చుపినిగ అద్దంలో చూచుకోమను" అన్నా వొళ్లుమండి

కొంపతీసి గుగ్గిలంగాడనుకో లేదుకదా. తోడింగాడు పెళ్ళికొడుకులా తయారయ్యాడు

"ఒకే డిపో! ఆ గుంట దెవర్రా?" అన్నాడు మా టపాలు నా పేరు విని పక్కన కూచున్నాళ్లు నవ్వుకుంటున్నారు మా కొవా బుక్‌డిపో వుందిలెండి కాకినాడ్లో

"ఆ పిల్లతమ్ముడు కోతిమొహం నా కొద్దనేసిందట" అన్నా గుగ్గిలంగాడి కేసి చూస్తూ చెయ్యి నాకేసి చూపిస్తూ మళ్లీ నవ్వడం మొదలెట్టాడు నేను వాడిలా నవ్వడం లంకించుకున్నా రోగం అందరికీ పాకేసింది యేకగోల హోటలంతా వెధవ గొడవ

కాకినాడ్లో కొంపకి పోతూంటే మళ్ళీ యెదురు మా శకునాలపక్షి "ఏం అబ్బీ! పిల్ల నచ్చిందా?"

"లేదే, అమ్మీ" అన్నీ దానికే కావాలి

ఆ రోజునే వొచ్చింది ఒహో వుత్తరం శేషయ్యగారిదగ్గిర్నుంచి, ముహూర్తం నిశ్చయించుకుందామని వెధవ గొడవ

★

★ పెళ్లి పిలుపు ★

1 కవిస్వామి మాయాపురంలో గృహస్థు
2 మహాభూతలింగం } కవిస్వామి స్నేహితులు.
3 భూతలింగం }
4 భవిష్యత్తులింగం. కవిస్వామి మనమడు
5 గరళకంఠి మహాభూతలింగం భార్య
6 సంతాని. భూతలింగం భార్య

1 వ రంగం

భవిష్యత్తులింగం మహాభూతలింగం గారూ! ఏమండోయి! మహాభూతలింగం గారూ (తలుపు తట్టి)

మహాభూ ఆఁ ఆ వస్తున్నాను (తలుపుతీసి) ఎవరది?

భ: నేనండి కవిస్వామిగారి మనమణ్ణి భవిష్యత్తులింగాన్ని

మ అల్లాగటోయి! నువ్వు కవిస్వామి మనుమడివా! రానాయనా! లోపలికి రా మీ తాతయ్యని చూసి చాలా కాలమయి పోయింది నాయనా ఆ చిన్ననాటి రోజులు, అతనితో ఆ స్నేహం తలుచుకుంటూంటే ఎంతో ఆనందంగా వుంటుంది

భ మరేనండి బాల్యస్నేహాలు మరవ రానివి

మ ఏమిటోయి పని! యింతకీ! రాక రాక వచ్చావు మా యింటికి

భ ఏమీ లేదండి వచ్చే మంగళవారం రాత్రి 12 గం॥కు మా స్వగ్రామం మాయాపురంలో నాకు పెళ్లి జరుపడానికి నిశ్చయించారు నేను యీ ప్రక్కనే శూన్య నగరం లేదండి అక్కడ చదువుకుంటు న్నాను మా తాతయ్య నన్ను యింటికి సెలవు పెట్టిరమ్మని వ్రాస్తూ, దారిలో ఉన్న మీ యిండ్రకు యిచ్చి, స్వయంగా నన్ను మిమ్మల్ని యీ వివాహానికి పిలవమన్నాడు అందుచేత వచ్చాను

మ నీకు పెళ్లిటోయి! ఆహాహా! నిజంగా పరమానంద భరితుడనయ్యానంటే నమ్ము తప్పకుండా వస్తానాయనా! పెళ్లికి తప్పకుండా వస్తా ఒసే! గరళకంఠి! గరళకంఠి! యిదిగో కవిస్వామి మనమడు వచ్చాడే!

(గరళకంఠి ప్రవేశం)

గ ఎవరండి! కవిస్వామి ఎవరు? కవిస్వామి మనమ డెవరు?

మ కవిస్వామే! ఎరగవూ! నాకు ముఖ్యస్నేహితుడు అప్పుడప్పుడు నీతో చెప్తుతూం డేవాణ్ణికదుటే! అన్నట్టు, నీతో కాదు నా మొదటి పెళ్ళాంతో చెప్పే వాణ్ణి

గ (ఏడుస్తూ) ఎప్పుడూ మీ మొదటి పెళ్ళాం, ఆమె బిడ్డలు గురించే శ్రద్ధ నేను చచ్చానో బ్రతికానో మీకు అక్కర్లేదు

రచన

శ్రీ పోతుకూచి సాంబశివరావు

భ అదేమిటండీ! అంత చిన్న విషయానికి అలా విచారిస్తున్నారు

మ చూడు నాయనా! నే నన్న మాటల్లో తప్పేమన్నా ఉందా!

గ (దెయ్యం పట్టినట్లు నటన - అరుపులతో) తప్పా! తప్పుకాదూ! నే నెవరో ఎరుగుదువురా! యింకా నన్నే ఎదిరిస్తున్నావురా! ఏంచేస్తానో చూడు

భ అదేమిటండీ! యిప్పటిదాకా యింత సాఫీగా మాట్లాడుతూ ఒక్కసారిగా యిట్లా మారిపోయారేం ఆవిడ!

మ అంతే బాబూ! నా అవస్థ ఏం చెప్పమన్నావు అప్పుడప్పుడు హఠాత్తుగా దీనికి దెయ్యం పడుతూంటుంది దెయ్యం పడితే యింక మనలో మనిషి కాదు

భ అల్లాగండి

గ ఏం పట్టాడోయి! మా పెద్దమనిషిలా సానుభూతి చూపిస్తున్నావు. నిన్నేం చేస్తానో తెలుసా! మింగేస్తా. (యింకా ఊగుతుంది)

మ యిది యిక్కడ ఉంటే యింకా బ్రహ్మరాక్షసిలా విజృంభించిపోతుంది బాబూ! ఉండు నాయనా! దీన్ని లోపల మా అత్తగారివద్ద విడిచివస్తా రా (బలవంతంగా చెయ్యి పుచ్చుకుని గరళకంఠిని తీసుకువెళ్లి లోపల దిగబెట్టి వస్తాడు)

భ యిదేమిటండీ! మీ భార్యగారికి యిట్టే దెయ్యం పట్టింది

మ ఒక గొడవా! ఒక లోకమా నాయనా! ఏనాడైతే పెళ్లి చేసుకున్నానో అప్పటినుంచీ ఒకటే బాధలు! పిచ్చి పిచ్చి చేసేస్తున్నాయంటే నమ్ము దీనికి ఇల్లాగే దెయ్యం పడుతూంటుంది యింక ఎంత రణగొణధ్వని అనుకున్నావు రెండురోజుల దాకా నాకు యింక మనస్థిమితం ఉండదు

భ పాపం! చాలా కష్టమే

మ అప్పుడు పెళ్లి చేసుకున్నాను గాని! యిప్పుడు నిజంగా పశ్చాత్తాప్పడుతున్నాను ఎందుకు పెళ్లి చేసుకున్నానా అని! మొదటి పెళ్లాం నాలుగేళ్లు కాపురం చేసి చనిపోయింది రెండో పెళ్లాంమూడేళ్లు కాపురంచేసి చనిపోయింది మూడో పెళ్లాం మరో ఏడాది సంసారంచేసి చనిపోయింది నాల్గో పెళ్లాం 6 సం॥ లుండి పరమపదించింది యింక యీ ఐదవ పెళ్ళాంతో తిప్పలు యిల్లా వున్నాయి బాబూ! యింతింత బాధలు పడతానని తెలుస్తే పెళ్లి మానేసేవాణ్ణి

భ పాపం! మీకు యీవిడ ఐదవ భార్య అన్నమాట!

మ మరేనోయి! మొదటి భార్యకు యిద్దరు పిల్లలు పుట్టారు ఎప్పుడైనా కర్మం చాలక, దీనిముందు, నా మొదటి పెళ్లాం, దాని పిల్లల సంగతి మాట్లాడేనా, ఉన్నట్లే ఉండి, హఠాత్తుగా మనిషి మారిపోయి, ఎంతో హంగామా చేస్తుంది కొందరు అది హిస్టీరియా అంటారు కొందరు దెయ్యం పీకుతోంది అంటారు నాకుమాత్రం ఏం పాలుపోటంలేదు బాబు! ఎప్పుడు యీ సంసారాన్ని విడిచి రామకృష్ణ అనుకుందామా అనిపిస్తోంది

భ మరి, ఏ డాక్టరుకైనా, ఏ భూత వైద్యుడికైనా చూపించలేకపోయారా ఆవిణ్ణి

మ అన్నీ అయ్యాయి! డబ్బు ఖర్చు ఒక్కటే కనిపిస్తోంది కాని, మనిషి రోగం రోజురోజుకు పెరిగిపోతూంది

భ అల్లాగాండి

మ యీవిడకు ఏ రోగమూ లేదు.

గయ్యాళితనము కాని అని కొంతమంది అంటారు నాకూ కొంచెం అల్లాగే అనుమానం కూడ ఏదయితేనేం కాని, నేను మాత్రం పడే సంసార బాధలు ఒక భగవంతుడికే ఎఱుక తెలియక పెళ్ళిచేసుకుంటారుగాని సంసారంలో ఉండే బాధలు యిన్నీ అన్నీ కావోయి.

భ అల్లాగాండి!

మ నా గోడవకేం గాని! పాపం చాల దూరంనుంచి వచ్చావు కొస్త యీ పూట యిక్కడ భోంచేసి వెళ్ళుమందా మనుకున్నా, యింట్లో యీ గొడవ వచ్చిపోయె

భ భోజనం ఎందుకులెండి! నేను యింకా పిలవవలసినవాళ్ళున్నారు బహుటికి వెళ్ళాలి తప్పకుండా తమరు సకుటుంబ సపరివారంగా పెళ్ళికి రావాలని కోరుతున్నా

ము తప్పకుండా వస్తా నాయనా పెళ్ళికి

భ మరి సెలవు వెడతానండి.

2 వ రంగం

భ భూతలింగం గారూ, భూతలింగం గారూ (తలుపు తట్టుతూ)

భూ ఎవరు వారు వస్తున్నా (తలుపు తీసి) ఎవరు బాబు నువ్వూ!

భ నేను కవిస్వామిగారి మనుమణ్ణి భవిష్యత్తులింగాన్ని

భూ ఓహోహో! నువ్వు కవిస్వామి మనుమడవటోయి ఎంత సుదినం యీ వేళ నా ముఖ్యస్నేహితుడి మనుమ డొచ్చాడే నా యింటికి! ఆహాహా! నాకు నిజంగా ఎంతో సంతోషంగా వుందంటే నమ్మవోయి

భ అదంతా మీ అభిమానం

భూ ఏమిటోయి విశేషాలు చాలా అకస్మాత్తుగా వచ్చావు ఒక వుత్తరం వ్రాయలేకపోయావుటోయి స్టేషనుకు వచ్చి కలుసుకునేవాణ్ణి

భ దానికేం లెండి అసలు విశేష మేమిటంటే, వచ్చే మంగళవారం రాత్రి 12 గం॥ మా స్వగ్రామం మాయాపురంలో నాకు వివాహం జరపడాన్కి నిశ్చయించారు మీరు తప్పక రావాలి మిమ్మల్ని స్వయంగా పిల్చిరమ్మని మా తాతయ్య చెప్పాడు

భూ నువ్వు రావడమే ఒక శుభవార్త అయితే, దీనికి తోడు యీ శుభవార్త తెచ్చావు! నిజంగా ఏం సుదినమోయి! యీ వేళ! ఒసీ! సంతానీ! సంతానీ!

సం ఆ, ఆ, వస్తున్నా.. ఏమండీ పిలిచారేం!

భూ చూసేవుటే! యిత నెవరో ఎరుగుదువా? మనం మాయాపురంలో ఉండేటప్పుడు మన యింటిప్రక్కన కవిస్వామిగారుండేవారు. ఎరుగుదువుగా! పొట్టిగా, నల్లగా, లావుగా, గుండు, ముళ్ళచేతికర్ర, రుద్రాక్షతావళం ఆయనకు జ్ఞాపకం లేదూ!

సం బాగా అన్నారు జ్ఞాపకం లేకేమండి! యింత వర్ణిస్తేకాని తెలియదనుకున్నారా

భూ ఆయన మనుమ డితను భవిష్యత్తులింగం యితనికి పెళ్ళిట మనమంతా పెళ్ళివారం

సం ఏం చేస్తున్నావోయి నువ్వు యిప్పుడు?

భ యీ ప్రక్కనే శూన్యనగరంలో చదువుకుంటున్నాను యింటికి వెడుతూ, దారిలో మిమ్మల్ని పెళ్ళికి స్వయంగా పిల్వమని మా తాతగారు చెపితే యిలా వచ్చాను.

సం నిన్ను చూస్తుంటే ఏదో ఏదో జ్ఞాపకం వస్తుంది నాయనా (కొంచెం గద్గద కంఠంతో) గుండె తఱుక్కుపోతూంటుంది యింతంత బాధలు అనుభవిస్తాననుకోలేదు జీవితంలో. (కొంచెం ఏడుస్తుంది)

భ అదేమండి! అలా బాధపడుతున్నారు

సం ఏముంది నాయనా ఒక్కగాని ఒక్క కొడుకు నీ వయస్సులోవాడు మొన్న యీమధ్యే హఠాత్తుగా చచ్చిపోయాడు పిడుగులా ఉండేవాడు. ఎంతో అందగా వుండేవాడు యింట్లో కడుపుశోకం దహించుకుపోతూంది బాబు! (వెక్కి వెక్కి ఏడుపు)

సం పోనీ, తక్కిన పిల్లలు బ్రతికిఉంటే ఏదో కొంత హృదయశాంతిగా ఉండేది 8 గురు ఆడపిల్లలు పుట్టారు ఒకళ్లు ఐదేళ్లు ఒకళ్లు రెండేళ్లు, యిల్లా పెరిగి చచ్చిపోయారు వాళ్లు బ్రతికుంటే యీపాటికి నీ అంత మనుష్యు లయ్యేవారు నాయనా. (శోకంతో)

భూ యీ సంతాన మరణాలు చూస్తూ చూస్తూ భరించలేకుండా ఉన్నానోయి ఎందుకు పెళ్లిచేసుకున్నానా అనిపిస్తోంది. ప్రక్కని దానిబాధ చూస్తుంటే నా గుండె చెఱువవుతోందంటే నమ్ము నువ్వేకాదు నీలాంటివారి నెవరిని చూసినా "నా పిల్లలు బ్రతికిఉంటే యింతవా రయేవారని" దుద్ధగా ఏడుస్తుంది

భ. అల్లాగాండి పాపం!

సం నిన్ను చూస్తుంటే మా చచ్చిపోయిన పెద్దకొడుకు గబుక్కున జ్ఞాపకం వస్తాడోయి ఏం చెప్పమన్నావు

భూ నిజంగా యీ సంసారబాధలు వర్ణనాతీతం కొని తెచ్చిపెట్టుకున్నట్లుగా ఉంటాయోయి భవిష్యత్తులింగం పాపం చాలాసేపయింది వచ్చి భోజనానిక్కి లేవోయి

భ భోజనానికేం గాని నేను వెడతానండి నేను పిలవవలసినవాళ్లు యింకా వున్నారు పైగా నేను అనమం రేపటికైనా యిల్లుచేరుకోవాలి అందుచేత నేను వెడతానండి మీరు తప్పకుండా వివాహానిక్కి రావాలని మరీ మరీ కోరుతున్నా

భూ సం మంచిది నాయనా, తప్పకుండా వస్తాము

3-వ రంగం

భ వర్తమానలింగం! ఒరే! వర్తమాలింగం (తలుపుతట్టుతూ)

వ వస్తున్నా, (తలుపుతీసి) ఒరే! నువ్వట్రా! భవిష్యత్! రా లోపలికి రా! ఎప్పుడురాక! ఎక్కడనుంచి! ఏమిటి విశేషాలు!

భ ఒక మంచి శుభవార్త తెచ్చానురో! వచ్చే మంగళవారంరాత్రి 12 గం॥ మా స్వగ్రామం మాయాపురంలో నాకు వివాహం చేయడాన్కి నిశ్చయించారు నువ్వు నీభార్య తప్పక నావివాహాన్కి రావాలి

వ: అంత చక్కటి శుభవార్త తెచ్చి అల్లా మెల్లిగా నవ్వుల్తో చెపుతావేరా! అయితే మనకి డిన్నరుమీద డిన్నరు, టీపార్టీలు అన్నమాట

భ మరేమి టనుకున్నావు! నువ్వు

(37-వ పేజీ చూడండి)



జోలపాట

★

ఏడ్వకు ఏడవకు వెర్రి నాతండ్రి
ఏడిస్తే నీకళ్లు నీలాలు కారు
నీలాలు కారితే నినుచూడలేను
పాలైన కారవే బంగారు కళ్ల
పిల్లలకు. పాలోసి పల్లెలకుబంపి
అబ్బాయికి పాలోసి ఆడుకో పంపి
చిన్నారి పొన్నారి చిలుకవే నీవు
చిగురు మామిడిక్రింద చిన్నకోవెలవు
కోవెలా పిల్లల్ని కాకమ్మ తెచ్చీ
కొట్టగా తిట్టగా గారాన పెంచే
రెక్కల్లు రాగాన చెప్పకా పోయె
కాకమ్మ కన్నీరు కడవలై పారె
దోర మామిడిపళ్లు దూరాన గలవు
దాని కట్టివంచిరే అబ్బి మామల్లు

అబ్బాయి మామల్ల ఎటువంటివారు
పట్టు పంచెలవారు పాగాలవారు
రంగుపంచెలవారు అంగీలవారు
గుండు పోగులవారు గుర్రాలవారు
వీరు మా అబ్బాయి మేనమామల్లు
మేనమామల ముద్దు మేలైన ముద్దు'
తాతలకు తాముద్దు తాను అబ్బాయి
అమ్మ పాలడిగితే అందరికి ముద్దు
నట్టింట అబ్బాయి నవ్వితే ముద్దు
తప్పటడుగులు వేస్తె తాతలకు ముద్దు
ఆడుకొనే అబ్బాయి వచ్చెగాజోలు
అందిళ్లు చపుడాయె పందిళ్లలోన
చదువుకొనే అబ్బాయి వచ్చె గాజోలు
సరస్వతి చపుడాయె సావిళ్లలోన ??

సేకరణ: "చంద్ర శ్రీ"



జరిగిన కథ —

1537 వ సంవత్సరంలో ఇంగ్లండురాజైన హెన్రీకి ఎడ్వర్డు అనే కొడుకూ, నిరుపేద జాన్ కాంటీకి టామ్ అనే కొడుకూ ఒకేరోజున జన్మిస్తారు అదేం విచిత్రమోగాని ఇద్దరిదీ ఒకేపోలిక ఒకరోజున టామ్ రాజభవన కేసి వెళ్లగా యువరాజైన ఎడ్వర్డు అతన్ని లోనికి తీసుకుపోయి ఆదరిస్తాడు ఒకరి జీవితం ఒకరు చూడాలనే ఆసక్తితో దుస్తులు మార్చుకుంటారు ఎడ్వర్డు పేదదుస్తుల్లో బైటకురాగానే ప్రజలతన్ని పేదబాలుడుగానే భావిస్తారు అతడు తను యువరాజునంటున్నకొద్దీ అవమానిస్తారు అక్కడ యువరాజువేషంలో ఉన్న టామ్‌ను ఎడ్వర్డే అని అంతా అనుకుంటారు అతడు తను పేదవాడినని చెప్పినా వినరు యువరాజుకే ఎచ్చెక్కినట్లు భావిస్తారు ఈలోగా వృదరాజు హెన్రీ చనిపోవడం యువరాజుగా చెలామణీ అయ్యే టామ్ రాజు కావడం జరుగుతుంది అసలు రాజు ఎడ్వర్డును జాన్ కాంటీ తన కొడుకేనని భావించి బాధిస్తూఉంటాడు అతినిచేతుల్లోంచి ఎడ్వర్డును మైల్స్ హెండన్ అనే వీరయువకుడు రక్షిస్తాడు హెండన్ తండ్రి కోపానికిగురై పదేళ్ల కాలం విదేశాల్లో గడిపినవాడు అతడు ఎడ్వర్డును అనేక అపాయాల్లోంచి తప్పించి తనతో స్వగ్రామం తీసుకుపోతాడు అక్కడ హెండన్ తండ్రి చనిపోవడం, తమ్ముడు హ్యూ ఆస్తికి సర్వాధికారై తిరిగివచ్చిన అన్నను దొంగ అని ఖైదులో వేయించడం జరుగుతుంది జైలులో శిక్ష అనుభవించి హెండన్ ఎడ్వర్డులు తిరిగి లండన్ చేర్తారు అక్కడ దురదృష్టవశాత్తు తిరిగి విడిపోతారు పేద బాలుడైన టామ్ కాంటీకి ఆ సమయానికి పట్టాభిషేక ప్రయత్నాలు జరుగుతుంటాయి ఇక చదవండి

34

ఊరేగింపుకు కొన్ని గంటలు వెనక్కిపోయి, వెస్ట్ మిన్‌స్టర్ చర్చిలో కూర్చుందాం అప్పటికి తెల్లవారు ఝామున నాలుగు గంటలే అయినా మన మక్కడ ఒంటరిగా ఉంటామనే భయం లేదు దివిటీ కాంతులతో చర్చి యావత్తూ

అనువాదం :

శ్రీ

నండూరి రామమోహనరావు

పట్టపగలులాగ ప్రకాశిస్తోంది గ్యా
రీలలో ప్రేక్షకులు క్రమంగా నిం
పోతున్నారు ఈ అవకాశం వదుల
కుంటే మళ్లీ తమజీవితంలో మరో
రాజుగారి పట్టాభిషేకం చూ
భాగ్యం కలుగుతుందో లేదో నని

పట్టాభిషేకానికి ఇంకా ఏడెనిమిది గంటల వ్యవధి ఉన్నా, జనులు ఇప్పటినుంచే రాసాగారు అయితే వీరందరూ భాగ్యవంతులైన మామూలు ప్రజలే కాని ప్రభువుల వర్గంవారు కారు.

గంటలు తాపీగా, కదల్లేక కదల్లేక కదులుతున్నాయి. గ్యాలరీల్లో ఇసక వేస్తే రాలనట్లు ప్రేక్షకులు కిటకిట లాడుతున్నారు. వాతావరణమంతా కుతకుతమని ఉడికిపోతోంది, ఉక్క పోస్తోంది, విసుగు పుడుతోంది, ఇంతముందుగా వచ్చినందుకు లోపల పశ్చాత్తాపపడుతూ ఒకళ్ల మొహాలు ఒకళ్లు చూసుకుంటూ, నిమిషాలు లెక్క పెడుతూ కూర్చున్నారు.

హాలుకు ఉత్తరపు వేపున స్థానాలన్నీ ఖాళీగా ఉన్నాయి, అవి ఇంగ్లండులోని ప్రభువర్గంవారికి ప్రత్యేకించబడినవి వాటికి ఎదురుగా సమీపంలోనే విశాలమైన వేదికఉన్నది. దానిమీద రత్నకంబళాలు పరిచిఉన్నాయి వేదిక మధ్యగా సింహాసనం ఉన్నది సింహాసనం ఎక్కడానికి నాలుగు మెట్లున్నాయి సింహాసనంమీద "స్కోన్" రాతి పలక ఉన్నది మొదట్లో స్కాట్లండు రాజులు ఆ రాతిమీద కూర్చుని పట్టాభిషేకం చేయించుకునేవారు తరవాత అది ఇంగ్లీషు రాజులకు కూడా ఉపయోగింపబడుతూ వచ్చింది. (ఇప్పటికీ ఇంగ్లండు రాజులు ఈ "స్కోన్" రాతిని ఉపయోగిస్తున్నారు.)

ఎలాగైతే నేం కష్టంమీద తెల్లవారింది. దివిటీలు ఆర్పివేయబడ్డాయి సూర్యకాంతి సిగ్గుపడుతున్నట్టు మెల్లిగావచ్చి ఆ విశాల మందిరంలోకి తొంగిచూసింది. ఏడుగంటలు కొట్టారు అప్పటికి ఆ నిశ్శబ్ద మందిరంలో కాస్త సంచలనం ప్రారంభమైంది. ఎందుకంటే ఉత్తరపు వేపున ప్రత్యేకించబడిన స్థానాల్లోకి ఒక ప్రభ్వి ప్రవేశించి ఆసీనురాలైంది ఆమెకు ఒక అధికారి దారి చూపించాడు. మరొక అధికారి జీరాడే ఆమె చేలాంచలాలను పట్టుకుని వచ్చాడు ఆమె కూర్చోగానే అతడు చేలాంచలాలు బహు జాగ్రత్తగా మడిచి సర్దాడు, ఆమె తాలూకు కిరీటం కూడా అవసరం వచ్చినప్పుడు తేలిగ్గా అందుకోడానికి వీలుగా దగ్గరలో ఉంచాడు. (రాజుగారి పట్టాభిషేకం జరిగేటప్పుడు రాజుగారితోపాటు సామంత ప్రభువులుకూడా కిరీటాలు ధరిస్తారు అయితే ఇవి రాజకిరీటం కంటె బాగా చిన్నవి.)


ఈపాటి కప్పుడే ప్రభ్వీమణులు ఒకరివెనుక ఒకరువచ్చి ఉచితస్థానాలను అలంకరించడం జరుగుతోంది. మందకొడిగా, బెంగగాఉన్న వాతావరణం క్షణంలో ఉత్సాహభరితమైంది ప్రభ్వీమణుల చేలాంచలాల రొదలు, వారి వారికి ప్రత్యేకంగా నియమితులైన అధికారుల సంరంభం ఎక్కువైనాయి. కొంతసేపటికి రావలసినవారందరూ రాగా మళ్లీ నిశ్శబ్దం ఆవరించింది. గ్యాలరీల్లోంచి చూసే ప్రేక్షకులకు ఉత్తరపువేపు యావత్తూ రంగు రంగుల సముద్రం లాగుంది, రమారమి ఒక ఎకరం మేరస్థలంలో మానవ పుష్పాలు వికసించినట్టుంది. ఒకళ్లు ధరించిన మాదిరి దుస్తులు మరొకళ్లు ధరించలేదు భూలోకంలో ఎన్నిరకాల రంగులు ఉండడానికి వీలుందో అన్నీ అక్కడే అవతరించాయా అనిపించింది. వారిలో అన్ని వయస్సులవారూ ఉన్నారు వృద్ధస్త్రీలలో మూడవరిచర్డురాజు(1483 సం॥)గారి పట్టాభిషేకం చూసినవారుకూడా కొందరున్నారు. అప్పుడే వన్నె తరగడం ప్రారంభించిన మధ్య వయస్కులు, అతిశయ యౌవనంలో ఉన్న సౌందర్యవతులు, కొత్తగా వికసించిన గులాబి పూల లాంటి ముగ్ధలు ఉన్నారు. కొంచెం పరీక్షగా చూస్తే ప్రతివారూ రత్నహారాలు, ఇతర భూషణాలు అలంకరించుకున్నట్టు కనిపిస్తోంది. ఆ దృశ్యం మనోహరమైనదనడంలో సందేహంలేదు కాని మనం నిజంగా దిగ్భ్రాంతులం కావలసిన సమయం వచ్చింది. అప్పటికి తొమ్మిది గంటలవుతోంది ఆకాశంలో ఇంతవరకూ సూర్యుణ్ణి ఆవరించిన మబ్బులు హఠాత్తుగా విడిపోయాయి. సూర్యకిరణాలు సూటిగా ఉత్తరపువేపు ప్రసరిస్తున్నాయి. కిరణాలు ఒక్కొక్క పంక్తిలోకి ఒక్కొక్కసారిగా ప్రసరిస్తోంటే ఒక్కొక్క రత్నాలగని తళుక్కున ప్రత్యక్షమౌతోంది. ఆ అద్భుత దృశ్య సౌందర్యం చూస్తుంటే చూపరుల్లో అదే పనిగా విద్యుత్తరంగాలు ప్రవహిస్తున్నాయి.

ఎట్టకేలకు పదకొండున్నర అయింది. ఫిరంగులు మోగడంతో రాజుగారి ఊరేగింపు నగరమంతా తిరిగి వెస్టు మిన్‌స్టర్ చర్చికి వచ్చి

(26-వ పేజీ చూడండి)



మంత్రి ముందుగా సవతిచెల్లెళ్ల పాదాలకు స్లిప్పరు తొడిగిచూస్తాడు కాని వాళ్లవి మొద్దు పాదాలవడంచేత, ఎంతప్రయత్నించినా స్లిప్పరుకు సరిపోవు "అయ్యో, ఎంత దురదృష్టవంతులం, యువరాజును పెళ్లాడే అవకాశం పోయింది," అని ఇద్దరూ ఏడుస్తారు ఈలోగా చిట్టెలుకలు పరుగు పరుగునపోయి తంటాలుపడి సిండరెలాను బంధించిన గదితాళం తీస్తాయి సిండరెలా బయటికి వస్తుంది మంత్రి ఆమెను చూసి ఆమెకు కూడా స్లిప్పరు





రెలా”
ర్టూన్‌చిత్రం
విడుదల

తొడిగి చూస్తానంటాడు సవతితల్లి "ఆమె మా ఇంట్లో పనిచేసే దాసీపిల్ల, ఆమెకు తొడగవద్దు," అంటుంది కాని మంత్రి "పెళ్ళియీడులో వున్న ప్రతి అమ్మాయికైనా సరే ప్రయత్నించి చూడవలసిందని రాజుగారు ఆజ్ఞాపించారు," అని సిండరెలాను సమీపిస్తాడు సవతి తల్లి అసూయకొద్దీ మంత్రి కాళ్లకు క్రాస్ వేస్తుంది అతను తూలిపడతాడు పాపం చేతులోవున్న గాజుస్లిప్పరు కాస్తా గచ్చుమీద పగిలి ఊరుకుంటుంది ఇంకెల్లా? యువరాజుతో నృత్యం చేసింది సిండరెలా అవునో కాదో తెల్సుకోడానికి సాధనమేదీ? సిండరెలా గౌనులో భద్రంగా దాచిన రెండో స్లిప్పరు తీసి చూపిస్తుంది మంత్రి బ్రహ్మానందభరితుడై "అమ్మయ్య, బతికాను గాజుస్లిప్పరు పగిలిందని తెలిస్తే రాజుగారు నాతలకూడా పగలగొట్టించేవారే," అనుకుని ఆ స్లిప్పరును సిండరెలాకాలికి తొడుగుతాడు తామరరేకులాంటి సిండరెలా మృదుపాదానికి ఆ స్లిప్పరు కచ్చితంగా సరిపోతుంది వెంటనే ఆమెను మంత్రి కోటకు తీసుకొని పోతాడు చిట్టెలుకలు తమ మిత్రురాలిని విడవలేక విడవలేకకన్నీళ్లతో వీడ్కోలు చెబుతాయి ఆరోజునే సిండరెలాకు యువరాజుకు వైభవంగా పెళ్లవుతుంది చిన్నప్పటినుండి సవతి తల్లి ఇంట్లో కష్టాలుతప్ప సుఖాలెరుగని సిండరెలా యువరాజు ప్రేమను చూరగొని కలకాలం సుఖంగా ఉంటుంది ఇదీ కథ

—బాగుందా?

(23-వ పేజీ తరువాయి)

కట్లు ప్రేక్షకులు గ్రహించారు అయితే రాజుగారికింకా అభ్యంగన స్నానాలు వగైరాలంతా జరగవలసి వున్నందున ఆయన ఇంకా కాస్సేపటికిగాని లోనికి రారు, ప్రేక్షకులకు ఆశాభంగం కలిగినా వారి నేత్రాలకు మరోవ్యాపకం తగిలింది. రాజ్యంలోని ప్రభువులు, జమీందార్లు, సామంతులు, మంత్రులు యథోచిత వేషాల్లో ప్రవేశించారు ఎవరి స్థానాల్లో వాళ్లు ఆసీనులయ్యారు చేతికందుబాటుగా తమ చిన్న కిరీటాలను దగ్గర పెట్టుకున్నారు. ఇక గ్యాలరీల్లో కూర్చున్న సామాన్యుల హడావుడి చెప్పనక్కర్లేదు ఎందుకంటే అయిదువందల ఏళ్లనుండి ఎవరిపేర్లు చరిత్రలో సుప్రసిద్ధాలయినవో ఆ ప్రభువంశీయులను వారు తమ జన్మలో మొదటసారిగాచూస్తున్నారు ఆమధ్యయుగపుదినాలలో అంతకంటె గొప్పఅదృష్ట మేముంటుంది?

కొంతసేపటికి చర్చిఅధికారులు, వారి పరివారంతోసహా విచ్చేసి వేదికపైన ఆసీనులయ్యారు వారి తరువాత రక్షకప్రభువైన హెర్ట్‌ఫర్డు, ఇతర ఉన్నతాధికారులు వచ్చి వేదికమీద కూర్చున్నారు, ఆ వెనుక కవచాలు, శిరస్త్రాణాలు ధరించిన అంగరక్షకులు వచ్చారు

తరవాత కాస్సేపుగాఢ నిశ్శబ్దం. అంతా ఊపిరి బిగపట్టి నిరీక్షిస్తున్నారు హఠాత్తుగా మంగళ వాద్యాల ఉద్రేక పూరితమైన సంగీతం చెలరేగింది టామ్ కాంటీ బంగరు జరీవస్త్రాలు ధరించి ద్వారం దద్దకువచ్చి ఒక్కక్షణం ఆగాడు తరవాత హుందాగా నడుస్తూ వేదిక ఎక్కాడు మందిరంలోని యావన్మంది ప్రేక్షకులు లేచి తలలు వంచి గౌరవం ప్రకటించారు.

తరవాత చాలసేపటివరకూ పట్టాభిషేకానికి సంబంధించిన తతంగం శాస్త్రోక్త ప్రకారంగా జరిగింది అది జరుగుతున్నంతసేపూ టామ్ అదోమాదిరిగా ఉన్నాడు ముఖం క్రమంగా పాలిపోయింది తనదికాని సింహాసనాన్ని తాను అన్యాయంగా ఆక్రమిస్తున్నానని, అసలు రాజుకు ద్రోహం చేస్తున్నానని అతనికి మానసికవ్యథ ఎక్కువైంది

అసలు ముహూర్తం సమీపించింది కాంటర్బరీ మఠం తాలూకు ఆర్చిబిషప్ ఇంగ్లండు రాజుల పురాతన కిరీటంతీసి టామ్ తలకు ఎగువగా రెండు చేతులతో పట్టుకున్నాడు ఆక్షణంలోనే యావన్మంది ప్రభువులు, ప్రభ్వీమణులు తమతమ తురాయి కిరీటాలు తలలకెగువగా పట్టుకున్నారు ముహూర్తానికంక కొన్ని క్షణాల వ్యవధి మాత్రమే ఉంది మంగళ తూర్యారావాలు ఆగిపోవడంచేత మందిరంలో నిశ్శబ్దం పేరుకుంది.

ఆసమయంలో ఒక వింత వ్యక్తి రంగంమీదికి వచ్చాడు అతడు గేటు దాటి, ఆవరణదాటి, ద్వారపాలకులను దాటి ఎప్పుడు, ఎల్లా లోపలికి వచ్చాడో ఎవరూ చూడలేదు అందరూ పట్టాభిషేకం గొడవలో నిమగ్నులైతే ఆవ్యక్తిని గమనించనేలేదు అతడొక బాలుడు, తలకు టోపీగాని, కాళ్లకు జోళ్లుగాని, వంటిమీద సరియైన బట్టలుగాని లేవు అతడు వేదికను సమీపించి ఠీవిగా చెయ్యెత్తి ఇలాగన్నాడు

“ఇంగ్లండుకిరీటాన్ని ఆ మోసగాని తలపై పెట్టవద్దు ఇది రాజాజ్ఞ! నేను మహారాజును!”

సభ్యులు ఎలా ఉన్నారో అలాగే స్తంభించి పోయారు వెంటనే తెలివితెచ్చుకో గలిగిన కొందరు బాలరాజుమీద మొరటుగా చేతులువేశారు, అవతలకు లాక్కుపోవడానికి కాని టామ్ కాంటీ సింహాసనంమీంచి ఒక్క ఉదుటున లేచి ముందుకు వచ్చాడు హాలంతా మారుమ్రోగేట్లు సంతోషంతో అరిచాడు

“ఆయన్ని వదిలిపెట్టండి ఆయనే మహారాజు”

సభ్యులుకొయ్యబారి పోయారు. కొందరు తెప్పరిల్లి ఒకళ్ల మొహాలు చూసుకున్నారు తరవాత రంగమధ్యంలోఉన్న బాలరాజు, టామ్ కాంటీల వంక పులుకు పులుకున చూశారు ఎవరికీ పరిస్థితి బోధపడలేదు కొందరికి తాము జాగ్రదవస్థలో ఉన్నదీ, స్వప్నావస్థలో ఉన్నదీ అంతుపట్టలేదు రక్షకప్రభువు కాస్సేపటికి ఆశ్చర్యావస్థనుండి తేరుకుని అధికార స్వరంతో ఆజ్ఞాపించాడు

“మహారాజును లక్ష్యం చెయ్యకండ ఆయనకు మళ్లీ ఉన్మాదం ఆవహించింది ఆవెధవని పట్టుకుని సంకెళ్లు వెయ్యండి”

రాజభటులు బాలరాజును మళ్లీ చుట్టుముట్టారు కాని టామ్ హాలు దద్దరిల్లేట్టు అరిచాడు.

“ఆయనే మహారాజు. ఆయన

వంటిమీద చెయ్యివేసినవాడితల ఎగిరిపోతుంది!"

భటులు వెనక్కి తగ్గారు. సభ్యులు పక్షవాతంవచ్చిన వాళ్లల్లే నిస్తబ్ధులై, నోట మాటరాక నుంచుండిపోయారు. ఈ అసాధారణ, విపరీత విపత్కర పరిస్థితిలో ఏం చేయాలో ఎవరికీ తోచలేదు. బాలరాజు మాత్రం ధైర్యంగా, ముందు కడుగులు వేస్తున్నాడు అతడు వేదిక నెక్కగానే టామ్ కాంటీ పరుగున వెళ్లి మోకరించాడు సంతోషం చిందులాడే ముఖమెత్తి బాలరాజును చూస్తూ,

"ఓ రాజా! ప్రభూ! క్షమించండి టామ్ కాంటీని. మీ రాజ్యం మీరే తీసుకోండి. మీ కిరీటం మీరే ధరించండి," అన్నాడు.

రక్షకప్రభువు బాలరాజును తీక్షణంగా చూశాడు. చీల్చి చెండాడాలన్నంత కోపంతో చూశాడు. కాని ఉన్నట్టుండి కోపమంతా మాయమైంది, ఆయన కళ్లలో ఇప్పుడు ఆశ్చర్యం కనిపిస్తోంది. ఆశ్చర్యం ఎక్కువౌతున్న కొద్దీ కళ్లు పెద్దవవుతున్నాయి దగ్గర్లో ఉన్న మిగతా ఉన్నతాధికారులు కూడా ఇదే పరిస్థితిలో తల మునకలౌతున్నారు. వారు ఆశ్చర్యపడటానికి, వెర్రిమొహాలెయ్యడానికి పాకకు లీపాటికే కారణం గ్రహించి వుంటారు. ప్రతివారినీ ఒకటే ప్రశ్న పెద్ద పర్వతమంత ప్రశ్న ఎదుర్కొన్నది· "అరె! ఇందులో ఎవరు అసలురాజు? ఇద్దరూ ఒకే మాదిరిగా ఉన్నారే?"

రక్షకప్రభువు రెండు నిమిషాలు తీవ్రాలోచన చేశాడు చివరికి ఆముదం తాగిన మొహం పెట్టి అన్నాడు·

"ఇదుగో బాలుడా! నేను కొన్ని ప్రశ్నలడగదలుచుకున్నాను. జవాబు లిస్తావా?"

"తప్పకుండా. మీ ఇష్టంవచ్చిన ప్రశ్న లడగవచ్చు."

హెర్ట్‌ఫర్డ్ బాలరాజును చాలా ప్రశ్నలడిగాడు దర్బారును గూర్చి కీర్తిశేషుడైన ఎనిమిదో హెన్రీని గూర్చి, వేల్సు యువరాజు, ఎలిజబెత్, మేరీలను గూర్చి ప్రశ్నలు వర్షించాడు. బాలరాజును బోల్తా కొట్టించాలని చిక్కుప్రశ్నలనేకం వేశాడు. అన్నిటికీ బాలరాజు నిర్భయంగా, జంకూ గొంకూ లేకుండా సరియైన సమాధానాలిచ్చాడు. రాచనగరులో ఏగది ఎక్కడున్నదీ, ఏ గదిలో ఎవరుండేది అన్నీ నిర్దుష్టంగా చెప్పాడు

'చాలా తమాషాగా వుంది! వింతగా ఉంది! నమ్మడానికి శక్యం కానంత విచిత్రంగా ఉంది!' అంతా ఈమాటే అన్నారు, విన్నవాళ్లంతా దీన్ని అంగీకరించారు. ఆఖరికి హెర్ట్‌ఫర్డుకూడా "నిజమే గమ్మత్తుగానేఉంది, ఈ బాలుడికి, అందులో పేలికలు ధరించిన ఈ పేదవాడికి రాచనగరులోని విషయాలన్నీ ఎలా తెలిశాయి చెప్మా," అని గొణిగాడు. కాని వెంటనే బిగ్గరిగా అన్నాడు·

"నువ్విచ్చిన జవాబులు సరిగ్గానే ఉన్నాయి. కాని మా మహారాజు కూడా ఆ విషయాలు తెలుసు. అందుచేత ఇవి ఋజువులు కావు"

ఇంకా తన్ను మహారాజని అంటున్నందుకు టామ్ కాంటీ విచారించాడు ఇక ఎన్నటికీ సత్యం బయట పడదేమోనని నిరాశ చెందాడు. సభికులు కూడా హెర్ట్‌ఫర్డ్ మాటలతో ధైర్యం తెచ్చుకుని టామ్ కాంటీయే తమ రాజనే అభిప్రాయంలో స్థిరపడ్డారు.

"ఈసమస్య ఇలా అపరిష్కృతంగా ఉండడం రాజ్యానికి క్షేమం కాదు. దేశంలో విభేదాలు, కలహాలు రేగవచ్చు. కనుక దీన్ని మొగ్గలోనే తుంపెయ్యాలి," అని ఆలోచించాడు హెర్ట్‌ఫర్డ్ ప్రభువు. పక్కకు తిరిగి,

"సర్ థామస్! ఈ ద్రోహిని అరెస్టు చెయ్యండి-ఊహూ ఆగండి," అని బుర్ర గోక్కున్నాడు. ఏదో మహత్తరమైన, అప్రతిహతమైన ఆలోచనతట్టినట్లు మొహంపెట్టాడు. ప్రత్యర్థికేసి తిరిగి ప్రశ్నించాడు. ఈ ప్రశ్న ఫిరంగిగుండులా పని

చేస్తుందని, సమస్య కాస్తా సవ్యంగా విరగడైపోతుందని భావించాడు.

"రాజముద్ర ఎక్కడుంది? దీనికి జవాబు చెప్పే ఎవరు నిజంగా వేల్సు యువరాజయితే వారే దీనికి సమాధానమివ్వగలరు. ఈ చిన్న ప్రశ్న మీద ఒక సింహాసనం యొక్క, రాజ వంశం యొక్క భవిష్యత్తు ఆధారపడి ఉంది"

ఇది ముమ్మాటికీ అద్భుతమైన ఆలోచన అలాగని సభికులు యావన్మందీ అంగీకరించారు. హెర్ట్‌ఫర్డ్ ప్రభువు తెలివితేటల్ని మెచ్చుకుంటూ "ఓహో" అంటే "ఓహో" అన్నారు. నిజమే; రాజముద్ర ఎక్కడుందో అసలు యువరాజుకు తప్ప మరెవ్వరికీ తెలీదు ఈ మోసగాడెవడోగాని ఎవరిదగ్గరో పాఠం బాగా నేర్చుకున్నాడు రాచనగరులోని రహస్యాలన్నీ బట్టీపట్టాడు కాని ఈ ప్రశ్నకు సమాధానం చెప్పమను, దీనికి వీడు కాదు గదా, వీడికి పాఠం నేర్పిపంపిన గురువు కూడా సమాధానం చెప్పలేడు ఈ విధంగా పెద్దమనుషులంతా తల పోస్తున్నారు. అసలు ఈ ప్రశ్న వినగానే "మోసగాడు" రారెత్తి పారిపోవడానికి ప్రయత్నిస్తాడని, లేక కాళ్లు పట్టకుని క్షమాపణ కోరుతాడని ఆశించారు. కాని అలాంటిదేమీ జరగలేదు. బాలరాజు నిబ్బరంగా నుంచుని, ధైర్యంగా సమాధానమివ్వడం చూసి నిర్ఘాంతపోయారు.

"ఈ ప్రశ్నలో మీరనుకున్న కష్టమేమీ లేదు," అన్నాడు బాలరాజు తరవాత సెంట్ జాన్ ప్రభువుకేసి తిరిగి ఆజ్ఞాపించాడు:

"సెంట్ జాన్! కోటలో నా శయ్యాగారానికి వెళ్లు ఆగది నీకు తెలిసినంత బాగా మరెవరికీ తెలియదు. తలుపు తెరవగానే ఎదురుగా ఎడమచేతివేపు మూల నేలకు దగ్గరగా ఒక మీట ఉంటుంది దాన్ని నొక్కు. వెంటనే ఒక అర బయటికి వస్తుంది. ఆ అర అక్కడున్నట్టు, నాకూ, అది తయారు చేసిన శిల్పికీ తప్ప మరో మానవ మాత్రుడికి కెవడికీ తెలియదు. అర తెరుచుకోగానే నీకు కనిపించేది రాజముద్రే. అదిపట్టుకు చక్కా రా"

ఈ ఉపన్యాసం సభికుల్ని మరింత చకితపరిచింది కాస్తయినా తడబడకుండా వేల్సు యువరాజు గదిలోని రహస్యపు అరను పేర్కోవడమే గాకుండా, అంత మందిలో కలిసిపోయి నుంచున్న సెంట్ జాన్ ప్రభువును గుర్తించడం, పేరు పెట్టి పిలిచి ఆజ్ఞాపించడం కూడా వారికి ఆశ్చర్యం కలిగించింది సెంట్ జాన్ ప్రభువు బాలరాజు ఆజ్ఞ వినీ వినగానే అలవాటు ప్రకారం తలవంచి నమస్కరించి బయల్దేరబోయాడు కాని ఆ బాలుడు "మోసగాడు" అన్న సంగతి జ్ఞాపకం వచ్చింది గావును, అతని ఆజ్ఞ పాటించినందుకు సిగ్గుపడి ఆగిపోయాడు. టామ్ కాంటీ ఆయన వంక తీక్షణంగా చూసి గద్దించాడు.

"ఏమిటి సందేహిస్తారేం? మహారాజు ఆజ్ఞ వినబడలేదా? తక్షణం వెళ్లండి."

సెంట్ జాన్ ప్రభువు మళ్ళీ వంగి నమస్కరించాడు–ఆ నమస్కరించడం చూసి కొందరు తమలో తాము నవ్వుకున్నారు, కొందరు యుక్తియుక్తంగా వున్నదని అభినందించారు. ఎందుకంటే బాలరాజు టామ్‌కాంటీలలో ప్రత్యేకంగా ఎవర్నీ ఉద్దేశించి ఆయన నమస్కరించలేదు అవును మరి, ఎవరు అసలు రాజో తేలలేదాయెను! అందుచేత వారిద్దరికీ మధ్య ఉన్న తటస్థ ప్రాంతానికి దణ్ణంపెట్టి వెళ్లాడు

ఈ పాటికి సభ్యుల్లో పలువురికి పీలికలు ధరించిన బాలుడే అసలు రాజని దృఢాభిప్రాయం కలిగింది టామ్ కాంటీ చుట్టూ ఉన్న అధికారులు తమకు తెలియకుండానే కదిలి బాలరాజుదగ్గరకు పోయి నుంచున్నారు టామ్ కాంటీని అందరూ వదిలేశారు అతడుఒక్కడే నుంచున్నాడు

కొంతసేపు ఇలా నిరీక్షణలో గడిచింది సెంట్ జాన్ ప్రభువు పరుగెత్తుకుని వచ్చాడు ఆయన వేదిక వద్దకువచ్చి ఆగి, ఒక్కనిమిషం ఆయాసం తీర్చుకుని, ఈ సారి నిస్సందేహంగా టామ్ కాంటీకే నమస్కారం చేశాడు

"ప్రభూ! రాజముద్ర అక్కడ లేదు!"

వెంటనే బాలరాజు చుట్టూ నిలుచున్న సభికులు మశూచికపు రోగినో, కుష్ఠురోగినో చూసి భయపడి వెనక్కి తగ్గినట్టు వెనుకంజ వేశారు. మరునిమిషంలో బాలరాజు ఒంటరివాడై పోయాడు. అతన్ని ఆపళంగా మింగెయ్యాలన్నంత ఆగ్రహంతో కదలాడిపోతూరు సభ్యులు రక్షక ప్రభువు భయంకరంగా గర్జించాడు.

"ఆ వెధవని వీధుల్లోకి విసి

రెయ్యండి. చావగొట్టి ఊళ్లోంచి తరిమెయ్యండి "

అంగరక్షకులు బాలరాజుకేసి అడుగువేశారు. కాని టామ్ కాంటీ వారిని తిరిగి వారించాడు"

"ఆగండి. ప్రాణాలమీదకి తెస్తే ఉంటే ఆయన్ని సమీపించకండి "

హెర్ట్‌ఫర్డు తెల్లబోయాడు. సెంట్‌జాన్ ప్రభువు నడిగాడు :

మీరు బాగా వెదికారా? చెయ్యిపెట్టి కెలికి చూశారా? ఆశ్చర్యంగా ఉన్నదే? రాజముద్ర అంటే నలుసులాంటిది కాదే? శుభ్రంగా ఇంతలావున, ఇంతపొడుగున బంగారపు బిళ్లతో ఉంటుంది గదా? అది ఆ అరలోనే ఉంటే ఎందుకు కనిపించకుండా పోతుంది?—"

టామ్ కళ్లు పెద్దవిచేసి ముందుకురికాడు. "ఓర్! అదేనా, రాజముద్రఅంటే? ఆబంగారపు బిళ్లపై అక్షరాలు, నగిషీ చెక్కడు ఉంటాయికదూ? అదేనా? అదెక్కడుందో నాకు తెలుసు. అదిఫలానా మాదిరిగా ఉంటుందని మీరిదివరకే వర్ణించిఉంటే నేనప్పుడే చెప్పేవాణ్ణే సరే,ఇదీ ఒకందుకు మంచిదే. అదెక్కడున్నదో నాకు తెలుసు కాని మొదటగా దాన్నక్కడ పెట్టింది నేనుకాదు——"

"మరెవరు మహారాజా !" అన్నాడు హెర్ట్‌ఫర్డు

"అరుగో, మీ ఎదురుగా నుంచున్నారే, ఇంగ్లండుకు అసలు రాజు-ఆయన. ఆయన తనంతట తానే చెబుతారు మీకు రాజముద్ర ఎక్కడుందో మహారాజా! ఆలోచించండి జ్ఞాపకం తెచ్చుకోండి ఆ రోజున జరిగినదంతా. మీరు నా పేలికలు ధరించి గేటు కాపలావాణ్ణి శిక్షించడానికి బయటికి వెళ్లారు. వెళ్లేముందు రాజముద్రతీసి ఒకచోట భద్రంగాదాచి మరీ వెళ్లారు "

హాల్లో చైతన్యం యావత్తూ స్తంభించింది సభికులు వళ్లంతా చెవులు చేసుకుని వింటున్నారు. బాలరాజు పాపం తలవంచుకుని ఆలోచిస్తున్నాడు. ఆరోజున జరిగిన సంఘటనలన్నీ జ్ఞాపకం చేసుకుంటున్నాడు కాని అసలు సంఘటన మాత్రం ఎంత ప్రయత్నించినా గుర్తుకు రావడంలేదు. అది గుర్తువస్తే అతడు సింహాసన మాక్రమిస్తాడు, లేకపోతే వీధుల్లో బిచ్చమెత్తుకుంటాడు క్షణాలు గడిచిపోతున్నాయి. అందరూ ప్రాణాలు ఉగ్గబట్టుకుని బాలరాజువంకే చూస్తున్నారు. చివరికతడొక దీర్ఘనిశ్వాసం విడిచాడు లాభంలేదన్నట్టు. వణుకుతున్న . పెదవులతో, నిస్పృహతో ఇలాగన్నాడు.

"ఉహూ. రాజముద్ర ఎక్కడ పెట్టానో జ్ఞాపకం రావడంలేదు. కాని సభికులారా! ఒకటి మాత్రం చెప్పగలను. మీ అసలురాజు ఇంత చిన్న పరీక్షకు నిలవలేక పోయాడని మీరు నన్ను సింహాసనచ్యుతుణ్ణి చేయవచ్చు - నేను నిస్సహాయుణ్ణి గనక దాన్ని వారించలేను కాని—"

"అయ్యయ్యో, ఏమిటిది రాజా! తొందరపడకండి, సావధానంగా ఆలోచించండి," అని టామ్ అరిచాడు భయకంపితుడై. "ఇంకా మించిపోలేదు. నాకంఠంలో ప్రాణం ఉండగా మించి పోనివ్వను కూడా. నేచెప్పేది జాగ్రత్తగా వినండి. ఆరోజు ఉదయం మళ్లీ మీ కళ్లకు కట్టేట్లు చెబుతాను మనం చాల సేపు కబుర్లు చెప్పకున్నాం-నేను నా అక్కలైన నాన్, బెట్‌లను గూర్చి చెప్పాను-మా బామ్మ మా నాన్న నన్నెల్లా హింసించే వారో చెప్పాను—ఆఫల్ కోర్టులో నామిత్రులతో కలిసినేనాడే ఆటలను వర్ణించాను-గుర్తువచ్చిందికదూ. ఆ,సరే. జాగ్రత్తగా వినండి. నాకు భోజనం, ద్రాక్షరసం అవీ తెప్పించారు. సేవ



కుక్క దగ్గరుంటే తినడానికి సిగ్గు పడతానేమోనని వారిని పంపించి వేశారు—"

టామ్ ఈ రీతిగా వర్ణించుకు పోతున్నాడు, బాలరాజు అవునవు నంటూ తల ఊపుతున్నాడు, వీరిద్దరి వ్యవహారం చూసి సభ్యులు వెర్రి మొహాలేసుకుని గుడ్లు మిటకరిస్తున్నారు టామ్ చెప్పేకథ నిజంగా జరిగినట్టే అనిపిస్తోంది వారికి కాని పేదబాలుడు, వేల్సుయువరాజు కలుసుకోవడం ఎలా సంభవమైందా అనేదే తేలడంలేదు

"సరదాగా మనిద్దరం ఒకరిబట్టలు ఒకరం తొడుక్కున్నాం - ఇద్దరం అద్దంముందు నుంచున్నాం-అప్పుడు తెలిసింది మన మిద్దరం ఒక్కటే పోలికఅని మీరన్నారు, 'మన్నెవరన్నా చూస్తే బట్టలమార్పు జరిగినట్టేఅనుకో' రని తరవాత నాచేతి మీద గాయం చూశారు-చూడండి ఆగాయం ఇంకా నయంకాలేదు-దాన్ని చూడగానే మీరు క్రుద్ధులై లేచి ద్వారపాలకుణ్ణి శిక్షించడానికై బయటికి పరిగెత్తారు - బల్లమీద మీకు-అదేమిటి, ఆ రాజముద్రో ఏదో - అది కనిపించింది - దాన్నెక్కడ దాచాలా అని అటూ ఇటూ చూశారు-చివరికి దాన్ని—"

"ఆ ఆగు నేను చెబుతాను-" అని అరిచాడు బాలరాజు "సెంట్ జాన్! వెళ్లు ఈసారి వట్టిచేతుల్తో వచ్చావంటే ఊరుకోను గోడకు తగిలించిన కవచం ఉందే-దాంట్లో వెనుక రాజముద్ర తప్పకుండా కనిపిస్తుంది"

"రైట్! రైట్! అంతే, అక్కడే! బలే-' టామ్ కాంటీ పవిత్రమైన చర్చిలో, పట్టాభిషేక సభలో ఉన్నానన్న మాటకూడా మర్చిపోయి సంతోషంతో గంతులు వేశాడు "ఇంగ్లండు సింహాసనం మీదె ఈ విషయం కాదని వాదించేవాణ్ణి నాలుక తెగ్గోసినా పాపం ఉండదు సెంట్ జాన్ ప్రభూ త్వరగా పరిగెత్తండి-ఊ—"

సెంట్ జాన్ మళ్ళీ తటస్థ ప్రాంతానికి మోకరించి పరిగెత్తాడు హాల్లో గొడవ ఎక్కువైంది కొన్ని లక్షల తేనెటీగలు ఝుమ్మని మోత చేస్తుంటే ఎలా ఉంటుందో అలావుంది ఎందుకంటె ఒకడు మాట్టాడేది మరొకడికి వినబడడం లేదు అబ్బబ్బ, ఒకటే గోల!

తిరిగి సెంట్ జాన్ ప్రభువు చర్చి మందిరంలోకి అడుగుపెట్టేవరకూ ఈగోల తగ్గలేదు సెంట్ జాన్ చేతిలో రాజముద్ర ఎత్తిపట్టుకుని పరుగు పరుగున వచ్చాడు వెంటనే భూకంపం వచ్చినంత ఉపద్రవంగా,

"అసలు రాజుకూ జై! ఎడ్వర్డు ట్యూడర్ కూ జై!" అని జయ ధ్వానాలు మిన్ను ముట్టాయి అయిదు నిమిషాలసేపు ఈ జయ ధ్వానులతోనూ, మంగళ తూర్య ఘోషలతోనూ చర్చిభవనం ఊగులాడింది ఎడ్వర్డుముఖం వికసించింది తన హక్కులు గుర్తింపబడినందుకు సంతోషంతో, గర్వంతో వేదికమీది కెక్కి నిలబడ్డాడు ప్రభువులందరూ అతనికి మోకరించారు

టామ్ కాంటీ అన్నాడు "రాజా! నా పేలికలు నాకిచ్చి వెయ్యండి మీ దాసుడు తెలియక తప్పుచేస్తే మన్నించడి"

అప్పటికే హెర్ట్ ఫర్డు ప్రభువుకు తన కర్తవ్యం జ్ఞాపకం వచ్చింది గావును, ఆజ్ఞాపించాడు



"రాజవేషంలో ఉన్న ఈ మోసగాణ్ణి తీసుకుపోయి లండన్ గోపురంలో ఖైదు చెయ్యండి

కాని అసలు రాజు వారించాడు

"తప్పు తప్పు. అలాగనకండి టామ్ కాంటీ సహాయం చెయ్యక పోతే నా కిరీటాన్ని శాశ్వతంగా కోల్పోయివుండే వాణ్ణి అంతే కాదు మామా! నువ్వు ఈ పేదబాలుడి పట్ల కృతఘ్నుడి వౌతున్నావు నిన్ను సోమర్సెట్ సామంతుడుగా చేశాడనివిన్నాను అతని రాజత్వం పోయింది గనుక, దానితోపాటు నీసామంతత్వం కూడా రద్దవుతుంది నువ్వు వట్టి ప్రభువుగానే ఉండి పోతావు ఏం నిజమేనా?"

ఈ మందలింపుతో రక్షక ప్రభువు సిగ్గుపడి, తల దించుకుని వేదిక వెనక్కి పోయాడు

"టామ్! రాజముద్ర ఎక్కడ దాచిందీ నేనే మర్చి పోయినప్పుడు నీకెల్లా జ్ఞాపకం ఉంది?" అని కొత్త రాజు అడిగాడు

"నేను దాన్ని చాలాసార్లు ఉపయోగించాను మహారాజా!"

"ఉపయోగించావా? మరి ఎక్కడుందో చెప్పలేక పోయావట గదా?"

"అవును. రాజముద్ర రాజముద్ర అన్నారుగాని అదెలా వుంటుందో వారు చెప్పలేదు, దాని ఉపయోగమేమిటో నాకసలు తెలీదు. అదే రాజముద్రఅని నాకెలా తెలుస్తుంది?"

"తెలియకుండా మరి ఎలా ఉపయోగించావు?

టామ్ బుగ్గలు ఎర్ర పడ్డాయి. బుంగమొహం పెట్టుకుని బిత్తర చూపులు చూశాడు

"ఫరవాలేదు, భయపడకుండా చెప్పు ఏం చేసేవాడివి ఇంగ్లండు రాజ ముద్రతో?"

టామ్ కొంత సేపటివరకూ సందేహించాడు. చివరికి నత్తుతూ జవాబిచ్చాడు.

"శీంబాదం కాయలు కొట్టుకునే వాణ్ణండీ—"

పాపం తన సమాధానం ఇంత ఉపద్రవమైన నవ్వు పుట్టిస్తుందని టామ్ అనుకోలేదు. బ్రహ్మాండమైన వరదవలె హోలు హోలంతా సభికుల నవ్వుతో నిండి పోయింది. టామ్ కాంటీయే అసలు రాజని ఎవరి మనస్సులో నైనా సందేహ లేశం ఉంటే ఈ సమాధానంతో అది తుడుచుకుపోయి ఉంటుంది.

ఈలోగా టామ్ బుజాలమీద నుంచి పట్టాభిషేక వసనాలు తొలగించబడి ఎడ్వర్డు బుజాలమీదకి బట్వాడా చేయబడ్డాయి- పేలికలు కనిపించకుండా జాగ్రత్తగా కప్పారు. పట్టాభిషేకపు తతంగం మళ్ళీ మొదటినుండీ ప్రారంభించ బడింది. మంగళ వాద్యాలు దిక్కులు పిక్కటిల్లేట్లు మ్రోగుతుండగా అసలు రాజు ఎడ్వర్డు ట్యూడర్ కు కిరీటం అలంకరించారు. కోటమీది ఫిరంగులు ఈ శుభవార్తను లండన్ నగరమంతటా ప్రకటించాయి.

(ఇంకావుంది)

ఖండపతి

పూర్వకాలంలో విక్రమదేవుడు అనే చక్రవర్తి మన దేశాన్ని పాలించాడు. ఆ రాజు మహా బలవంతుడు. విక్రమదేవుడు తన రాజ్యాన్ని 56 ఖండాలుగా చేసి ఒక్కొక్క ఖండాన్ని ఒక్కొక్క 'ఖండపతి' చేతికిచ్చాడు. ఆ 56 గురు ఖండపతులూ తమ తమ ప్రజలను న్యాయంగా పాలిస్తూ విక్రమదేవుడికి లొంగి ఉండేవారు.

ఇల్లా ఉంటూ ఉండగా ఘూర్జర దేశాన్ని పాలించే ధర్మదేవుడు అనే ఖండపతి చాలా తెలివైనవాడనీ, ఎంత కఠినమైన తగువునైనా చక్కగా పరిష్కారం చేసేస్తాడనీ, చాలా న్యాయంగా పాలిస్తున్నాడనీ విక్రమదేవుడికి తెలిసింది. ఆ ఖండపతి నిజంగా ధర్మరాజేనని దేశమంతా పేరు మోగిపోయింది. ఈ విషయం తెలియగానే ఆ ధర్మదేవుడెంత తెలివైనవాడో పరీక్షిద్దామని చక్రవర్తి అనుకున్నాడు. వెంటనే వేషం మార్చేశాడు. ఒక మామూలు వర్తకుడి వేషం వేసుకుని, కొంత డబ్బు తీసుకుని, ఒక గుర్రంమీద ఎక్కి ఘూర్జర దేశానికి బయలుదేరేడు.

ఆ దేశం రాజధాని నగరంచుట్టూ పెద్ద ప్రహరీగోడ ఉంది. తూర్పున పెద్దగేటు ఉంది. విక్రమదేవుడా గేటు దగ్గిరికి వచ్చాడు. ఆ దారికి మధ్యగా ఒక ముష్టివాడు కూర్చుని ఉన్నాడు. పాపం! వాడు కుంటివాడు కూడానూ. ఈ చక్రవర్తిని చూసి, ఏదైనా ధర్మం చేస్తాడని ఆశపడి "బాబూ! ఓ కాని ధర్మం చెయ్యండమ్మా!" అని దీనంగా మొహం పెట్టి, చెయ్యి జాపేడు. విక్రమదేవుడు జేబులోనుంచి ఒక సువర్ణం, (ఒక బంగారు నాణెం) తీసి ఆ ముష్టివాడి చేతులో పడవేశాడు.

అంతకుముందెప్పుడూ ఆ ముష్టివాడు అల్లాంటి సువర్ణాన్ని కళ్లతో చూడలేదు. అందుకని చాలా ఆశ్చర్యపడి, రాజుకి సాగిలపడి మొక్కేడు.

"సువర్ణం చేతిలో పడ్డా కానీ ఇంకా లేవవేం? ఇంకేం కావాలీ?" అన్నాడు చక్రవర్తి.

రచన

శ్రీ పెద్దింటి రామస్వామిశాస్త్రి

"ఒక్క చిన్న మనవి బాబయ్యా! ఊళ్లోకెళ్లి, బజారులో కూర్చుని, అడుక్కుందామని ఉంది."

"అయితే నన్నేం చెయ్యమంటావ్?"

"నేను కుంటోణ్ణికదు బాబూ! దేకుతూ వెళ్తే ఏ బండీఐనా మీద నుంచి వెళిపోతుందని భయంగా ఉంది. మీరు కొంచెం దయఉంచి..." అని ముష్టివాడు నసిగేడు.

"నిన్ను బజారులో దిగపెట్టేపని కూడా నాకే వప్పచెప్పేవూ? భేష్!" అని రాజు కిందకిదిగి, కుంటివాణ్ణి గుర్రంమీద ఎక్కించి, తను గుర్రంపక్కనే నేలమీద నడుస్తూ, ఒక చేత్తో కళ్లెం ఇంకో చేతితో కుంటివాడి జబ్బ పుచ్చుకుని చాలా జాగ్రత్తగా గుర్రాన్ని నడిపించాడు. నడిబజారులోకి వచ్చాక "ఊ! ఇంక దిగు బజారులోకి వచ్చాం" అన్నాడు రాజు.

"ఎందుకూ దిగడం?"

"ఎందుకేమిటీ? నీతో కూర్చుంటాననుకున్నా వేమిటీ? నేను త్వరగా వెళ్లిపోవాలి. పని ఉంది" అన్నాడు రాజు.

"పనిఉంటే వెళ్లు. నా గుర్రం మీదనుంచి దిగడం ఎందుకూ?"

ఆ మాటలకి రాజుకి ఆశ్చర్యమూ కోపమూ కూడా వచ్చాయి. "నీ గుర్రం ఏమిటీ? నీ కేమైనా మతి ఉండే మాట్లాడుతున్నావా?"

"మతిఉంది కనకనే ఈ గుర్రం నాది అంటున్నాను."

"రాజుదగ్గర ఫిర్యాదు చేస్తాను జాగర్త!" అని బెదిరించాడు విక్రమదేవుడు.

"రాజు దగ్గిర కాదు. దేవుడి దగ్గర చెప్పుకో. ఎవడికీ భయం? రాజు నా పక్షమే తీర్పుచెప్తాడు."

"గుర్రం నాదయినప్పుడు నీపక్షం ఎల్లా తీర్పుచెప్తాడూ?"

"ఓహో! ఈమాత్రం ఆలోచించలేకపోయావన్న మాట ... నావి కుంటికాళ్లు ఒక్క అడుగుకూడా నడవలేను కదా? అందుకని, నాకు గుర్రం చాలా అవసరం. మరి నీవో? చక్కటి బలమైన కాళ్లు. ఎంత దూరమైనా చిటికెలో నడిచేస్తావు. అందుకని నీకు గుర్రం అవసరంలేదు. ధర్మదేవుడు మనిద్దరినీ

చూసి ఏమనుకుంటాడూ? నీకన్న నాకు గుఱ్ఱం చాలా అవసరం కనక తప్పకుండా ఈగుఱ్ఱం నాదేఅనుకుని నాపక్షం తీర్పుచెప్తాడు ఇప్పుడైనా తెలిసిందా?" అన్నాడు కుంటివాడు


రాజు ఆ ముష్టివాడి తెలివికి ఆశ్చర్యపోయాడు "అయితే మీ రాజు చాలా ధర్మాత్ముడంటారు కదా? ఇదే నా ధర్మం అంటే?"

"ఓ వెఱ్ఱివాడా! నీకు ప్రతి చిన్న విషయంకూడా చెప్పవలసి వస్తోందేం? చిన్న పిల్లాడికి చెప్పినట్లు ఊఁ! మా రాజు న్యాయస్థుడనే అనుకో కాని ఈమాటు మాత్రం గోల్తాపడి పోతాడు తప్పదు" అన్నాడు కుంటివాడు

"వెతుకుతూన్న తీగ కాళ్లకి తగిలినట్లయింది బలే! ఈధర్మదేవుడిని పరీక్షించడానికి ఇదే సమయం ఏ విధంగా తీర్పుచెప్తాడో చూస్తాను" అని మనస్సులో అనుకుని "అయితే రాజుగారి దగ్గరకు నడు నీ పనిచెప్తా" అని విక్రముడు చెప్పి ఆ కుంటివాణ్ణి, గుఱ్ఱాన్ని తీసుకుని ధర్మదేవుడి దగ్గరకు వెళ్లేడు

రాజు సింహాసనం మీద కూర్చుని ఉన్నాడు అంతకుముందే అక్కడికొక కసాయివాడూ, తెలుకులవాడూ తగవు తీర్చుకోడానికి వచ్చేరు ముందుగా కసాయివాడు రాజుకి ఎదురుగా వచ్చి, వంగిరక్తపు మరకలున్న చేతులతో నమస్కారంచేశాడు రాజు నీ ఫిర్యాదు ఏమిటో చెప్పమన్నట్లు కళ్లు ఎగరేశాడు కసాయివాడు మొదలుపెట్టేశాడు

"నేను ఇందాక నూనెకోసం ఈ తెలుకులవాడి కొట్టుమీదికి వెళ్లేను నా సీసాలో నూనె పోసి, కిందపెట్టేడు నేను నూనెకి డబ్బు ఇద్దామని జేబులోంచి గుప్పెడు చిల్లరతీశాను నా డబ్బు చూసేటప్పటికి వీడికి కళ్లుకుట్టినట్లున్నాయి అమాంతంగా నా మీద పడి, నా గుప్పటలో డబ్బు లాక్కోబోయాడు నేను గట్టిగా గుప్పట మూసేసేను అయినా కాని వీడు వదలకుండా నాచేతిని నలిపి, గుప్పటలో డబ్బు లాక్కోవడానికి చాలా కష్టపడ్డాడు నేను మాత్రం గుప్పట తెరవలేద ఇదిగో! మేమిద్దరం తగవు తీర్చుకోవడానికి దేవర సన్నిధికి వచ్చాం ఇంకా ఆ డబ్బు నా గుప్పటలోనే ఉంది వేదాలు నెత్తిమీదపెట్టుకుని చెప్తాను ఈ డబ్బు నాదే ధర్మప్రభువులు న్యాయం



విచారించి నాడబ్బు నాకిప్పించండి" అని చెప్పి మళ్ళీ నమస్కరించి, ఒక పక్కకు వెళ్లి నిలుచున్నాడు.

వెంటనే తెలుకులవాడు వచ్చి, నూనె జిడ్డు కారుతున్న చేతులతో నమస్కరించి ఇల్లాగ చెప్పేడు

"మహారాజా! ఇప్పుడు వీడు చెప్పినదంతా అబద్ధమే ఇందాక వీడు నా కొట్టుమీదకు నూనెకోసం రావడం, నేను నూనె తూచి ఇవ్వడం మాత్రం నిజం. తరువాత ఒక సువర్ణం చూపించి, చిల్లర ఉందా అని అడిగేడు ఉందని చెప్పి, నేను గల్లా పెట్టె తీసి, కొంత చిల్లర బల్లమీద పోసి, లెక్కపెడుతున్నాను ఇంతట్లోకీ వీడు అమాంతంగా బల్ల దగ్గరకు వచ్చి, గుప్పెడు చిల్లర గ్రద్దలాగ తన్నుకు పోయాడు వెంటనే నేను వాడి మీద దూకి, చెయ్యి గట్టిగా పట్టుకుని, గుప్పిట తియ్యబోయాను ఎంత కష్టపడ్డా తియ్యలేకపోయాను నన్ను విదిలించుకు పోవడానికి ఎంత గింజుకున్నాడో చెప్పలేను నా భల్లూకపు పట్టు విడిపించుకోలేక పోయాడు. వెంటనే ప్రభువులవద్దకు వాణ్ణి లాక్కొని వచ్చాను. ఇంకా వాడిచేతులోనే ఉంది నాడబ్బు భూదేవితోడుగా చెప్తున్నాను ఆడబ్బు నాదే ప్రభువులు న్యాయం విచారించి, నాడబ్బు నాకిప్పిస్తే వెళ్లిపోతాను అని చెప్పి నమస్కారంచేసి, ఒక పక్కని నిలబడ్డాడు. అప్పుడు రాజు కనుబొమ్మలు ముడివేసి, "ఆడబ్బు ఇలాగ బల్లమీదపెట్టి, ఇద్దరూ రేపు నుండి" అని చెప్పేడు. ఆ కసాయివాడు డబ్బుని రాజదగ్గర పెట్టేసేడు. ఇద్దరూ వెళ్ళిపోయారు

తరువాత ధర్మదేవుడు చక్రవర్తివైపూ, కుంటివాడివైపూ తిరిగి "మీరిద్దరూ ఎందుకువచ్చారూ?" అన్నాడు.

విక్రమదేవుడు ముందుకువచ్చి, ఇల్లాగ చెప్పేడు

"మాది అసలు ఈ వూరు కాదు. అవంతి ఖండంనుంచి ఈ ఊరు చూద్దామని ఈ నాగుఱ్ఱం మీద ఎక్కి, ఈవూరి ప్రహరీగోడ గేటుదగ్గరకు వచ్చాను అక్కడ ఈ కుంటివాడు కనబడి 'ధర్మం చెయ్యండి బాబూ' అని చెయ్యి జాపేడు నాకు తోచిందేదో ధర్మంచేశాను తరువాత వీడు 'నేను కుంటివాణ్ణి, దేక్కుంటూ వెడితే ఏ బండికిందయినా పడిపోతానేమోనని భయంగా ఉంది కనక గుఱ్ఱంమీద ఎక్కించుకుని బజారులో దింపమని దీనంగా వేడుకున్నాడు నేను జాలిపడి, వీణ్ణి గుఱ్ఱంమీద ఎక్కించి, బజార్లోకి తీసుకువచ్చేదాకా ఉండి, ఈ గుఱ్ఱం తనది అని దెబ్బలాడుతున్నాడు. అందుకని వెంటనే వాడి నిక్కడికి తీసుకువచ్చాను. ఇది ముమ్మాటికీ నిజం" అని చెప్పేడు

వెంటనే కుంటివాడు రాజుగారికి నమస్కారంచేసి, మొదలుపెట్టేడు

"మహారాజా! ఇప్పుడు వీడు చెప్పిందంతా అబద్ధమే నిజమనవి చేస్తున్నాను. నేను ఇందాకా పని ఉండి నా యీ గుఱ్ఱం ఎక్కి బజారులోకి వెడుతున్నాను కొంతదూరం వెళ్లేటప్పటికి వీడు రోడ్డు పక్కని ఆకలిచేత సగం చచ్చిపోయి కనబడ్డాడు. నాకు జాలిపుట్టి, వీణ్ణి నాగుఱ్ఱం మీద ఎక్కించుకుని, బజారులోకి తీసుకువచ్చాను వెనకటికి ఎవడో తిన్న ఇంటివాసాలు లెక్కపెట్టేడుట అల్లాగ వీడు నామీద కొంచెమైనా కృతజ్ఞత లేకుండా ఈ గుఱ్ఱం నాది అన్నాడు వెంటనే నేను వీణ్ణీ, గుఱ్ఱాన్నీ తీసుకుని, దేవర సన్నిధికి వచ్చాను. నేను చెప్పిందే నిజం.

ధర్మదేవుడా ఫిర్యాదు విని, కాస్తసేపు ఆలోచించి, "ఆ క

ట్టాన్ని ఇక్కడ ఉంచేసి, రేపురండి" అని చెప్పేడు అగుఱ్ఱాన్ని అక్కడ కట్టేసి, ఇద్దరూ వెళ్లిపోయారు.

ఆ మరునాడు చాలామంది ప్రజలు ధర్మదేవుడు ఏం తీర్పు చెప్తాడో చూద్దామని వచ్చారు.

ధర్మదేవుడు కసాయివాణ్ణి పిలిచి, "ఈడబ్బునీదే తీసుకో" అని చెప్పి, డబ్బు ఇచ్చేసి, తరువాత తలారివైపు తిరిగి, "ఈ తెలుకుల వాడికి 50 కొరడాదెబ్బలు తగిలించు" అని చెప్పేడు.

తెలుకులవాడు 50 కొరడాదెబ్బలనీ, ఆ కసాయివాడు గుప్పెడు చిల్లరనీ తీసుకుని వెళ్ళిపోయారు.

తరువాత రాజు విక్రమదేవుణ్ణి పిలిచి, "నీగుఱ్ఱంలాంటివే మరో 20 గుఱ్ఱాలను ఒక శాలలో పెట్టి, వాటిలో నీ గుఱ్ఱాన్ని కూడా ఉంచాను, నీగుఱ్ఱాన్ని నీవు వెతికి తెచ్చుకోకలవా?" అన్నాడు

"ఓ. తప్పకుండా తియ్యగలను" అన్నాడు విక్రమదేవుడు.

అప్పుడు ధర్మదేవుడతన్ని వెంట బెట్టుకుని, ఆ గుఱ్ఱాలశాల లోకి తీసుకువెళ్లేడు. విక్రమదేవుడు వెంటనే తనగుఱ్ఱాన్ని ఆ సమూలు కట్టేసి, చూపించాడు

"అవును ఆగుఱ్ఱమే నీది ఇంక నువ్వువెళ్లి ఆకుంటివాణ్ణి పంపించు" అన్నాడు ధర్మదేవుడు విక్రముడు కుంటివాణ్ణి పంపించాడు ఆ ముష్టివాడు చాలా తెలివైనవాడు ఒక్కసారి చూస్తే మళ్ళీ జన్మలో మరిచిపోని జ్ఞాపకశక్తి ఉంది అందుచేత ఆకుంటివాడు వెంటనే గుఱ్ఱాన్ని ఆనమూలు కట్టిచూపించాడు

"ఊఁ! సరిగ్గానే చెప్పేవు ఇంక నీవోటులోకి వెళ్లు" అని రాజు చెప్పి, తను వెళ్లి సింహాసనంమీదకూర్చుని, విక్రమదేవుడివైపు తిరిగి "ఈగుఱ్ఱం నీదే తీసుకువెళ్లవచ్చు" అని చెప్పి, తలారివైపుతిరిగి, "ఈ కుంటివాడిని 50 కొరడాదెబ్బలు కొట్టు" అని చెప్పి, కొలువుచాలించి, వెళ్లిపోయాడు విక్రమదేవుడు అఖండ పతి అఖండప్రజ్ఞకి ఆశ్చర్యపోయి, బుద్ధవిగ్రహంలాగ నిలబడిపోయాడు

సాయంత్రం ధర్మదేవుడు తన ఉద్యానవనంలో మల్లె, మాలతి, మాధవి లతలకింద ఉన్న చలువ రాతి కుర్చీమీద కూర్చునిఉన్నాడు. అప్పుడు విక్రమదేవుడు యిదివరకటి వేషంలోనే ధర్మదేవుడిదగ్గర కు వెళ్లేడు ధర్మదేవుడు అతన్ని చూసి, మళ్ళీ దేనికి వచ్చావూ? ఇందాకా నేను చెప్పినతీర్పు నచ్చలేదా?" అన్నాడు

అయ్యయ్యో! ఎంతమాట! నచ్చకపోవడమేమిటి? తమవంటి న్యాయప్రభువులు తీర్పు చెప్పడమూ నచ్చకపోవడమూనా?"

"అయితేమరి దేనికి వచ్చావూ?"

"ఈ గుఱ్ఱంనాదేననీ, ఆ డబ్బు కసాయివాడిదేననీ ఎల్లా చెప్పగలిగేరో తెలుసుకుందామని వచ్చాను. మా తగవుకు మల్లేనే, ఆ కసాయి వాడి తగవులోకూడా సరిగ్గానే న్యాయం చెప్పేరనుకుంటాను" అని చెప్పి, తనవేలినున్న ఉంగరాన్ని రాజుకి చూపించాడు దానిమీద "విక్రమదేవుడు" అనే అక్షరాలు చెక్కిఉన్నాయి ధర్మదేవుడు ఆ పేరు చదివి ఆశ్చర్యపోయి, చక్రవర్తి కాళ్లకు నమస్కరించి, "తెలియక తప్పులు చేశాను క్షమించు మహాప్రభూ!.. ... . ..తమరు మమ్మల్ని, మాదేశాన్ని పావనం చేయడానికి వచ్చినకారణం తెలియజేస్తారా?" అన్నాడు.

"మరేమీలేదు. నువ్వు చాలా న్యాయంగా పాలిస్తున్నావని విని, న్యాయబుద్ధిని స్వయంగా తెలుసుకుందామని వచ్చాను నీవు తీర్పు ఎల్లాగ చెప్పగలిగేవో తెలుసుకోవడానికి చాలా ఆతురత పడుతున్నాను" అన్నాడు విక్రమదేవుడు.

"ఇదేమీ గొప్ప విషయంకాదు మహాప్రభూ! మనవి చేసుకుంటున్నాను, ఆలకించండి ఆ తెలుకుల వాడి చేతులనిండానూ, బట్టలనిండానూ నూనెజిడ్డు ఉండడం మీరు చూసే ఉంటారు నేను అడబ్బుని

(32-వ పేజీ చూడండి)

“నా స్వాతంత్ర్యం రు 1116/-”

(14-వ పేజీ తరువాయి)

చెప్పకనే తెలుస్తుంది యీ రోజైనా వస్తాడనే ఆశవుంది యింట్లోనివారికి కృష్ణారావు .. ఫలహారం కాఫీ సేవించి, ఆ రోజువచ్చిన దినపత్రికను చూస్తున్నాడు కండ్లకు జోడు తగిలించుకొని యీజీ చైర్లో కూర్చుని కృష్ణారావుగారికి టెలిగ్రాం” అంటూ పోస్టుజవాన్ యిచ్చిపోయాడు టెలిగ్రాం చూసుకొన్నాడు నిర్ఘాంతపోయాడు ‘యేమేవ్’ అని పెద్దగా భార్యని పిల్చాడు యేదో ముంచుకుపోతున్నట్లుగా “యేమిటండీ” అంటూ కమలమ్మ భర్త చెంతకు వచ్చింది వంటింట్లోనుంచి

“అబ్బాయి యిక్కడకు రావటంలేదట” వాడి భార్య టెలిగ్రాం యిచ్చిందట అందుకని మామగారింటికే వెళ్తున్నాడట బండి దగ్గర కొస్తూ యీ టెలిగ్రాం యిచ్చాడు అని టెలిగ్రాంలోని సంగతులు భార్యతో చెప్పి యింక ఆమెముందు వుండలేక చెప్పకుండానే బయలుదేరాడు యింట్లోనుంచి, తనేదో తప్పుచేసినవాడిలాగా రాజేశ్వరరావు మామ వ్రాసిన వుత్తరంచూసిన క్షణంనుంచి మండిపోతున్న కృష్ణారావుకి యీ టెలిగ్రాం తలవంపులుగా వుండి యిక మాట్లాడలేక మనస్సు కొంత స్థిమితపర్చుకోవలననే యింట్లోనుంచి బయటకు వెళ్లాడు

కమలమ్మ మరీ కృంగిపోయింది కన్నకొడుకు యింటికి రాలేదని ఒకవిధంగా సంతోషించింది “కొడుకూ - కోడలూ సంతోషంగా వుంటారుగదా” అని కన్నతల్లి గనుక కొడుకుపైగల ప్రేమతో కనులనుండి అశ్రువులను జలజలా రాల్చింది . టెలిగ్రాం చూసి యెంతసేపటివరకో .. యిక రాజేశ్వరరావు వస్తాడనే ఆశలేదు . ఆ మాటనే మరచిపోజూస్తున్నారు ఆ గృహంలోనివారంతా కన్నతల్లి మాత్రం తరచుగా కళ్లనీళ్లు పెడ్తూనే వుంది ఇక కృష్ణారావుని గురించి చెప్పలేంగదా వియ్యంకునితోపాటు యిపుడు రాజేశ్వరరావుమీద కూడా మండిపోతున్నాడు మూడురోజులు గడిచిపోయింది రాజేశ్వరరావుని గురించి ఆ యింట్లోనివారంతా మర్చిపోయారు కన్నకడుపు కమలమ్మ తప్ప తన కొడుకు మామగారింటికి వెళ్లినందున కృష్ణారావు మండిపోతున్నాడు “అగ్గిమీద ఆజ్యం” పోసినట్లుగా వుంది కృష్ణారావు ప్రవర్తన

టెలిగ్రాం వచ్చిన నాల్గవరోజున కవరొకటి వచ్చింది కృష్ణారావుకి ఆ కవరు చించి చూస్తున్నాడు వుత్తరం వచ్చిన సంగతి తెలుసుకొన్న కమలమ్మ తన యిద్దరు పిల్లలతో గుమ్మంలో నుంచొని ఆ వుత్తరం చదవమని భర్తనికోరింది . ఆయనా జాబుని చదువుతున్నాడు ఒక్కొక్క అక్షరం చదివేటప్పుడు తను రౌద్రాకారాన్ని తాలుస్తున్నట్లు వదనంలో అనేక మార్పులు కలుగుతున్నయి యిదంతా చూస్తూ గుమ్మంలోనే కూలిపోయింది కమలమ్మ .

“పూజ్యులైన”
తలిదండ్రులకు
నమస్కారములు

నాన్నగారూ !

చిరంజీవులైన నాతమ్ములు క్షేమంగా తమ హృదయాహ్లాద మొందేట్లుగా ప్రవర్తిస్తున్నారని తలుస్తాను యిక్కడ మామగారు మేము క్షేమంగా వున్నాం తమ క్షేమములకొరకు ఎదురుచూస్తూ భగవంతుని ప్రార్థిస్తున్నాను నేను యింటికి రానందుకు అమ్మ మిక్కిలిగా విచారిస్తుందనుకొంటాను నేను మీ కోడలి టెలిగ్రాం ప్రకారం మామగారింటికే వచ్చితిని తమకు మామగారు నా గురించి లోగడ వ్రాసిన కార్డు చేరి సంగతులు తెలిసికొనియుందురు, అందులో తను కోడల్ని మన యింటికి పంపటంలేదని నన్నే వారి యింటికి రమ్మని వ్రాసియుండిరి యీ విషయంలో నా మనస్సాక్షిగా నేను వీరి యింటిదగ్గరేవుండట న్యాయమని భావించి యిక్కడనే వుండుటకు నిశ్చయించుకొంటిని

మీ రొకప్పుడు సంతలో ఖరీదుచేసిన ఆవును పైకమిచ్చిన వెంటనే మన యింటికి తీసుకొని వచ్చియుంటిరి ప్రస్తుతము నేనేమి చేయుటకైనా అస్వతంత్రుణ్ని నా స్వాతంత్ర్యముకొరకు నేటినుండి కృషి చేయ నిశ్చయించుకొన్నాను

నా కిష్టములేకున్నా కనిపెంచిన తండ్రిగారి ఆజ్ఞప్రకారం నా పెండ్లికి నా పేరుతో తీసుకొన్న కట్నమునకు నా అనుమతి వున్నట్లే గనుక నే నా క్రయధనమునకు నా స్వాతంత్ర్యమును సంతలో వస్తువులాగా నా పెండ్లికే వీరికి (మామగారికి) అమ్ముడుపోయాను నన్ను కొన్న యజమానురాలు లక్ష్మి (నా భార్య) ఆజ్ఞప్రకారం నడుచుకోవలసిన వాడనేగాని నా యిష్టప్రకారం స్వేచ్ఛగా నడచుకొనుటకు నేను బానిసను స్వేచ్ఛాహీనుడను క్రయధనమునకమ్ముడుబోయిన మానవప్రతిమను తత్కారణంగానే నా భార్య నాకిచ్చిన టెలిగ్రాం చూచుకొని తమ ఆజ్ఞలేకుండానే యిక్కడికి వచ్చేశాను

వీరి కట్నంసొమ్ము తిరిగి యివ్వగలిగేంత వరకూ నా బానిస సంకెళ్లు విడివడవు అంతవరకు నేను నా స్వేచ్ఛగా తమను కలుసుకోలేకపోవచ్చును విచారం వీరి వద్దనుండి గ్రహించిన కట్నపుసొమ్మును తమరే వీరికి చెల్లించి నా దాస్యశృంఖలములను తొలగించవలయునని నా కన్నతల్లి వాత్సల్యము తమను ప్రార్థింపవచ్చును అమాయకురాలైన ఆమెను తమ రేమి ఆగ్రహింపక నా తల్లి తప్పిదమును మన్నించండి

యీ సంవత్సరము నేను బి యే లో పట్టభద్రుడను కాగలందులకు తమ యిరువురి ఆశీర్వాదములను కోరుచున్నాను తమ ఆశీర్వాదబలముచే నేను బి యే లో ప్యాస్ కాగలననే ధైర్యంతో తదనంతరం యే వుద్యోగమైనా చేసి నా శరీరకష్టముతో సంపాదించిన సొమ్ముతోనే నా బానిస బ్రతుకునుండి స్వాతంత్ర్య జీవనముకొరకు దారి చూచుకొంటాను యిదే నా తుది నిర్ణయం

నన్ను నవమాసములు మోసి, కని, పెంచి పెద్దవాడినిచేసి, చదువు సంధ్యలు చెప్పిస్తూ కష్టసుఖములలో కష్టములనా దరిచేరకుండా కాపాడుతూ పెంచిన తలిదండ్రుల ఆజ్ఞలను శిరసావహించినవాడను కుటకు గాను నే నా రోజున సంతలో పశువులాగా అమ్ముకొని కట్నమనే మర్యాదతో కూడిన క్రయధనమును నాతండ్రిగారు తీసుకొన్నందున అంగీకరించి మిన్నకుంటిని నేనమ్ముకొన్న నా స్వేచ్ఛా స్వాతంత్ర్యలను మరల నాకష్టఫలితంగా సంపాదించుకొని నా సహచరులలో మోమెత్తి తిరుగగలనని తలుస్తాను లోకు లెన్ని విధాలనుకొన్నా . నేనుమాత్రం నా మనస్సంగీకరించిన నాహృదయానందకర మార్గమునుండి యెన్ని అడ్డంకులువచ్చినా చలించకుండా నాగమ్యస్థానమును చేరుకోగలందులకు తమ యిరువురి ఆశీర్వాదములను కోరుచూ నాహృదయపూర్వక వందనముల నర్పిస్తున్నాను

యికముందు వ్రాయుటకు నాచేతిలో కలము సాగుటలేదు యీ ఉత్తరము నాయజమానురాలుకు తెలియకుండా వ్రాసిచిన్న తప్పిదము మన్నించితిని

యీతప్పిదమామె మన్నించ గలదనే భావించుకుంటున్నాను. తమరేమి ఆగ్రహించవలదు

నమస్కారములు.
సెలవు
మీ రాజేశ్వరరావు
20-8-51

పై ఉత్తరం చదవటం ముగించుటతో నే కమలమ్మ పొంగి పొరలివచ్చే దుఃఖాన్ని ఆపుకో లేక కెవ్వున కేక వేసి నుమ్మ్రంలో నే కూలిపోయింది.

రాజేశ్వరరావు దగ్గర లేడనే తెలియకుండా కృష్ణారావు కాలు కాలిన పిల్లలాగా యిల్లంతా కలియతిరుగుతూ పెద్ద పెద్ద కేకలతో మండిపోతున్నాడు రాజేశ్వరరావు మీద

గ్రామస్థులు రాజేశ్వరరావును గురించిన వాదోపవాదాల్లో కాలం వెళ్లబుస్తున్నారు నలుగురు చేరినపుడల్లా సనాతనులూ పెద్దగా వయసుమళ్లిన ముసలులు. యిదంతా "కలియుగ ప్రభావం" కాకపోతే "పెళ్లాంకు అమ్మడుబోయాననీ యేమగాడైనా తల్లి తండ్రులకు వ్రాస్తాడా?" అని రాజేశ్వరరావు చర్యలను ఖండిస్తుంటే, అప్పుడే అక్కడుండే "యువకవర్గం" "అభ్యుదయకాములు", సంఘసంస్కారాభిలాషులు" ఆడుబిడ్డలగన్న పేదసంసారులు పైవారి వాదన ఖండిస్తూ "బూజు పట్టినసంఘ సంకెళ్లు నేటినుండి ఒక్కొక్కటే తొలగించబడుతుంది" రాజేశ్వరరావు లాంటి నవయువకుల ముందడుగు మూలంగా నంటూ పొంగిపోతున్నారు

★

పెళ్లి పిలుపు

(20-వ పేజీ తరువాయి)

తినాలి కాని, తింటే ఎంత కావలిస్తే అంతా పొట్టబ్రద్దలయేటట్లు పెట్టిస్తా

వ అయితే అత్తారూ లేవూరు? కట్నమెంత?

భ మావూరే! మాయాపురమే! వాళ్లకు తోచిన కట్నం యిస్తారు అంతే! అన్నట్లు మీ భార్య ఏరి? పిలు! యీ శుభవార్త ఆవిడకుకూడా అందజేస్తాను

వ ఆవిడగారు యిక్కడ ఉంటేగా! పుట్టింటికి వెళ్లింది ఏడాదికి పదకొండు నెలలు పుట్టింట ఉంటానంటే, యింక పెళ్లెందుకు చేసుకుని సంసారాలు చేయడమెందుకోయి చదువుకున్న పిల్లకదా అని సరదాగానే చేసుకుంటే, యిప్పుడు ముప్పుతిప్పలా పెడుతుందిరా

భ అరెరె! అలాగా

వ ఏడాదికి ఏదో ఒకనెల కాపురం చేస్తుంది యింట్లో వంటా చెయ్యదు ప్రత్యేకం ఒక వంటలక్కని పెట్టమంటుంది ప్రొద్దున్నించి సాయంత్రం దాకా, షోకుచేసుకుంటూ, నవలలు, సినీమాలు, క్లబ్బులు, స్నేహితులతోటి కాలంగడుపుతుంది అసలు సంసారం అక్కర్లేనట్టుగా సంచరిస్తుందిరా అది

భ ఆ అమ్మాయి నీతో B A చదువుకుంటూంటేటప్పుడు బాగా ఉండేది కద్రటా నుర్వంటే ఎంతో పడి చచ్చిపోయేది

వ అందుకే కద్రటా మావాళ్ళు వద్దంటున్నా పెళ్ళిచేసుకున్నది యీ పెళ్ళివల్ల మావాళ్ళకో దూరమయ్యాను, పోనీ సంసారం బాగుందామంటే దీని తీరు యిల్లా ఉంది

భ యిక్కడ ఉంది కాదురా! సంగతేమిటో నేను అడిగేవాణ్ణి

వ నీమాట ఒక లెక్కాదానికి! నా మాటకే దిక్కులేదు కాని యిది పల్లెటూరుట యిక్కడ ఆవిడ కేమీ తోచగుట అందుచేత వాళ్ళ నాన్నగారి ఊరిలో ఉంటుంది అస్తమానం

భ యీవిషయంలో తగిన చర్య తీసుకోవాలోయి ఊరుకోకూడదు.

వ వాళ్ళనాన్న డిప్యూటీ కలెక్టరట, డబ్బున్న వాడుట, నేను డబ్బులేని దరిద్రుణ్ణిట B A చదువుకుంటున్నపుడు, దానితో కలిగినస్నేహంవల్ల, మోజు కుదిరి, తలితండ్రులి కూడా లెక్కచేయకుండా, నా వాటా 25 ఎకరాల మాగాణి భూమిక ...కుని, స్వపోషణార్థం యిక్క... ...లో గుమాస్తాగిరి సంపాదించుకుని, యింత త్యాగంచేసి పెళ్ళిచేసుకున్నానే, దాని కా విశ్వాసం లేదు చూడు నేను ఎందుకూ పనికిరానివాణ్ణని అంటుంది యిప్పుడు యివన్నీ చూస్తాంటే, ఏమిటీ పెళ్ళిళ్ళు అర్థం పర్థం లేకుండా అందులో యీ కాలపు అమ్మాయిలని ఎవరు నమ్ముతున్నారు, అని ఒక విచారం కలుగుతోందంటే నమ్ము! భవిష్యత్! ఏదో బాగా స్నేహితుడవు కాబట్టి, గుండె విప్పి, నా కష్టసుఖాలు నీ ఒక్కడితో చెప్పుకుంటున్నాను. హృదయ శాంతి కోసం

భ నిన్ను చూస్తే జాలివేస్తోందిరా

వ ఊం మా వాళ్లు అడుగుతారు దాని బుద్ధి తిన్నగా ఉందా అని! లేకపోతే అస్తమానం పుట్టింటి దగ్గర ఉండడమెందుకూ అని, నాకూ అనుమానమే కాని గట్టిగా ఏమనగలం? (మెల్లిగా) చెప్పుకుంటే సిగ్గుసిగ్గు! అప్రతిష్ఠ! యివన్నీ చూస్తాంటే ఏమిటీ సంసారాలు, ఏమిటీ పెళ్లిళ్లు! అని విరక్తి కల్గుతోందంటే నమ్ము భవిష్యత్! అన్నట్టు నే వాగేస్తున్నాను నువ్వు భోంచేశావా!

భ లేదు చెయ్యాలి

వ అరెరె! ఒక పావుగంట క్రితమే భోంచేశాను యింట్లో స్వయంపాకం పోనీ కాసేపాగు వండి పెడతా

భ అక్కర్లేదు నీ కెందుకురా శ్రమ హోటల్లో భోంచేసి నేను యింటికి వెళ్ళిపోతా నువ్వు నా పెళ్లికి తప్పకుండా రావాలిసుమా మరి నే వెళ్లిపోతా

వ అల్లాగేరా తప్పకుండా వస్తాను.

4 వ రంగం

(మాయాపురంలో కవిస్వామిగారి యిల్లు)

భ (స్వగతము) శుభమా అంటూ పెళ్లి చేసుకుంటున్నానని పిలుస్తే, యీ గొడవలన్నీ విన్నానేమిటి? కొంపదీసి యిది ఏమన్నా అపశకునమా అనేకముంది

పెళ్ళాలు, చచ్చి బ్రతికున్న పెళ్ళాన్ని దెయ్యంపట్టి ఆ మహాభూతలింగంగారు అలా అవస్థపడుతున్నారు పుట్టిన పిల్లలంతా చచ్చి, కడుపుశోకంతో భూతలింగంగారు యిలా ఏడుస్తున్నారు! మన వర్తమానలింగం చదువుకొన్న పెళ్లాంతో నానాఅవస్థలు పడుతున్నాడు యివన్నీ చూస్తూంటే నా బుర్ర తిరిగిపోతూంది తీరా నేపెళ్లిచేసుకున్నాక, నా పెళ్ళానికి దెయ్యంపడితే, పుట్టిన పిల్లలు చచ్చిపోతే, లేక వర్తమానలింగం భార్యలాగ నా పెళ్లాం నన్ను ఏడిపిస్తే! అయ్య బాబోయి యీ బాదరబందీ మనకి కూడా ఎందుకు! ఇప్పుడు పెళ్లిమానేస్తే! ఎల్లాగ వీలవుతుంది తాతయ్య చాలా దేవాంతకుడే!

(కవిస్వామి ప్రవేశం)

కవిస్వామి ఏమిట్రా భవిష్యత్తు! ఏదో తీవ్రంగా ఆలోచిస్తున్నావు

భ ఏమీ లేదు తాతయ్యా! పోనీ, ఈ పెళ్లి తరువాత ఎప్పుడైనా చేసుకోకూడదా అని ఆలోచిస్తున్నాను

క మహాభలేవాడవు! ఒకయూల బంధువులంతా వచ్చేస్తున్నారు యింట్లో యింత ఖర్చుపెట్టి హడావుడి చేస్తున్నాను లగ్నం రేపురాత్రి అయును యిప్పుడు పెళ్లిమానెయ్యాలని బుద్ధిపుట్టింది నీకు మహా బాగుంది!

భ అదిగాదు తాతయ్యా! నాకు పెళ్లి అంటే అదోవిధంగా చికాకుగా ఉంది తరువాత ఎప్పుడైనా చేసుకుంటే బాగుంటుందేమో అనిపిస్తోంది

క ఏడిసేవు! కుఱ్ఱకుంక! నీకేం తెల్సు పెళ్లంటే ఏమిటో! తీరా పెళ్లిసమయాన గొడవ చెయ్యకు బాగుండదు

(మహాభూతలింగం, భూతలింగం, వర్తమానలింగం, సంతాని ప్రవేశం)

మ భూ భూ ఏమయ్యోయి కవిస్వామి! కులాసాగా ఉన్నావా

వ కవిస్వామిగారూ! నమస్కారం

క రండి! రండీ మీకోసమే ఎదురు చూస్తున్నాను చాల సంతోషం. ఎంత కాలానికి చూశానోయి భూతలింగం నిన్ను! మహాభూతలింగాన్ని చూసి అప్పుడే ఒక పుష్కరం దాటిందనుకుంటా చాలా సంతోషం యీవేళ రావోయి వర్తమానలింగం కూర్చో యిదేమిటోయి! మావాడు యిప్పుడు పెళ్ళిచేసుకోనంటాడు

వ అదేమిటి! అదేమిటి! కొంపదీసి ముహూర్తం మార్చేశారా

మ భూ (భవిష్యత్‌తో) తప్పు నాయనా! అలా అనకూడదు

భ పెళ్ళంటే నా కేమీ మనస్కరించటంలేదు నా కిప్పుడు పెళ్లి వద్దండి

క యిదిగో యింతమంది పెద్దలముందు ఆ కూతలే కూస్తున్నాడంటున్నాను

సం నామాట విను బాబు! తప్పు! యిప్పుడు అలా అనకూడదు. ఎప్పుడో ఒకప్పుడు పెళ్లిచేసుకు తీరాలి

భూ అవును నాయనా! ప్రతివాడు గృహస్థాశ్రమం స్వీకరించి తీరాలి

క ఏడిశాడు! కుఱ్ఱకుంక! వాడికేం తెల్సు అల్లా అంటాడుగాని ఆ మూడు ముళ్లు పడ్డాక, మనతో మాట్లాడమంటే మాత్రం వాడు మాట్లాడుతాడటండీ!

మ భూ వ సం (హహహ) అంతే లెండి

క రండీ, రండీ, లోపలికి రండీ భోంచేద్దురు గాని

5 వ రంగం

(వివాహం తూతూబాకాలు. ఆశీర్వచనాలు)

6 వ రంగం

మ భూతలింగంగారూ! వద్దు వద్దంటోన్న మనవాడు పెళ్లి చేశేసుకున్నాడు చూశారా

భూ : ఎవడికోసమం పెళ్లి సంఘడీ నియమం

వ వాడు నాతో చెప్పాడండి! పాపం! మన సంసారాలు చూసి, తనకికూడా అటువంటి కష్టాలు వస్తాయేమో అని భయమేసి, పెళ్లి మానేస్తా అన్నాడట

భూ : అల్లాగా! విన్నారా! మహాభూతలింగంగారూ! పెళ్లి చేసుకోకుండా బ్రహ్మచారిలా ఉండి సుఖపడదామనుకున్నాడు కాబోలు అంగులో ఉన్న కష్టాలు అందులో లేవుటండీ!

మ అయినా నేనొకటి చెపుతా వినండి! మనం పెళ్లిళ్లు చేసుకోలేదూ! మనం కష్ట పడుతున్నామంటే, కష్టాలు సహజం మనలాగే అందరూ పెళ్లిళ్ళు చేసుకుని ఏదో కొద్దో గొప్పో కష్టాలు పడుతూంటే, మనకి కొంతమంది తోడు ఉన్నారని, కొంత సానుభూతి, హృదయశాంతి కదుటండీ!! అందరూ పెళ్లిళ్ళు చేసుకోడం మానేస్తే పెళ్లిచేసుకున్న మనలాంటివాళ్లు సంఘంలో నవ్వులపాలైపోరూ! అందుచేత మన గృహస్థుల సంఖ్య సంఘంలో అత్యధికంగా ఉండేటట్లు మనం ప్రయత్నిస్తే, మనకి గౌరవం! పైగా ఇది ప్రజాస్వామ్యయుగం కదుటండీ! అధికసంఖ్యాకవర్గము మాటే చెల్లుతూంటుంది! ఏమంటారు

భూ మా చక్కటి మాట సెలవిచ్చారు సెభాష్, చక్కటి వేయి వరహాలు విలువగల ఊహ

(కవిస్వామి ప్రవేశం)

క భోజనాలయ్యాక తాంబూలం వేసుకోకుండా యిట్లా కూర్చున్నారేమండీ తాంబూలం వేసుకోండి ఏ ఆటంకం లేకుండా ఏదో పెళ్లి జరిగిపోయింది యింక ఎవరి అదృష్టం వారిది. యిదిగో దంపతులు వస్తున్నారు ఆశీర్వదించండి రా నాయనా భవిష్యత్!

మ భూ క వ (అక్షతలు జల్లుతూ) పుత్రపౌత్రాభివృద్ధిరస్తు, ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధిరస్తు, నిత్యకళ్యాణసిద్ధిరస్తు

★

ఖండపతి

(35-వ పేజీ తరువాయి)

తీసుకుని, ఇంటిదగ్గరకు తీసుకువెళ్ళి, నీళ్లల్లో పడవేశాను. నేను పొద్దున్నే చూసేసరికి ఒక్క పిసరంతైనా నూనె జిడ్డు నీళ్లమీద కనబడలేదు. ఒకవేళ ఈడబ్బు తెలుకులవాడిదే అయితే ఆడబ్బుకి నూనె జిడ్డుపట్టుకుని ఉండేది. కాని ఈడబ్బుకి నూనె జిడ్డులేదు. అంటే ఇది తెలుకులవాడిది కాదు అని తెలుసుకుని కసాయివాడికి డబ్బు ఇచ్చేసేను" అన్నాడు ఖండపతి. రాజు కళ్లు పెద్దవి చేశాడు "అయితే నాగుఱ్ఱం మాట ఏంచెప్పేవూ?"

"నేను ఆరాత్రంతా ఆలోచిస్తూనే ఉన్నాను మీ తగువును గురించి"

"ఆ కుంటివాడు గుఱ్ఱాన్ని ఆనమాలు కట్టలేక పోయిఉంటాడు. దానినిబట్టి నువ్వు తీర్పు చెప్పి ఉంటావనుకున్నాను. అంతేనా? ధర్మదేవ్!" అన్నాడు చక్రవర్తి

"కాదు. ఆ కుంటివాడు సరియైన గుఱ్ఱాన్నే చూపించేడు" అన్నాడు ధర్మదేవుడు.

"ఆఁ! వాడుకూడా సరియైన గుఱ్ఱాన్నే చూపించాడా? అయితే తీర్పు ఎల్లా చెప్పేవూ?" అన్నాడు చక్రవర్తి ఆశ్చర్యంతో.

"మీ ఇద్దరినీ గుఱ్ఱాలశాలలోకి ఎందుకు తీసుకువచ్చాననుకున్నారూ? మీరు ఈ గుఱ్ఱాన్ని ఆనమాలు కట్టకలరా లేరా తెలుసుకోవడానికి కాదు ఆగుఱ్ఱం మిమ్మల్ని ఆనమాలు కట్టకలదో లేదో తెలుసుకోవడానికి మొట్ట మొదట్లో మీరు మీగుఱ్ఱందగ్గిరికి వెళ్ళినప్పుడు మీగుఱ్ఱం మిమ్మల్ని చూసి, మందహాసం చేసి, జూలు ఆడించి, మెల్లిగా సకిలించింది కాని ఆ కుంటివాడు మీగుఱ్ఱందగ్గిరికి వచ్చినప్పుడు మాత్రం ఆగుఱ్ఱం కుంటివాడివైపు కోపంగా చూసి, తన్నబోయింది అందుచేత ఆగుఱ్ఱం మీదేనని తెలుసుకున్నాను" అన్నాడు ధర్మదేవుడు.

అప్పుడు విక్రమదేవుడు చాలా ఆశ్చర్యంతో అది అంతా విని, ఆఖరిని ధర్మదేవుడితో ఇల్లా అన్నాడు.

"దేవుడు మీకు అద్భుతమైన తెలివినిచ్చేడు చాణక్యుడ, తిమ్మరుసు, యుగంధరులుకూడా మీతో సరితూగుతారనుకోను. ఇదిగో! ఈ రాజముద్రికను తీసుకోండి. ఈ రోజునుంచీ కూడా ఈ భారత దేశానికి చక్రవర్తి విక్రమదేవుడు కాదు శ్రీ శ్రీ శ్రీ ధర్మదేవ మహారాజులుంగారు . నేను మీకింద ఈ ఘూర్జర ఖండానికి ఖండపతిగా ఉంటాను అయినా గాని మీ హయాములో ఘూర్జర దేశం చాలా న్యాయవంతంగా ఉందన్న పేరును నేను నిలబెట్టగలనో లేనో అని భయంగా ఉంది" ★

సినిమా కథల తయారీ

సినిమా చిత్రం తీయటానికి ఒక కథను నిర్ణయించినాక దానిని సినిమాకు అనుకూలంగా రాసుకోవటంలో చాలా నైపుణ్యం ఉంటుంది.

సాధారణంగా సినిమాకథకు మూడు దశలుంటాయి. మొదటిది "థీమ్," ఇది కేవలం ప్రధాన కథాంశం. చిత్రంలో వచ్చే ప్రధాన పాత్రలూ, ముఖ్యసంఘటనలూ ఇందులో ఉంటాయి. చిత్రానికి ప్రత్యేకమైన సెట్టింగులూ, దుస్తులూ, సంగీతమూ, భారీగా ఎక్‌స్ట్రాలూ వగైరా అవసరమయేదీ లేనిదీ ఈదశలోనే తెలిసిపోతుంది. ట్రిక్ ఫోటోగ్రఫీ వంటివి కూడా అవసరమో కాదో ఈ దశలో నిర్ణయించుకోవచ్చు.

దీని ఆధారంపైన "ట్రీట్మెంట్" తయారు చేసుకోవాలి. ట్రీట్మెంట్ రాసేవాడికి రచనానుభవమూ సినిమా చిత్రనిర్మాణ పరిజ్ఞానమూ కూడా ఉండాలి. కథకు ప్రాణం పొయ్యటానికి ఏయే పాత్రలను ప్రవేశపెట్టాలో, వాటిని ఎట్లా పోషించాలో, కథను ఎంతవరకు వినియోగించుకోవాలో బాగా తెలిసినవాడే ట్రీట్మెంట్ రాయగలడు. అంతేగాక ఇతడు కథను అనేక సన్నివేశాలుగా విభజించి ప్రతి ఒక్క సన్నివేశమూ దృశ్య-శ్రవ్య స్వరూపంలో కాగితంమీద పెట్టాలి. ప్రతి ఒక సన్నివేశానికి ఒక పరమార్థమూ, యూనిటీ ఉండేలాగు చూడాలి. ఏ సన్నివేశానికా సన్నివేశం బాగున్నంత మాత్రం చేత లాభంలేదు. ఒక సన్నివేశంనుండి మరొక సన్నివేశానికి కథ ముందుకు పోవాలి. సన్నివేశాలలో కొంత "వెరైటీ" కూడా ఉండాలి. వరసగా నాలుగు సంభాషణల సన్నివేశాలు వచ్చి "యాక్షన్" వెనకపడిందంటే ప్రేక్షకులు విసుగెత్తుతారు. సన్నివేశాలు కుదిర్చటంలో నటులకూ, కామెరాకూ, డైరెక్టరుకూ చేతినిండా పని ఉండేటట్టుగా చూడాలి. ఎవరికీ అరగంటసేపు విశ్రాంతి ఇచ్చినా చిత్రం దెబ్బతింటుంది. కామెరా చేసేపనీ, డైరెక్టరు చేసేపనీ నిర్దేశించటం ట్రీట్మెంట్ రాసేవాడిది కాకపోయినా వారికి అవకాశాలు కలిగించేపని అతనిదే. ట్రీట్మెంట్‌లో అటువంటి అవకాశాలు లేని పక్షంలో వారు వాటిని ఇతరత్రా కలిగించుకోవలసి రావచ్చు. దాని ఫలితంగా ఫొటోగ్రఫీ, డైరెక్షనూ అనవసర ప్రాముఖ్యం సంపాదించుకుని కథను తొక్కివేయవచ్చు. కథ జరగటానికి కామెరా కదలిక అవసరంలేని సమయాన, కథను నిలబెట్టి కామెరా కదలవలసి వస్తుంది. కనుక ఇది దురూహ్యమైన విషయం కాదు. అట్లాగే డైరెక్టరు కూడా తన నైపుణ్యాన్ని ప్రదర్శించటానికి ట్రీట్మెంట్ అవకాశాలివ్వకపోతే కథను తోసిరాజని ఉన్నపాత్రలను పాడుచేసి అయినా తన తెలివితేటలను చిత్రంలో ప్రవేశపెడతాడు. ఇది వాంఛనీయం కాదు.

మనం తెరమీద చూసే ప్రతిపాత్రా, ప్రతి సంఘటనా ట్రీట్మెంట్‌లో ఉంటుంది. అయితే ఈ సంఘటనలను "షాట్స్" ద్వారా ఎట్లా ప్రేక్షకుల ఎదట పెట్టాలన్నదిమటుకు ఇంకా నిర్ణయం కాదు. ఇది "షూటింగ్ స్క్రిప్టు"లో నిర్ణయమవుతుంది. ఇది సినిమా కథయొక్క ఆఖరుదశ. ఈ దశలోనే కామెరా, డైరెక్షన్ల పస బయటపడేది.

పాత్రలను సృష్టించటంలోగాని, పోషించటంలోగాని, సినిమాకథను నడపటంలోగాని "ట్రీట్మెంట్" రాసినవాడు అసమర్థుడైతే అతని తప్పులు "షూటింగ్ స్క్రిప్టు"లో సవరణకావుగాని, చిత్రనిర్మాణం గురించి తెలియనివాడైతే ఆ విషయంమటుకు స్పష్టంగా బయటపడుతుంది. ఒక ప్రదేశంలో ఒకేసారి జరిగే సంఘటనలు రెండూ ఏకకాలమందు కామెరా ఎదటికి రావటానికి వీలులేకుండా రాసినట్టయితే దాన్ని "షేక్" చెయ్యటం సాధ్యంకాదు. ఇది ఒక ఉదాహరణ. పదిహేను అడుగుల మేరలో పూర్తిఅయే సంభాషణ వెంట నలభైఅడుగులు వచ్చే యాక్షన్ పెట్టటం పొరపాటు. ఈ పొరపాట్లను సరిచెయ్యటానికి ట్రీట్మెంటును మార్పు చేయవలసి ఉంటుంది. ప్రస్తుతం మన సినిమారంగంలో "షూటింగ్ స్క్రిప్టు" మెళుకువలు తెలిసినవారికి కథా, పాత్రపోషణల గొడవ తెలియక పోవటమూ, అవి తెలిసినవారికి సినిమా వ్యవహారాలు తెలియక పోవటమూ చాలా శోచనీయం. ఎప్పుడైనా సినిమా రచయితలకూ, డైరెక్టరకూ మధ్య పేచీవస్తే దానికిదే కారణం కూడా కావచ్చు.

షూటింగ్ స్క్రిప్టుమీద కామెరావాడూ, డైరెక్టరూ తమ తెలివితేటలు ప్రదర్శించేటందుకు తప్పక ప్రయత్నిస్తారు. వాళ్లకి అవకాశాలు "ట్రీట్మెంట్" రాసేవాడు కథకు అనుకూలంగా కల్పించటం మంచిది. లేనిపక్షంలో కథమాట ఏమైనా వారిద్దరినీ ఎవరూ ఆపలేరు. ఆ తరవాత ఏమనుకున్నా ఏమీ లాభం ఉండదు.

పాత్రపోషణ

నాటకంలో కన్న సినిమాలో పాత్రలకు ప్రాముఖ్యాన్ని ఇచ్చే సాధనాలు చాలా హెచ్చు. ఎటువంటి చిత్రంలో నైనా ప్రధాన పాత్రలు [illegible] కంటె ఉండవు. అందుచేత కథరీత్యా అన్ని పాత్రలకూ ప్రాముఖ్యం లభించే ఆశలేదు. కాని ట్రీట్మెంటు రాసుకునేటప్పుడు కొన్ని ఇతర పాత్రలకు ప్రాముఖ్యంవచ్చేటటువంటి సన్నివేశాలు సృష్టించవచ్చు. ప్రధాన కథాంశాలలో లేని ప్రాముఖ్యం ఈ విధంగా వచ్చేస్తుంది. ఆఖరుకు షూటింగ్‌లో కూడా మరీ చిల్లర పాత్రలకు ప్రాముఖ్యం ఇస్తూ కొన్ని షాట్లు తీసి మొత్తంమీద ఏ పాత్రనూ వృథా పోనివ్వకుండా ప్రేక్షకుల ఎదట పాత్ర అన్నిటినీ ప్రదర్శించి అతి క్షుద్రపాత్రలు సయితం ప్రేక్షకుల మనస్సులలో నాటేటట్టు చేయవచ్చు. డైరెక్టరు ప్రసాదు చిత్రాలలో ఈ ఉపజ్ఞ కనిపిస్తుంది.


ఈ తెలివితేటలు మన చిత్రాలలో చాలా అరుదుగా కనిపిస్తున్నాయి. నాయికా పాత్రకు ఏ పెద్దస్టారునో బుక్ చేసి మొదటి నుంచీ చివరదాకా ఆవిడకే స్క్రిప్టులోనూ, తెరమీదా ప్రాముఖ్యం ఇచ్చే ఆచారం చాలా చెడ్డది. కథ రీత్యా ప్రాముఖ్యం ఉన్న పాత్రలనే తెరమీద కూడా ఎక్కువగా చూపించటం సహజమే గాని అది అంత తెలివైన పనిగాదు. నిత్యజీవితంలో లేనివాడికి ఎవ్వరూ ఇవ్వక ఉన్నవాడికే ఇస్తున్నట్టుగా ఉంటుంది ఫలితం. ఏ చిత్రంలోనైనా అన్ని పాత్రలకూ ఏదోవిధంగా ప్రాముఖ్యం లభించినట్లయితే ఆ చిత్రం జనాన్ని బాగా ఆకర్షిస్తుంది. దీనికి "సంసారం" ఒక నిదర్శనం.

సంభాషణలు

సినిమారంగంలో తిరిగేవారికి సంభాషణలు అంత ముఖ్యమైనవి కావన్న ముక్క తరుచు వినిపిస్తూ ఉంటుంది అంటే సంభాషణలు ఎల్లాఉన్నా ఫరవాలేదని కాదు సంభాషణలు సరిగా ఉండకపోతే చిత్రం "ఖూనీ" కావటానికి బోలెడంత అవకాశం ఉంది ప్రేక్షకులు చూసేదేమిటో నిర్ధారణఅయినమీదట మిగిలిపోయే కథను పూర్తిచెయ్యటానికి మాత్రమే సంభాషణలు ఉపయోగపడతాయి కథకు చాలా ముఖ్యమైన పాత్రలూ వాటి ఆశయాలూ, అభిప్రాయాలూ వికారాలూ బయలుపెట్టటానికి సినిమాలో సంభాషణ ఒకటే మార్గంకాదు, అది ప్రధానమైన మార్గం కూడా కాదు పాత్రలయొక్క స్వభావ వికారాలను సినిమా కామెరా చాలా అద్భుతంగా చిత్రించగలదు

సంభాషణ సాధ్యమైనంత తక్కువలో ఉండాలనటానికి సందేహంలేదు సందర్భంగాని, పాత్రనుగాని మించి కథ నడిపించటానికి ఒక్క వాక్యం ప్రవేశపెట్టినా అది పట్టిస్తుంది పాత్రలు తమ తమ స్వభావ ప్రేరణలవల్ల మాట్లాడాలిగాని తమపాత్రను వ్యక్తం చేసుకోవటానికి మాట్లాడరాదు మంచిపాత్ర "నేనెంత మంచివాణ్నో చూడండి' అన్న ధోరణిలోనూ చెడ్డ పాత్ర "నేనెంత చెడ్డవాణ్నో చూడండి" అన్న ధోరణిలోనూ మాట్లాడేటట్టు చేయటం తెలివితక్కువ ఇటువంటి తెలివితక్కువ మన చిత్రాలలో తరుచు కనిపిస్తూ ఉంటుంది

సాధారణంగా జరిగే మరొక తప్పేమిటంటే ప్రతి వాక్యాన్ని 'బాగా" రాయటం ఇటువంటి సంభాషణల ద్వారా సన్నివేశంలో సహజంగా లేని బలం చేకూరుతుం దనుకోవటం భ్రమ సంభాషణలు స్వాభావికంగా ఉండాలి సందర్భశుద్ధిగా కూడా ఉండాలి సహజత్వం పేరిట పాత్రలచేత నిత్యజీవితంలో మాట్లాడినట్టు అంతులేకుండా మాట్లాడించటం కూడా తప్పే సహజత్వానికి స్వాభావికతకూ (జీవితానికీ కళకూ) ఉండే వ్యత్యాసాన్ని సంభాషణ రాసేవాడు జాగ్రత్తగా గ్రహించాలి ★



ఎక్స్ జిల్లాబోర్డుమెంబరు వియ్యన్నకు నౌఖర్లిద్దరూ రెండుభుజాలు

విజయావారి "పెళ్ళిచేసిచూడు"లో చదలవాడ కుటుంబరావు, ఎస్ వి రంగారావు, పద్మనాభం

కౌలుదారు

(15-వ పేజీ తరువాయి)

2

సూరయ్యకున్న సొంత పొలం చాలా తక్కువ. తండ్రి చనిపోయేనాటికి రెండెకరాలు పొలంవుంటే, తరువాత కష్టపడి పని చేసి, కొంత ధనాన్ని నిల్వచేసి, దానికి తన అత్త వారిచ్చిన కట్నము తాలూకు ధనాన్ని కలిపి మరొక రెండెకరాలు కొని మొత్తం నాలుగెకరాల రైతు వనిపించుకున్నాడు.

ఎప్పుడూ పనిచేయాలనే స్వభావం గల మనిషి గావడంచేతనూ, తనకున్న నాలుగెకరాల భూమి సేద్యంచేయడానికి జత ఎద్దులు - బండి అనవసరమనే ఉద్దేశ్యం వల్లనూ, ఎవ్వరిదగ్గరనైనా ఆరు - ఏడు ఎకరాలు పొలం కవులుకు తీసుకుని కష్టపడి పనిజేస్తే గడ్డీ - పైరూ అయినా మిగలక పోతుందా అనే ఉద్దేశంతోనూ సూరయ్య తన పొలానికి జతగా మరికొంత పొలం కౌలుకుదీసుకొని సేద్యం జేస్తున్నాడు.

సూరయ్యకు పొలం కౌలుకివ్వడానికి చాలామంది ముందుకొచ్చేవాళ్లు. ఒక బస్తా కౌలు ధాన్యం తక్కువైనా అయిదారు సంవత్సరాలపాటు సూరయ్య తనపొలం చేస్తే బాగుంటుందనుకునే వాళ్లు స్వంతంగా వ్యవసాయం చేయలేని రకమంతా—

కౌలుకు తీసుకున్న భూమే అయినా, అది తన క్రిందనున్నంతకాలం చక్కగా మరమ్మతులు జేసి స్వంతపొలంలాగా బాగు చేసేవాడు. ఎంత బీద పొలాన్నైనా చక్కగా పంటపండే గట్టి స్థితిలోకి తీసుకొచ్చేవాడు. అందుకని ఆ గ్రామంలోని ప్రజలంతా సూరయ్య అసలు పేరును వదిలేసి కౌలుదారని పిలుస్తుండేవారు. అది అతనికి సార్థక నామమైంది.

అందుచేత ఇకనుండి మనం గూడా సూరయ్య అనే పేరును వదిలేసి కౌలుదారు అనే పేరునే వాడుకుందాం. అలా అంటేనే ప్రజలకు అసలు కథ అర్థమౌతుంది.

3

కథ ప్రారంభంలో కౌలుదారు నిలబడింది కౌలుకు తీసుకున్న చేనుదగ్గరనే. అందులో వున్న పైరును జూసి అతనెన్నో బంగారు కలలు కన్నాడు. భూస్వామికి ఇవ్వగా ధాన్యం మిగులుతాయి. గడ్డి గొడ్లకు సరిపోయినా కొంతభూమిలో మినుము - పెసరా జల్లితే ఆ విధంగా కూడా కొంత ఆదాయం వస్తుంది.

ఎట్లాగో కష్టపడి కొంత ధనాన్ని నిల్వ జేయకపోతే లాభం లేదు. పిల్లలు పెళ్లీడుకొస్తున్నారు. ఈ రోజుల్లో ఆడపిల్లల పెళ్లిచేయడమంటే సామాన్యం గాదు. కట్నాలు - కానుకలు ఖర్చులు చాలా వుంటాయి. కడాలని - పట్టాలని - గాజులని - గొలుసులని ఆడపిల్లలు ఇప్పటినుండి అడుగుతూనే వున్నారు. ధనవంతుల పిల్లలాగ నగలు పెట్టలేకపోయినా, వారు చేసినంత ఆడంబరంగా పెళ్లిళ్లు చేయలేకపోయినా సామాన్యంగానైనా చేయాలి. కొంత ఖర్చు తప్పదు. కష్టపడి పనిజేస్తున్నందుకు భూమాత కటాక్షించి పంట బాగా ఇస్తే ఇలాంటి సమస్యలన్నింటినీ నెమ్మదిగా పరిష్కరించుకోవచ్చును.

దారిపొడుగునా ఇలాగే ఎన్నో ఆలోచనలు చేసుకొంటూ, భవిష్యత్తును గురించి ఎంతో ఆశ బెట్టుకొని ఇంటికి చేరుకున్నాడు కౌలుదారు.

అతను ఇంటికి వచ్చినా తిని కూర్చునే రకంగాదు. కాస్త చేతులూ కడుక్కొని గ్లాసెడు మంచినీళ్లు త్రాగి గొడ్ల దొడ్లోకి వెళ్లాడు.

వున్న చిన్న నౌకరు పను లెలాజేస్తున్నాడో చూసి చేయవలసిన పనుల్ని జెప్పి పాడిగేదను వ్రాడదీసి కుడితికి తోలుకు వచ్చాడు. గేదె కుడితి త్రాగుతూండేదగ్గర కూర్చొని తొట్టిలో అడుగున పేరుకపోయిన చిట్టును కలియద్రిప్పుతున్నాడు.

కుడితినీళ్లలో మోచేతివరకు ముంచి చిట్టును కలద్రిప్పుతూన్న భర్తను జూసి, ఈపనిగూడా వీరే చేయకపోతే పాలేరు కుర్రాణ్ణి పంపించగూడదా? అని భార్య అడిగేసరికి—

ఆ పాలేరు కుడితి పెట్టితే గేదె త్రాగినట్లే వుంటుంది పాలిచ్చినట్లే వుంటుంది పిల్లలూ - మనము త్రాగినట్లే వుంటుంది. మనం కష్టపడి మేపితేనే అవి గూడా పాలు బాగా ఇస్తాయని సమాధానం జెప్పి గేదె కుడితి త్రాగటం పూర్తికాగానే చావిట్లోకి తోలుకెళ్లిపోయాడు. కట్టేసి వీపు నిమురుతూ నిలబడి వున్నాడు.

ఇంతలోనే ప్రకాశరావుగారి నౌకరు వచ్చి షావుకారుగారు మిమ్మల్ని తొందరగా ఇంటికి రమ్మనమన్నారని పిలిచేసరికి—

గేదెను పాలుపితికి వస్తానులే పదమని చెప్పాడు కౌలుదారు.

పాలచెంబు తెప్పించి పాలు పితకటం పూర్తి అయినతరువాత నౌకర్ని పిలిచి ఎద్దుల్ని ఎక్కడ కట్టేయాలో? పాడిగేదె నెక్కడ కట్టేయాలో? ఆవుదూడల నెక్కడ కట్టేయాలో? అన్నిటిని వివరంగా చెప్పి వాటికి చక్కగా మేత వేయమని గూడా చెప్పి ఇంట్లోకి వెళ్లిపోయాడు.

4

ఈజీచైర్‌లో కాలు మీద కాలేసుక కూర్చొని రేడియో పాడుతూన్న, సినిమా రికార్డులపాటల్ని శ్రద్ధగా వింటూ కాలు మీద ఏకతాళం వాయించుకొంటూన్న ప్రకాశరావు గుమ్మంవరకు వచ్చి నిలబడిన కౌలుదారును చూడగానే గభాలున లేచి లోనికి రమ్మని అప్యాయంగా ఆహ్వానించాడు. కౌలుదారు లోనికి వెళ్ళగానే ప్రక్కనున్న కుర్చీలో కూర్చోమని జెప్పి, పాడుతూన్న రేడియో గొంతుకను నొక్కివేసి, నెమ్మదిగా సంభాషణ ప్రారంభించాడు.

అబ్బబ్బ

కాంగ్రెసు గవర్నమెంటు ప్రజల ప్రాణాలు తీసేస్తూందండి. ఇంత చెడ్డ ప్రభుత్వము ఇంతవరకుం దెప్పుడూ ఏ దేశాన్ని పరిపాలించడం చూడలేదు సరేగదా! వినను గూడా వినలేదండి. అధికారంలోకి వచ్చేవరకు అది చేస్తాం ఇది చేస్తామని ప్రజలకెన్నో వాగ్దానాలు జేశారు. తీరా అధికారంలోకి వచ్చినతరువాత పరిస్థితులు జూస్తే ప్రజల జీవితాలకే చెప్పరాని ముప్పు గల్గుతోంది "తేలుకు పెత్తనం ఇస్తే - వళ్లంతా తెగకుట్టి" నట్లుంది.

ప్రకాశరావు ఈ మాటల్ని ఎందుకంటున్నాడో! కౌలుదారునకేమీ అర్థంగాలేదు. ప్రకాశరావు కమ్యూనిస్టా? కాదు.

యున్న కమ్యూనిస్టు పట్టించడానికి - కొట్టించడానికి చేతనైనన్ని ప్రయత్నాలు చేసియున్నాడు ఒకటరెండుసార్లు అందుకు తనను కూడా వ్రాసుకోమని చెప్పియున్నాడు కూడాను

పోనీ కాంగ్రెసునకు వ్యతిరేకంగా పని జేస్తూన్న ఇతర సంస్థల్లో జోక్యం వుందా? అదీ కనుపించదు అయితే ఈ రోజున ప్రకాశరావు తన దగ్గర కాంగ్రెసును ఎందుకు తిడుతున్నట్లు?

కౌలుదారు చిక్కు సమస్యను గురించి ఆలోచించుకుంటూనే వున్నాడు ప్రకాశరావు కాంగ్రెసు వ్యతిరేకధోరణిలో చెబుతూనే వున్నాడు

ప్రజలకు తినేందుకు తిండి లేదు కట్టుకునేందుకు బట్టల్లేవు చేసుకునేందుకు పనుల్లేవు విద్య - ఆరోగ్యాల సౌకర్యాలు అసలే శూన్యము రైతుల పరిస్థితి చెప్పనవసరమే లేదు "నానాటికి తీసికట్టు - నాగంభట్టు" అన్నట్లు రైతు రోజురోజుకీ అధోగతిలోకి దిగజారిపోతూన్నాడు అధికోత్పత్తి చేయండని గాలికబుర్లు చెప్పడమే గాని రైతుకు కావలసిన ఎరువులు - విత్తనాలు - వ్యవసాయపనిముట్లు సప్లయి జేయటం లేనేలేదు

ప్రకాశరావు ఇదంతా ఎందుకు చెబుతూన్నాడో! అర్థం జేసుకోలేక తికమక పడుతూన్న కౌలుదారుని జూసి—

కాంగ్రెసుగవర్నమెంటు ఇప్పుడు నూతనంగా వ్యవసాయబిల్లు అంటూ ఒక బిల్లును తయారుజేయబోతోంది అందులో కౌలుదార్లకు - రైతులకు మధ్య లేనిపోని గాదాలు వచ్చే అంశాల నెన్నిటినో ఇరికించి వేస్తుంది ఇదివరకటిలాగ ఇకముందు ాములు కౌలు కివ్వటం చాలా కష్టం

ప్రకాశరావు ధోరణి కౌలుదారున ప్పుడు కొద్దిగా అర్థమైంది అయినా సొంతం ఆయన నోటితోనే చెప్పించాలని యితే ఇప్పుడు మీ రనే దేమిటని ప్రశ్నించాడు

ఏమీలేదు ఇప్పుడు తయారు చేయబోయే చట్టంవలన మీకూ మాకూ మధ్య చాలా తగాదాలు వస్తాయి అందుచేత పరిస్థితులు బాగున్నప్పుడే వ్యవహారాన్ని పరిష్కరించుకుందామని అనుకున్నాను

మీరు నాపొలాన్ని నాకు స్వాధీనం జేసి యండి దుక్కి దున్నినందులకు - నాట్లు సినందులకు అయిన ఖర్చు తీసుకోండి

కౌలుదారు నెత్తిన పిడుగుబడినట్లయింది భూమిలో వచ్చే పంటనుగురించే అతడిదివరకు ఎన్నో ఊహాసౌధాలు కట్టుకున్నాడు అవన్నీ ఇప్పుడు గాలిమేడల్లా కూలిపోయాయి తనయందు విశ్వాసముంచి ఈ సంవత్సరానికి ఊరుకోమని పంటలు పూర్తికాగానే పొలాన్ని స్వాధీనం జేసి వేస్తానని కౌలుదారు బ్రతిమలాడుకున్నాడు

ప్రకాశరావు ధోరణి మారింది మాటలు కోపంగా వినవస్తూన్నాయ్ అలా వీల్లేదు తప్పకుండా రేపు నీవు పొలంనుండి వైదొలగాలి

కౌలుదారునకేమీ అర్థంగాలేదు ప్రకాశరావును ఎదురించడానికి తగిన అంగబలంగాని, అర్థబలంగాని అతనిదగ్గర లేదు పోనీ వ్యవహారరూపంలో ఏదైనా ప్రయత్నం చేద్దామంటే అందుకు తగిన కాగితాలు గూడా లేవు ఏదో నమ్మకంగా నోటిమాటలతో కౌలు మాట్లాడుకున్నారు అంతే - తను పొలంలో పనిజేస్తూన్నాడు

కథ అడ్డం తిరిగింది ఇప్పుడేమి చేయాలి? ఆలోచించి కౌలుదారొక మార్గం సూచించాడు వ్యవసాయానికి చేయవలసిన పనులన్నీ పూర్తి అయ్యాయి ఇక పంట చేతికి రావడమే గనుక వూళ్ళోవాళ్ళందరూ మన పొలం ఎ 1 కి 25 బస్తాలు పండుతుందంటున్నారు ఇంక రెండో పైరుమాట వరిగడ్డి విషయం అలాగే వుంది అయినా నాకు ఎ 1 కి రు 200 లు ఇవ్వండి పొలాన్ని అలాగే ఈనాడే మీకు స్వాధీనం జేస్తానని కౌలుదారు తన అభిప్రాయం తెలియజేసేసరికి—

ప్రకాశరావు మండిపడ్డాడు తోక త్రొక్కిన త్రాచులా బుసలు కొట్టుచూ తల వూపాడు

అదెప్పుడూ సాధ్యంగాదు ఎకరం భూమి దున్నటానికి ఎనిమిది రూపాయలు నారునకు నాల్గు రూపాయలు ఊడ్పు కూలీలకు అయిదురూపాయలు మగకూలీలకు మూడురూపాయలు బాగుజేసి నందులకు-బలం జేసినందులకు పదిరూపాయలు మొత్తం ముప్పై రూపాయలకంటే ఎక్కువ ఏ పరిస్థితుల్లోనూ ఇవ్వనని చెప్పాడు ప్రకాశరావు

ఎక్కడ మూడువందలు మరెక్కడ ముప్పై ఇద్దరిమధ్య చాలా తేడావుంది ఇది పరిష్కారానికి సాధ్యంగాలేదు మాటకుమాట పెరిగింది నీ వంత అంటే నీ వంతని వాదోపవాదం జరిగింది తగాదా ముదిరేపరిస్థితి వచ్చేసరికి ఎవ్వరి దారిని వారు వెళ్ళిపోయారు

5

గ్రామంలోనున్న ఇద్దరు ధనికరైతులలో ప్రకాశరావు ఒకడు దాదాపు అతనికి వందయకరాలభూమి వుంది భూమిఅంతట నీ సొంతంగా వ్యవసాయంజేస్తే పాలేళ్లకు - కూలోళ్ళకు - పశువులకు ఖర్చు ఎక్కువ అవుతాయని కొంత భూమిని కౌలుకిస్తాంటాడు. ఆర్థికలెఖ్ఖల ప్రకారం ఇది ధనిక రైతులకు లాభదాయకమైన మార్గమని ప్రకాశరావు విశ్వాసము ఇది వాస్తవం గూడాను

ఈ ఉద్దేశ్యంతోనే అతను తూర్పు భూమి ఆరెకరాలు కౌలుదారునకు కౌలుకిచ్చాడు కౌలుదారు భూమిని బాగా మరమ్మతు చేస్తాడనే ఉద్దేశ్యంతో నాలుగేళ్ల పాటు చేసుకోమని చెప్పియున్నాడు ఇందు కవసరమైన కాగితాలుమాత్రం వ్రాసుకోలేదు మాటనమ్మకంతో కౌలుదారు మెరకపల్లం మరమ్మతుపనులు చాలావరకు పూర్తిజేశాడు బలానికి పెంట పోగు గూడా తోలాడు అందుకనే ఆ పొలం చుట్టుప్రక్కలనున్న పొలాలన్నిటికంటే బాగున్నది

పైరు బాగుండటం ప్రకాశరావునకు కన్ను కుట్టింది "అగ్గికి వాయువుతోడైనట్లు" చట్టం వస్తుందనే వంక అతనికి సాయపడింది

కౌలుదారు వెళ్లిపోగానే ప్రకాశరావు తన అనుచర బృందమును సంతతినీ పిలిపించుకొని మంతనాలు జరిపాడు ఈనాడు దేశంలోవున్న రాజకీయ - ఆర్థిక - సాంఘిక పరిస్థితుల్నిబట్టి న్యాయమన్యాయము లేక పోయినా! చాలామంది ధనికుల వైపున మాట్లాడడానికే సిద్ధమౌతారు సత్యంకొరకు ధర్మంకొరకు ఒకరిద్దరు నిలబడినా ప్రయోజనం వుండదు

ఈ విషయంలో అంతే జరిగింది. ఈ వార్త తెలియగానే తమకు తాముగా చాలా మంది ప్రకాశరావు ఇంటికి వచ్చారు. వచ్చినవారంతా కౌలుదారును దూషించుతూ మాట్లాడారు. పిలిచి తన్నుదామని ఒకరంటే! ఇంటికెళ్ళి తన్నుదామని మరొకరన్నారు. రేపు చూద్దాములే వాడి వ్యవహారమని ఒకరంటే! కాదు ఇప్పుడే చూడాలని మరొకరన్నారు.

మొత్తంమీద చివరికందరూ ఏకాభిప్రాయానికి వచ్చారు. ఉద్రేకపడేవారికి ఊతమిస్తే "గోళ్ళతో గిల్లే వ్యవహారాన్ని — గొడ్డళ్ళదాకా తీసుకవస్తారనే సంగతి ప్రకాశరావునకు తెలుసు.

అందుచేత నెమ్మదిగా అందర్నీ శాంతపరచి రేపు చేయవలసిన కార్యక్రమాన్ని గురించి పథకం తయారు చేయించాడు.

ఆ పథకం ప్రకారం ప్రొద్దున్నే ఏడు గంటలయ్యే సరికి కూలీలు పొలంలోకి కలుపు తీసేందుకు వెళ్లాలి. ఆ కూలీల దగ్గరనే ప్రకాశరావు నిలబడి వుండాలి. ఆ సమయంలో ఫోటో తీయించాలి. ఎవ్వరైనా అడ్డంవస్తే అప్పటి పరిస్థితుల్ని బట్టి అప్పుడు వ్యవహరించవచ్చును. పథకం తయారైంది. ఎవరిళ్లకు వాళ్లు వెళ్లిపోయారు.

6

కౌలుదారు ఆరాత్రి అన్నం తినలేదు. జరిగిన సంగతి అంతా విన్న భార్య కళ్ళనీళ్లు పెట్టింది. పాడు కాంగ్రెసు పరిపాలన గనుకనే బీదప్రజలకు అన్నీ కష్టాలే. ఓట్లు అడగడానికి వచ్చినప్పుడు పెద్దలెందరో వాగ్దానాలు చేశారు. జమీందారీ రద్దు చేస్తామని, ఈనాములు రద్దు చేస్తామని, దున్నేవానికే భూమిపై హక్కునిస్తామని, పేదరైతులకు శిస్తు లేకుండా చేస్తామని ఎన్నో చెప్పారు. వీటిల్లో ఏదీ జరుగలేదు.

పైగా అన్ని జీవితావసరవస్తువుల ధరలు అందరానికి పెరిగిపోవటంతో పచారీ పట్లు పడవలసివస్తోంది. బెల్లం — చింతపండు — కారం — నూనె అన్నీ రెట్టింపు రెట్లుగా ధరలు పెరిగిపోయాయి. బట్టలమాట చెప్పనవసరమే లేదు. చిన్నపిల్లకు జత గరికిణీలు కుట్టించాలంటే గుండెల్లో కొస్తోంది.

"వున్నవాడూ వున్నవాడికే పెట్టాడు లేనివాడూ వున్నవాడికే పెట్టాడు" అన్నట్టు కాంగ్రెసు గవర్నమెంటు వచ్చి వ్యాపారస్థులకు — ధనిక భూస్వాములకు అన్నివిధాల లాభాలు చేకూర్చిపెట్టుతోంది. కాంగ్రెసుగవర్నమెంటును — దొంగవ్యాపారుల్ని — ధనిక భూస్వాముల్ని — ముఖ్యంగా ప్రకాశరావులాంటి వాళ్లను ఎన్ని తిట్లాలో అన్నీ తిట్టుకొంటూనే నిదురబోయింది.

కౌలుదారునకు నిదుర పట్టనే లేదు. కౌలు పొలం లేకపోతే వున్న గొడ్లను ఎలా మేపాలి? చట్టాలు ఈవిధంగా వుంటే ఇంక ఇతరులు మాత్రం కౌలు కెలా ఇస్తారు? ఇస్తే మాత్రం చట్టం ప్రకారం ఎందుకిస్తారు? ఇందులో మళ్లీ దొంగనూర్కౌల్లు జరుగదా? అయితే యీ చట్టంవలన ప్రయోజనమేమిటి? దారి తెన్ను ఏమీ కనిపించటం లేదు.

పోనీ ప్రొద్దున్నే ప్రకాశరావు దగ్గరకు వెళ్లి మళ్ళీ బతిమాలుకుంటే యీ సంవత్సరానికి వుండనిస్తాడేమో? చేతులూ — గడ్డమూ పట్టుకొని బతిమలాడితే పని జరుగుతుందేమో? ఇంకెవ్వరితోనైనా చెప్పించితే ఎలా వుంటుందో? ఏదో విధంగా ఆ పొలాన్ని ఈ సంవత్సరానికి తనే చేయాలని, అందుకుగాను ప్రకాశరావుచుట్టూ ఒకటి రెండుసార్లు తిరగాలని కౌలుదారు నిశ్చయించుకున్నాడు. రాత్రి బాలు ఎప్పుడైనా కాసేపు కాస్త కునుకు పట్టినా! అతనికి కలవరింతలే. ఆ ఇంట్లో ఆ రాత్రి మామూలుగా నిదురబోయింది అర్థం పర్థం ఎరుగని చిన్నపిల్లలు మాత్రమే.

7

తెల్లవారింది. వూరంతా అట్టుడికినట్లు ఉడికిపోతోంది. ఏ మూల విన్నా ఇవే మాటలు. ఎక్కడ నలుగురు కూర్చున్నా ఇవే సంభాషణలు. ప్రకాశరావు దౌర్జన్యంగా కౌలుదారును భూమినుండి తొలగించివేసి తనే కలుపుదీయించుకుంటున్నాడు. ప్రతి ఒక్కరూ దీన్ని గురించే మాట్లాడుకుంటున్నారు.

ప్రకాశరావుచేసే ప్రయత్నాల్లో రాజీకి ఎక్కడా అవకాశాల్లేవు సరిగదా! అసలు సంభాషించడానికి కూడా వీల్లేకుండగా వుంది.

దీన్ని చాలామంది అసహ్యించుకొంటున్నారు. ప్రకాశరావుదే పూర్తిగా తప్పని తమ తమ మనస్సుల్లో తీర్పు చెప్పుకొంటూన్నారు. పైకి మాట్లాడలేరు. ప్రకాశరావు ఎదుటబడి తప్పని చెప్పలేరు.

ఇక ప్రకాశరావు మనుష్యులు మాత్రము అన్నిటికీ తయారౌతున్నారు. చేలోకి వెళ్లడానికి సిద్ధమై ఫోటో తీసేవానికొరకు ఎదురు చూస్తూన్నారు. ఇంతలోకే అతను కూడా వచ్చాడు. అందరూ చేలోకి వెళ్లడానికి బయలుదేరారు. ఎటుబోయి ఎటు వస్తుందో! ఎందుకైనా మంచిదనే ఈ ద్వేష్యంతో కట్టుకొని పోలీస్ స్టేషను చేశారు. వట్టి రిపోర్టు పంపించటం మంచిది గాదనే ఉద్దేశ్యంతో నాలుగు కోళ్లు రెండు వీశెలు వెన్నపూస వగైరా పంపించారు కూడాను.

కౌలుదారు పని ఇరకాటంలో పడింది. ఏమి చేయాలో అర్థం గావటం లేదు. ఎవ్వరూ తగిన సలహా చెప్పలేకపోయినారు.

ప్రకాశరావు చేస్తూన్న దుర్మార్గాన్ని ప్రతిఘటించడానికి తగిన శక్తి తన కెందుకనో కనుపించటం లేదు. ఆర్థిక బలమూ లేదు. అంగబలమూ లేదు. అవి రెండూ వుంటే యీ వ్యవహారము ఇంతవరకు రానూ రాదు. ప్రభుత్వ సహాయమడుగుదామంటే! ఆ సిబ్బంది అంతా ముందే గనిమలకు కట్టుబడిపోయింది.

చివరికెవ్వరో సలహా చెప్పారు. ఫోటో తీయకుండగా వుండేట్లు చూసి తరువాత వ్యవహారం సాగించుదామని—

ఇదిమాత్రం ఎలా సాధ్యమౌతుంది. ఆలోచించగా, ఆలోచించగా అతనికి మార్గం కనుపించింది. మహాత్మా గాంధీ నడచిన బాటనే తనూ నడవాలనుకున్నాడు. ఆయన చెప్పినదాన్ని ఆచరణలో పెట్టాలనుకున్నాడు. "ఆర్థికబలం — అంగబలం